


# చైతన్యరథం

సమాజమే దేవాలయం. ప్రజలే దేవుళ్ళు




**Voice of the leader**

45 ఏళ్ళ నా రాజకీయ జీవితం మీద మచ్చ వేయడానికి ఎన్నో కుట్రలు జరుగుతున్నాయి. కానీ ఎవరివల్లా కావడం లేదు. ఎందుకంటే నిప్పులా బతికా... తెలుగు ప్రజల బాగు గురించి ఆలోచించడం తప్ప, నాకు మరొక ధ్యాస ఉండదు. ప్రజల గురించి పోరాడుతున్నా కాబట్టే ఈ రోజు ఈ బెదిరింపులు... అక్రమ అరెస్టులు. ఇవి ఏవీ నన్ను, నా ప్రజల నుండి వేరుచేయలేవు. - నారా చంద్రబాబునాయుడు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER

## రేపు చంద్రబాబుతో లోకేష్ ములాఖత్

అమరావతి: టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ గురువారం ఢిల్లీ నుండి రానున్నారు. గురువారం రాత్రి ఢిల్లీ నుంచి ఆయన నేరుగా గన్నవరం విమానాశ్రయం చేరుకుంటారు. అక్కడి నుండి రోడ్డు మార్గాన రాజమహేంద్రవరం వెళతారు. శుక్రవారం ఉదయం ములాఖత్‌లో కేంద్ర కారాగారంలో ఉన్న టీడీపీ అధినేత చంద్రబాబును కలుస్తారు. చంద్రబాబు అరెస్ట్ అనంతర పరిణామాల నేపధ్యంలో న్యాయ నిపుణులతో చర్చించేందుకు లోకేష్ ఢిల్లీ వెళ్లిన విషయం తెలిసిందే.

# మహిళలు తమకు నచ్చినట్టు బతకవచ్చని సుప్రీంకోర్టే చెప్పింది



మీడియాతో మాట్లాడుతూ కన్నీరు పెడుతున్న మంత్రి ఆర్కే రోజా.. అనే రైటప్‌తో సాక్షిలో వచ్చిన ఫొటో

### మంత్రి రోజా వివాదాస్పద, సంచలన వ్యాఖ్యలు

### బ్లూ ఫిలింస్‌ను ప్రస్తావిస్తూ మీరెవరు నా క్యారెక్టర్ గురించి మాట్లాడటానికి అన్న రోజా

### మంత్రి వివాదాస్పద వ్యాఖ్యలపై వెల్లడవుతున్న ఆగ్రహం

మంత్రి రోజాపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ తెదేపా సీనియర్ నేత, మాజీ మంత్రి బండారు సత్యనారాయణ మూర్తిని హడావుడిగా జగన్‌రెడ్డి ప్రభుత్వం నిబంధనలకు విరుద్ధంగా అరెస్ట్ చేసి కోర్టులో మొట్టికాయలు తిన్న సంగతి ప్రజలకు తెలుసు. సదరు బండారు వ్యాఖ్యలపై స్పందిస్తూ మంగళవారం తిరుపతి మీడియా సమావేశంలో మంత్రి రోజా వివాదాస్పదమైన, సంచలన వ్యాఖ్యలు చేశారు.

మంగళవారం నాటి 'సాక్షి' పత్రికలో ప్రచురితమైన కథనం ప్రకారం రోజా ఏమన్నారంటే... బ్లూ ఫిలింస్‌లో నటించింది అంటూ నన్ను టార్చర్ చేస్తున్నారు. అసెంబ్లీలో సీడీలను కూడా చేతుల్లో ఊపుతూ చూపించారు.. కానీ, ఎప్పుడూ నిరూపించలేదు. మహిళలు నచ్చినట్లు బతకమని సుప్రీంకోర్టే చెప్పింది. మీరెవరు నా క్యారెక్టర్‌ను జడ్జ్ చేయడానికి?

మంత్రి రోజా చేసినపై వ్యాఖ్యలపై మహిళా, రాజకీయ వర్గాలు ఆశ్చర్యాన్ని, ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నాయి. ఆమె వ్యాఖ్యల్లోని పరస్పర వైరుధ్యాన్ని వారు ఎత్తిచూపుతున్నారు. సుప్రీంకోర్టు చెప్పిన మేరకు.. బ్లూ ఫిలింస్‌లో నటించడం తప్పు కాదన్నట్టు రోజా నొక్కి వక్కాణించారని.. మరి మాజీ మంత్రి బండారు ఆమె బ్లూ ఫిలింస్‌లో నటించినట్టు ఒక వేళ విమర్శించి ఉంటే, అది తప్పెట్లా అవుతుందని ఆ వర్గాలు ప్రశ్నిస్తున్నాయి. బ్లూ ఫిలింస్‌లో నటించడం తప్పుకాదనేది రోజా అభిప్రాయమైతే, తాను బ్లూ ఫిలింస్‌లో నటించినట్టు నిరూపించాలని ఆమె డిమాండ్ చేయడం మరీ విచిత్రంగా ఉందని వారంటున్నారు.

ఒక వ్యక్తి కోపంలో మాట్లాడినప్పుడు విచక్షణ కోల్పోయి అంతశ్చేతన (సబ్ కాన్షస్)లో నిక్షిప్తమై ఉన్న తమ నైజాన్ని వెల్లడించుకుంటాడని మనో వైజ్ఞానికుల అభిప్రాయం. అందువలననే మంత్రి రోజా అట్టి వివాదాస్పద మరియు సంచలన వ్యాఖ్యలను బహిరంగంగా చేశారని పరిశీలకులు అంటున్నారు. బతకడానికి బ్లూ ఫిలింస్‌లో నటించడం తప్పుకాదన్న సందేశాన్ని ఇవ్వడానికి మంత్రి అయిన రోజా.. సుప్రీంకోర్టు పేరును ఉదహరించడం తీవ్ర అభ్యంతరకరమని, ఆమె వ్యాఖ్యలు సమాజంపై దుష్ప్రభావాన్ని కలుగచేస్తాయని వారు ఆక్షేపిస్తున్నారు. తార్కికంగా.. బ్లూ ఫిలింస్‌లో నటించడం తప్పుకాదని భావించినప్పుడు తెదేపా సీనియర్ నేతపై కేసు పెట్టడం సబబు ఎలా అవుతుందని కూడా పలువురు ప్రశ్నిస్తున్నారు.

- మిగతా 4లో..

# యువగళం త్వరలోనే ప్రారంభం

- నేడు ఢిల్లీ నుంచి లోకేష్ రాక: అచ్చెన్నాయుడు
- చంద్రబాబును ఎన్నికల వరకూ జైల్లోనే ఉంచాలనేది జగన్ కుట్ర.. అందుకే ఢిల్లీ వెళుతున్నారు
- వామపక్షాలతో పొత్తు విషయం అధినేత నిర్ణయిస్తారు
- జనసేనతో సమన్వయానికి త్వరలో ఐదుగురు సభ్యుల కమిటీ

2



# న్యాయదేవత నాకు అండగా నిలిచింది: బండారు

అసెంబ్లీలో భువనేశ్వరమ్మను ఏఅనరాని మాటలన్నప్పుడు మహిళ అనే విషయం గుర్తుకు రాలేదా అని ప్రశ్న

5



# వైసీపీ మహిళలు వేరయా..!

3





# ఆరోగ్య సురక్ష కాదు.. ఆరోగ్య భక్ష!

4

### ఫైబర్ నెట్ ప్రాజెక్ట్ నాశనానికి పన్నిన కుట్రలో..

# ప్రధాన దోషి జగన్: పట్టాభి

- కుట్రలో భాగంగానే ప్రాజెక్ట్ ఈడీగా అనర్హుడైన గౌరీశంకర్ నియామకం
- ఈ ఫైల్‌పై ముఖ్యమంత్రి హోదాలో స్వయంగా సంతకం పెట్టిన జగన్‌రెడ్డి
- అర్హతలపై అభ్యంతరాలు రావటంతో అనుకున్న పని పూర్తయ్యాక పదవి నుంచి తొలగించారు
- కుట్రపూరితంగా వ్యవహరించిన ముఖ్యమంత్రిని విచారించే ధైర్యం సీఐడీకి ఉందా?

6

## యువగళం కార్యకర్తలకు ఊరట

భీమవరం: తెలుగుదేశంపార్టీ యువగళం నేతలకు న్యాయస్థానంలో ఊరట లభించింది. పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ యువగళం పాదయాత్రలో... వైకాపా కవ్వింపు చర్యలతో తలెత్తిన ఘర్షణలో మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్‌తో పాటు యువగళం కార్యకర్తలపై పోలీసులు హత్యాయత్నం కేసులు నమోదు చేశారు. ఈ కేసులో చింతమనేనితో పాటు 12 మందికి భీమవరం మూడో అదనపు న్యాయమూర్తి బుధవారం ముందస్తు బెయిల్ మంజూరు చేశారు. అరెస్టు అయి జైలులో ఉన్న మరో 89 మంది యువగళం కార్యకర్తలకు న్యాయమూర్తి సాధారణ బెయిల్ మంజూరు చేశారు.

## చంద్రబాబు అరెస్ట్ లో వైసీపీతో పాటు బీజేపీ హస్తం కూడా ఉంది: హర్షకుమార్

### భువనేశ్వరికి పరామర్శ, సంఘీభావం

రాజమహేంద్రవరం: టీడీపీ అధినేత చంద్రబాబు సతీమణి భువనేశ్వరిని మాజీ ఎంపీ హర్షకుమార్ బుధవారం పరామర్శించి, ఆమెకు సంఘీభావాన్ని ప్రకటించారు. అనంతరం అయన మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు అరెస్ట్ ను ఖండిస్తున్నానని చెప్పారు. చంద్రబాబు ఎలాంటి తప్పు చేయలేదని... రాజకీయ కక్షతోనే అయనను అరెస్ట్ చేశారని విమర్శించారు. చంద్రబాబు అక్రమ అరెస్ట్ లో వైసీపీతో పాటు బీజేపీ హస్తం కూడా ఉందని ఆరోపించారు. ఎన్ని అక్రమ కేసులు పెట్టినా చంద్రబాబును ఏమీ చేయలేరని అన్నారు. వైసీపీ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత పెరుగుతోందని చెప్పారు. భువనేశ్వరి బాగా ధైర్యంగా ఉన్నారన్నారు. తన భర్త తప్పు చేయలేదనే ధీమాతోనే అమె అంత ధైర్యంగా ఉండగలుగుతున్నారన్నారు.

# యువగళం త్వరలోనే ప్రారంభం



అమరావతి: టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ త్వరలోనే యువగళం పాదయాత్ర తిరిగి ప్రారంభిస్తారని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో బుధవారం అయన మీడియాతో మాట్లాడుతూ నారా లోకేశ్ గురువారం ఢిల్లీ నుంచి రాజమండ్రి లేదా విజయవాడ రానున్నారని తెలిపారు. రెండు రోజుల్లో జనసేనతో పాటు కలిసి పని చేసే కమిటీ సభ్యుల పేర్లు ప్రకటించే యోచనలో ఉన్నట్లు తెలిపారు. అలాగే వచ్చే సోమవారం వరకూ చంద్రబాబుకు మద్దతుగా రిలే నిరాహార దీక్షలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు.అంతేకాకుండా చంద్రబాబు అక్రమ అరెస్ట్ ను తట్టుకోలేక చనిపోయిన వారి కుటుంబాలను భువనేశ్వరి పరామర్శిస్తారని అచ్చెన్నాయుడు వెల్లడించారు. ఫైబర్ గ్రిడ్ కేసులో నారా లోకేష్‌కు సంబంధంలేదని న్యాయస్థానంలో ప్రభుత్వమే మంగళవారం క్లీన్ చిట్ ఇచ్చిందన్నారు. ఫైబర్ గ్రిడ్‌లో కుంభకోణం అంటూ వైకాపా నేతలు ఎన్నో ఆరోపణలు చేస్తున్నారని,అయితే న్యాయస్థానంలో ప్రభుత్వ వాదనలతో కేసు డొల్లతనం బహిర్గతమైందన్నారు. ఈ కేసులో ఇంతవరకూ లోకేష్‌ను నిందితుడిగా చేర్చలేదని ప్రభుత్వమే కోర్టులో స్పష్టం చేసిందన్నారు. ప్రభుత్వం కక్ష సాధింపు కోసం అక్రమ కేసులు పెడుతోందన్నది స్పష్టమైందన్నారు. ఎన్నికల వరకూ చంద్రబాబును జైల్లో ఉంచాలని జగన్మోహన్‌రెడ్డి తాపత్రయపడుతున్నారని, అందుకే హడావుడిగా గురువారం ముఖ్యమంత్రి ఢిల్లీ వెళుతున్నారని అన్నారు.

చంద్రబాబు అరెస్టు భాజపాకు తెలిసి జరిగిందా?.. తెలియక జరిగిందా? అనేది దేవుడికే తెలియాలని, బాబు అరెస్టు అక్రమమని తెలిసి కూడా భాజపా నేతలు కనీసం స్పందించక పోవటంపై సర్వత్రా చర్చ జరుగుతోందని అచ్చెన్నాయుడు అన్నారు. ఈ నెల 9వ తేదీలోపు చంద్రబాబు బయటకు వస్తారని భావిస్తున్నామన్నారు. బాబుతో నేను ఇంటింటి ప్రచారం, రిలే నిరాహారదీక్షలు ఈ నెల 9వ తేదీ వరకూ కొనసాగుతాయని ఆయన స్పష్టం చేశారు. చంద్రబాబు బయటకు వచ్చే ప్రక్రియ ఇంకా అలస్యమవుతుంటే, 10వ తేదీ నుంచి వివిధ రూపాల్లో నిరసనలకు కొత్త కార్యక్రమం చేపడతామని చెప్పారు. చంద్రబాబు అరెస్టుతో మనోవేదనకు గురై దాదాపు 120 మంది చనిపోయారన్నారు. చనిపోయిన వారి కుటుంబాలను పరామర్శించాలని భువనేశ్వరి ఇప్పటికే నిర్ణయించారని, అమెతోపాటు పార్టీ నేతలు వివిధ రూపాల్లో ప్రజల్లోకి వెళ్లే కార్యక్రమాలను చేపడతారని, కోర్టుల్లో పరిణామాలు బట్టి 10వ తేదీన నిర్ణయిస్తామని తెలిపారు. నారా లోకేష్ కూడా ఈ వారంలో చంద్రబాబుతో ములాఖత్ అవుతారన్నారు. జనసేనతో సమన్వయం కోసం 5గురు సభ్యుల కమిటీని త్వరలో ప్రకటిస్తామన్నారు. ప్రస్తుతానికి జనసేనతో మాత్రమే పొత్తులో ఉన్నామని, వామపక్ష పార్టీలతో పొత్తు అంశం అధినేత చంద్రబాబు నిర్ణయిస్తారన్నారు. చంద్రబాబు అరెస్టుతో పార్టీ కార్యక్రమాలు ఏవీ స్తంభించలేదని, ఓట్ల అక్రమాలపై పూర్తి అప్రమత్తంగా ఉన్నామని అచ్చెన్నాయుడు వ్యాఖ్యానించారు.

# తెలంగాణలో టీడీపీ సత్తా చూపిస్తాం

- ఎన్టీఆర్ స్పందించకపోతే ఐ డోంట్ కేర్: బాలకృష్ణ
- ఎన్నికలు వస్తున్నందున తెలంగాణ నేతలు ఎన్టీఆర్ జపం చేస్తున్నారని వ్యాఖ్య

హైదరాబాద్: తెలంగాణలో ఎన్నికలు వస్తున్నాయని కొందరు ఇప్పుడు తన తండ్రి ఎన్టీఆర్ జపం మొదలు పెట్టారని నందమూరి బాలకృష్ణ వ్యాఖ్యానించారు. హైదరాబాద్ ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్లో టీటీడీపీ కార్యకర్తలతో బాలకృష్ణ గురువారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో అయన మాట్లాడారు. టీడీపీ అధినేత చంద్రబాబు అరెస్టుపై సినిమా వాళ్లు స్పందించకపోవడాన్ని పట్టించుకోబోనని స్పష్టం చేశారు. ఎన్టీఆర్ స్పందించకపోతే ఐ డోంట్ కేర్ అన్నారు.

త్వరలో తెలంగాణలో ఎన్నికలు ఉన్నాయి. ఈ ఎన్నికల సమయంలో ఏపీలో జరిగిన పరిణామాలు, చంద్రబాబు హయాంలో చేసిన తెలంగాణ అభివృద్ధి కలిసివస్తుంది. చంద్రబాబు నిజాయితీ గురించి అందరికీ తెలిసిందే. రాజకీయ కక్షతోనే ఆయనపై అబద్ధపు కేసులు పెట్టారు. రిమాండ్లోకి తీసుకున్నాక సెక్షన్లు చెబుతున్నారు. ప్రతిఒక్కరూ బాబు అరెస్టుని ఖండిస్తున్నారు. అయితే, తెలంగాణలో కొందరు నేతలు మాత్రం గత మూడు రోజుల నుంచి కూరు విప్పుతున్నారు. కేవలం ఓట్ల కోసమే ఇక్కడ ఎన్టీఆర్ జపం చేస్తున్నారు. ఇంతకాలం తెలంగాణలో తెదేపా అజ్ఞాతంలో ఉంది.. ఇప్పుడు మళ్లీ చైతన్యం వస్తోంది. రాజకీయ లబ్ధి కోసం కాకుండా తెలుగు వారి గౌరవం కోసం పని చేద్దామని బాలకృష్ణ అన్నారు.

**తెలంగాణలో టైం వచ్చింది..**

కేసులకు అరెస్టులకు భయపడం. న్యాయవ్యవస్థపై మాకు నమ్మకం ఉంది. ప్రజా క్షేత్రంలోనే తేల్చుకుంటాం. ఐటీ ఉద్యోగులు హైదరాబాద్లో ఉద్రిక్తత సృష్టిస్తున్నారని అనడం సరి కాదు. తెలంగాణ ఎన్నికల్లో పూర్తి స్థాయిలో పోరాడాలని నిర్ణయించుకున్నాం. ఇప్పుడు టైం వచ్చింది. తప్పకుండా టీడీపీ జెండా తెలంగాణలో రెపరెపలాడుతుంది. తెలంగాణలో అంతా మసిపూసి మారేడుకాయ చేస్తున్నారు. పార్టీ పునర్వైభవానికి ప్రతి క్షణం. పోరాడతాం. పొత్తుల గురించి చంద్రబాబు నిర్ణయిస్తారు. తెలంగాణలో టీడీపీ లేదు అన్న వారికి మేమేంటో చూపిస్తామని బాలకృష్ణ స్పష్టం చేశారు.

**కేంద్రం హస్తం ఉందో లేదో అవగాహన లేదు**

ఏపీలో ఒక సైకో పరిపాలన నడుస్తోంది. ప్రజా సంక్షేమం గాలికి వదిలి ప్రతిపక్ష నాయకులను ఇబ్బంది పెట్టే రాజకీయం అక్కడ జరుగుతోంది. 17ఏ సెక్షన్ పాటించకుండా చంద్రబాబును ఎలా అరెస్టు చేశారు అనేదే మా ప్రశ్న. ఈ విషయంలో కేంద్రం హస్తం ఉందో లేదో అవగాహన లేదు. అనవసరంగా ఎవరిపైనా మేము నిందలు వేయం. కేంద్రం కల్పించుకోవాల్సిన అవసరం ఉన్న సమయంలో వారు మాట్లాడకపోవడం వారి విజ్ఞతకే వదిలేయాలి. భాజపా అధ్యక్షురాలిగా మా అక్క పురందేశ్వరి ఉన్నారు. అమెతో టచ్లో ఉన్నాం. తప్పకుండా కేంద్రాన్ని ఈ విషయంపై కలుస్తా. రోజా లాంటి వారి స్పందనపై మౌనంగా ఉండటమే మేలు. బురద మీద రాయి వేస్తే మన మీదే పడుతుంది అని బాలకృష్ణ పేర్కొన్నారు.

## స్కిల్ కేసులో లోకేష్ ముందస్తు బెయిల్ 12వ వరకు పొడిగింపు

అమరావతి: స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ కేసులో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ముందస్తు బెయిల్‌ను ఈ నెల 12 వరకు హైకోర్టు పొడిగించింది. లోకేష్ ముందస్తు బెయిల్ అంశం బుధవారం హైకోర్టులో విచారణకు రాగా... ముందస్తు బెయిల్ ఈ రోజుతో ముగుస్తుందని ఆయన తరపు న్యాయవాదులు చెప్పారు. అయితే తనకు ప్రభుత్వం నుంచి ఎటువంటి ఆదేశాలు లేవని సీఐడీ తరపున అడ్వకేట్ జనరల్ శ్రీరామ్ సుబ్రహ్మణ్యం కోర్టుకు తెలిపారు. ఈ కేసు విచారణను వచ్చే బుధవారానికి వాయిదా వేయాలని కోర్టును అడ్వకేట్ జనరల్ కోరారు. దీంతో అప్పటి వరకూ లోకేష్‌కు ముందస్తు బెయిల్ పొడిగిస్తూ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.

### జగనన్న ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు కాదు..

# రాష్ట్రానికి వచ్చిన విపత్తు: పవన్

- జగన్‌ది రూపాయి పావలా ప్రభుత్వం
- వచ్చే ఎన్నికల తర్వాత జనసేన-టీడీపీ ప్రభుత్వం ఖాయం
- కేసులు ఉన్నందున కేంద్రం వద్దకు వెళ్లి కాళ్లు పట్టుకుంటున్నారని ఆరోపణ
- మోపిదేవి సుబ్రమణ్యస్వామి ఆశీస్సులతో జగన్ ప్రభుత్వాన్ని కూల్చేద్దామని పిలుపు

పెడన: జగన్‌ది రూపాయి పావలా ప్రభుత్వమని, వచ్చే ఎన్నికల్లో టీడీపీ-జనసేన ప్రభుత్వం రాబోతుందని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. వారాహి విజయయాత్రలో భాగంగా కృష్ణాజిల్లా పెడనలో బుధవారం ఏర్పాటుచేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ జగనన్న ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు కాదని, రాష్ట్రానికి వచ్చిన విపత్తు అని మండిపడ్డారు. ఓట్లు వేయించుకునేందుకే వైసీపీ ప్రభుత్వం పథకాలను అమలు చేస్తోందని, అమలుకు వచ్చేసరికి మాత్రం అంతా డొల్లతనమే అన్నారు. పథకాల నిధుల మళ్లింపులో ఏపీదే అగ్రస్థానమని కేంద్రం చెప్పిందన్నారు. జాతీయ ఉపాధి పథకం కింద వచ్చిన రూ.337 కోట్లలో రూ.6.22 కోట్లు మాత్రమే ఖర్చు చేసి, మిగతా నిధులను జగన్ మళ్లించారన్నారు.

జగన్ ప్రభుత్వం ఉపాధి కూలీల పొట్టను కొట్టిందని మండిపడ్డారు. సగానికి పైగా ఉపాధి హామీ నిధులను దారి మళ్లించారన్నారు. మనలో విభేదాలు పాలసీల వరకే పరిమితం చేసుకోవాలని, రాష్ట్ర ప్రయోజనాల విషయానికి వచ్చేసరికి అందరం ఒకటి కావాలని పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికల తర్వాత జనసేన, టీడీపీ ప్రభుత్వం రానుందన్నారు. రాష్ట్రంలో చాలా ప్రత్యేక పరిస్థితులు ఉన్నాయని, సభ పెట్టాలంటే ప్రత్యేక అనుమతులు, రాష్ట్రంలో అడుగు పెట్టాలంటే వీసా తీసుకునే పరిస్థితి నెలకొందన్నారు.

ఇక్కడ అక్రమ మట్టి తవ్వకాలు చేస్తుంటే జనసైనికులు అడ్డుకుంటే వారిని అంబేద్కర్ విగ్రహానికి కట్టేసి కొట్టారన్నారు. ఇక్కడ ప్రజాప్రతినిధుల ఇంటి ముందు నుంచి వెళ్లాలన్నా జనసైనికులు నమస్కారం పెట్టి వెళ్లాలనే నిబంధనలు ఉన్నాయనితెలిసిందని,వాటిని తీసేద్దామన్నారు. ఏపీ విభజన జరిగిన సమయంలో మాజీ మంత్రి కొనకళ్ల నారాయణపై దాడి జరిగిందని, దీనిని తాను మరిచిపోలేనన్నారు. 2014లో రాష్ట్రం కోసం టీడీపీ, బీజేపీ కూటమికి తాను మద్దతు పలికానని, ఈసారి వైసీపీ వ్యతిరేక ఓటు చీలకుండా మరోసారి టీడీపీతో కలిసి వస్తున్నామన్నారు.

అక్రమ తవ్వకాలను అడ్డుకుంటే అక్రమ కేసులు, హత్యా కేసులు పెడుతున్నారన్నారు.ఈ జగన్ అనే దుష్టవ్యక్తి, అన్యాయంగా కేసులు పెట్టించారని, మర్డర్లు చేసిన వారిని గద్దెనెక్కించిన మీకులేని భయం, దేశం కోసం ప్రాణ త్యాగాలు చేయడానికి సిద్ధంగా ఉన్న తాను ఎందుకు భయపడతానన్నారు. ఉద్యోగాలు ఎక్కడ ఇచ్చారని ప్రశ్నించారు. స్థానిక ఎమ్మెల్యే జోగి రమేశ్ అన్నింటా అవినీతికి పాల్పడ్డారన్నారు.



పండగలు వస్తున్నాయి, పోతున్నాయి కానీ జగన్ చెప్పిన 28 లక్షల ఇళ్లు ఎక్కడ ఉన్నాయో, ఏమయ్యాయో తెలియదన్నారు. జగనన్న అంధ్రప్రదేశ్ భవిష్యత్తు కాదని, రాష్ట్రానికి వచ్చిన విపత్తు అని మండిపడ్డారు. యువతకు ఉపాధి, ఉద్యోగాలు ఎక్కడ ఇచ్చారో చెప్పాలన్నారు. అంధ్రప్రదేశ్ ప్రజలు ఎవరి దగ్గర దేహీ అని అడుక్కునే పరిస్థితి రాకూడదని, అందుకు తనను తిట్టిన వారితోనూ చేయి కలిపేందుకు సిద్ధంగానే ఉన్నానన్నారు.కనీసం రాజధాని కూడా సాధించుకోలేకపోయామని, ఇలానే ఉంటే రాష్ట్ర భవిష్యత్తు ఏమవుతుందో ఆలోచించాలన్నారు.

మూడు నెలలు కర్రసాము నేర్చుకుని మూలనున్న ముసలమ్మను కొట్టినట్లు, 151 మంది ఎమ్మెల్యేలు, 20 మంది ఎంపీలు ఉంటే రాష్ట్రం కోసం పోరాడకుండా, వచ్చి మాపై దాడులు చేస్తావా? అని ప్రశ్నించారు. జగన్ దగ్గర పావలా దమ్ము కూడా లేదని, కనీసం పార్లమెంట్‌లో గళం ఎత్తలేదని, రాష్ట్ర విభజన సమయంలో పార్లమెంటులో ఆ రోజు సోనియాగాంధీకి కనిపించకుండా మూలకు వెళ్లి ప్లకార్డ్ పట్టుకున్నాడన్నారు. కేంద్రం వద్దకు వెళ్లి కేసులు లేకుండా చేయాలని అక్కడకు వెళ్లి కాళ్లు పట్టుకుంటున్నారన్నారు.

తాను ఎవరినీ కులాల వారీగా చూడనని, అందరూ తన వాళ్ళేనని, ప్రజలను కులాల వారీగా విభజించే సంస్కృతిని తాను తీసేస్తున్నానని చెప్పారు. తనను కులం చూసి ఎవరూ అభిమానించలేదని, తానూ అలా చూడనని చెప్పారు. తనను కుల నాయకులతో విమర్శలు చేయించే చచ్చు సలహాలు తన వద్ద పని చేయవన్నారు. చేనేతకు అండగా ఉంటే అత్మహత్యలు ఎందుకు జరుగుతున్నాయన్నారు.

జగన్‌ది కుటుంబ పాలన, అందరూ వారి కుటుంబ సభ్యులు, బంధువులే. వారు కాకుండా ఇతర కులస్తులతో తిట్టిస్తారు, కులాల మధ్య గొడవలు సృష్టిస్తారని ఆరోపించారు. ఒక ప్రజా కంఠకుడిపై మనమంతా కలిసి పోరాటం చేయాలి, భవిష్యత్తును కాపాడుకోవాలన్నారు. చంద్రబాబు అనుభవానికి జనసేన బలం తోడైతే వైసీపీని భూస్థాపితం చేయవచ్చునని చెప్పారు. మోపిదేవి సుబ్రమణ్యస్వామి ఆశీస్సులతో ఈ వైసీపీ ప్రభుత్వాన్ని కూల్చేద్దాం అని పిలుపునిచ్చారు.

# వైసీపీ మహిళలు వేరయా..!

- ఒకవైపే చూస్తున్న మహిళా కమిషన్, పోలీసులు
- టీడీపీ మహిళా నేతలను అసభ్యంగా తిట్టినా చర్యలు శూన్యం
- అధికార పార్టీ మహిళా నేతలపై ఈగ వాలినా భూమ్యాకాశాలు ఏకం చేసేలా హడావుడి
- ఇళ్లపైకి పోలీసులను పంపించి అర్థరాత్రి అరెస్టులు


నోటీసులు ఇచ్చేందుకు బండారు సత్యనారాయణమూర్తి ఇంటివద్దకు వచ్చిన పోలీసులను అడ్డుకుంటున్న స్థానికులు (ఫైల్ ఫోటో)

అమరావతి: రాష్ట్రంలో మహిళలంటే కేవలం అధికార వైసీపీకి చెందిన వాళ్లేనా? వాళ్లను ఏమైనా అంటే ధూమ్యాకాశాలు ఏకం చేసేలా హడావుడి చేసే మహిళా కమిషన్, పోలీసు యంత్రాగం మిగిలిన, ముఖ్యంగా టీడీపీ మహిళా నేతలు, సానుభూతిపరులను ఎంత అసభ్యంగా దూషించినా ఉదాసీనంగా వ్యవహరించటం విమర్శలకు తావిస్తోంది. అంతే కాకుండా జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలకు అంతే లేకుండా ఉంది. మహిళలపై అత్యాచారాలు, హత్యలు, కిడ్నాప్‌లు, యాసిడ్ దాడులకు లెక్కేలేదు. సాక్షాత్తూ సీఎం జగన్‌రెడ్డి ఇంటికి కూతవేటు దూరంలో ఎస్సీ యువతిపై సామూహిక అత్యాచారం జరిగితే ఇంతవరకు నిందితుడిని పోలీసులు పట్టుకోలేకపోయారుపీ సంఘటనల్లో వేటిపైనా మహిళా కమిషన్ కూడా స్పందించిన దాఖలాలు లేవు. కానీ అధికారపార్టీలో కీలకస్థానాల్లో ఉన్న మహిళా నేతలపై విమర్శలు చేస్తే మాత్రం మహిళా కమిషన్, పోలీసులు ఎన్నడూ లేని దూకుడు చూపిస్తున్నారు. నాడు జగన్‌రెడ్డి సతీమణి భారతీరెడ్డిపై సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెట్టారంటూ రాష్ట్ర మహిళా కమిషన్ చేసిన హడావుడి, పలువురు అమాయకులపై పోలీసులు చూపించిన కర్కశత్వం మరిచిపోకముందే, అంతకు మించి అనిపించేలా.. నేడు మంత్రి రోజాను దూషించారంటూ టీడీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి బండారు సత్యనారాయణ మూర్తిపై పోలీసుల దాష్టీకం రాష్ట్ర ప్రజలను నివ్వెరపోయేలా చేసింది. రెండు రోజులపాటు బండారు ఇంటిని 200 మంది పోలీసులు చుట్టుముట్టి, గోడలు దూకి ఇంట్లోకి ప్రవేశించి ఆయనను అరెస్టు చేసి అనకాపల్లి జిల్లా నుంచి గుంటూరు తరలించారు. ఈ క్రమంలో కోర్టులను సైతం పోలీసులు తప్పుదోవ పట్టించటం గమనార్హం. ఇక్కడ ఒక విషయం ప్రస్తావించుకోవాలి. టీడీపీకి చెందిన మహిళా నేతలను ఎంత అసభ్యంగా దూషించినా అటు మహిళా కమిషన్ కానీ, ఇటు పోలీసులు కానీ కనీసం పట్టించుకోలేదు. గతంలో రాజమహేంద్రవరం టీడీపీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవానీ, తెలుగుమహిళ రాష్ట్ర అధ్యక్షురాలు వంగలపూడి అనితపై సోషల్ మీడియాలో సభ్యసమాజం అసహ్యించుకునేలా అసభ్యకర పోస్టులు పెట్టారు. వారు కన్నీటిపర్యంతమై పోలీసు అధికారుల చుట్టూ తిరిగినా కనీసం కేసులు కూడా నమోదు చేయలేదు. ఇప్పుడు తన వరకు వచ్చేసరికి ఎక్కడ లేని బాధను అభినయిస్తూ మీడియా ముందు కన్నీళ్లు పెట్టుకుంటున్న మంత్రి రోజా గతంలో టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు అప్పటి మహిళా మంత్రి పీతల సుజాతను అసెంబ్లీలోనే వికృత చేష్టలతో అవమానించిన విషయాన్ని మర్చిపోయినట్లున్నారు. అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబును సైతం అసెంబ్లీలో ..కామ సీఎం.. అంటూ నీచమైన పదజాలంతో దూషించిన రోజా ఒకసారి గతం గుర్తు చేసుకుంటే మంచిది. టీడీపీ అధినేత చంద్రబాబు సతీమణి భువనేశ్వరిని ఉద్దేశించి అసెంబ్లీలోనే వైసీపీ ఎమ్మెల్యేలు అసభ్యంగా, అత్యంత అవమానకరంగా మట్లాడితే, సభలోనే ఉన్న రోజా వారిని ప్రోత్సహించేలా వ్యవహరించారనేది ఆమె మర్చిపోయినా రాష్ట్ర ప్రజలు మాత్రం మర్చిపోరు. ఇక టీడీపీ మహిళా నేతలు, సోషల్ మీడియా కార్యకర్తలు, అభిమానులకు ఎదురవుతున్న అవమానాలకైతే లెక్కలేదు. ఎన్నిసార్లు పోలీసులకు మొరపెట్టుకున్నా పట్టించుకున్న పాపాన పోలేదు. అదే పోలీసులు మంత్రి రోజా విషయంలో చేసిన హడావుడి ఏ స్థాయిలో ఉందో చూశాం. నాణానికి ఒక వైపే చూడు.. రెండో వైపు చూడకు అన్న బాలకృష్ణ సినిమా డైలాగ్ ను వైసీపీ నేతలు, పోలీసులు ఫాలో అవుతున్నట్టున్నారు. అందుకే వైసీపీ నేతలు తమకు నచ్చిన వైపే ప్రజలు దృష్టిని మరల్చడానికి ప్రయత్నిస్తున్నారు. ఒక మహిళగా రాజకీయాలలో ఎదగడం ఎంత కష్టంతో కూడుకుందో అలాగే ఆ స్థానాన్ని నిలబెట్టుకోవడం కోసం కూడా అంతే బాధ్యతగా అడుగులు వేయడం అవసరం. రోజా ఒక మహిళగా ఉండి మహిళలే సిగ్గుపడేలా ప్రవర్తించడం, అశ్లీల హావభావాలతో తన రాజకీయ ప్రత్యర్థి పార్టీల నేతలను రెచ్చగొట్టడం..వయస్సుకి, అనుభవానికి కూడా గౌరవం ఇవ్వకుండా నోటికి పని చెప్పడం, తన రాజకీయ ఎదుగుదలకు అకారణంగా రాజకీయాలతో సంబంధం లేని వ్యక్తులను దూషించడంపై సామాన్య మహిళల్లోనూ వ్యతిరేకత వ్యక్తమవుతోంది. నోటికి వచ్చిందల్లా అడ్డు అదుపు లేకుండా వాడు, వీడు అంటూ కనీస మర్యాద లేకుండా ప్రతిపక్ష నేతలపై విమర్శలు చేయడం తీరా ప్రత్యర్థి పార్టీలు తిరిగి విమర్శలకు దిగితే మహిళలను అగౌరపరుస్తారా? ఆడవారిని అవమానిస్తారా? అంటూ మహిళా కార్డు బయటకు తీయడం, తమ పార్టీ సొంత కమిటీగా భావించే మహిళా కమిషన్ కు ఫిర్యాదు చేయడం వైసీపీ మహిళా నేతలకు పరిపాటిగా మారింది. అలాగే మహిళా కమిషన్ చైర్మన్ వాసిరెడ్డి పద్మ కూడా మహిళలంటే కేవలం వైసీపీ పార్టీకి చెందిన వారే అన్నట్లు వ్యవహరించిన తీరు తీవ్రంగా విమర్శలపాలవుతోంది. ఎన్టీఆర్, నారా కుటుంబాల్లో ఆడవారిని కించపరిచే వ్యాఖ్యలు చేసినప్పుడు మహిళా కమిషన్ ఎటు పోయింది అంటూ ఎన్టీఆర్ మనవడు గారపాటి శ్రీనివాస్ రెండు రోజుల క్రితం మహిళా కమిషన్ తీరుని ఖండించారు. టీడీపీ మహిళా కార్యకర్తలపై, కానీ టీడీపీ మహిళా నేతల పై కానీ, అలాగే జనసేన పార్టీ మహిళా నేతల పై కానీ వైసీపీ సోషల్ మీడియా చేస్తున్న అకృత్యాలకు, అరాచకాలకు మహిళా కమిషన్ స్పందించదా? సాక్షాత్తు చంద్రబాబు సతీమణి, ఎన్టీఆర్ కూతురు భువనేశ్వరికి జరిగిన అవమానానికి ఏపీ అసెంబ్లీనే సాక్షిగా మిగిలింది. సినిమా రంగంలో స్టార్ హీరోదాలో ఉండి, రాజకీయాలలో ప్రజాదరణ కలిగిన పవన్ భార్యకు సైతం వైసీపీ సోషల్ మీడియా వేధింపులు తప్పలేదు. రాష్ట్రంలో మహిళకు రక్షణగా పెట్టిన 'దిశ చట్టం' ఒక దిశ దశ లేకుండా పోయింది. తమ పార్టీ మహిళా నేతల మీద వచ్చే విమర్శల పై వేగంగా స్పందించి ఆయా నేతల పై కేసులు అంటూ హడావిడి చేసే మహిళా కమిషన్.. విపక్షాల మహిళా నేతల పై అధికార పార్టీ నేతలు చేసే దిగజారుడు విమర్శల ఫిర్యాదుల పై కనీస స్పందన కూడా చూపకపోవడం మహిళలందు వైసీపీ మహిళలు వేరయా.. అని చెబుతోందా అంటూ మహిళా లోకం ప్రశ్నిస్తోంది.




### ఫైబర్ గ్రిడ్ కేసులో చంద్రబాబు ముందస్తు బెయిల్‌పై

## విచారణ నేటికి వాయిదా

అమరావతి: ఏపీ ఫైబర్ గ్రిడ్ కేసులో టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు ముందస్తు బెయిల్ పిటిషన్‌పై ఏపీ హైకోర్టు విచారణ చేపట్టింది. చంద్రబాబు తరపు న్యాయవాది సిద్ధార్థ అగర్వాల్ ఈ రోజు వాదనలు వినిపించారు. వాదనలు కొనసాగింపు కోసం గురువారానికి వాయిదా వేశారు. విధాన ప్రక్రియలో లోపాలకు, ఎవరో చేసిన తప్పులకు అప్పటి సీఎంను ఎలా బాధ్యులు చేస్తారని అగర్వాల్ వాదించారు. కేసు నమోదు చేసి రెండు సంవత్సరాలు అయిందని, ఇప్పుడు నిందితుడిగా చేర్చడం ఏమిటని ప్రశ్నించారు. ఈ రెండు సంవత్సరాలలో కనీసం చంద్రబాబును సాక్షిగా లేదా నిందితుడిగా కూడా పిలవలేదని న్యాయవాది అగర్వాల్ వాదించారు. ఈ గవర్నెన్స్ కౌన్సిల్ లో ఎవరినో తీసుకోమని సిఫార్సు చేస్తే అది ఎలా తప్పు అవుతుందని న్యాయవాది ప్రశ్నించారు. టెక్నికల్ కమిటీలో గానీ, టెండర్ అవార్డ్ కమిటీలో గానీ చంద్రబాబు సభ్యుడు కాదని సిద్ధార్థ అగర్వాల్ స్పష్టం చేశారు. వాదనలు కొనసాగింపు కోసం విచారణను హైకోర్టు గురువారానికి వాయిదా వేసింది.






# ఆరోగ్య సురక్ష కాదు.. ఆరోగ్య భక్ష!

- పేదల ఆరోగ్యంతో జగన్ ప్రభుత్వ చెలగాటం
- చంద్రబాబు హయాంలో పేదలకు భారీగా తగ్గిన వైద్య ఖర్చులు
- జగన్ పుణ్యమా అని మళ్లీ పెరిగిన వైనం
- ఆరోగ్య శ్రీకి అనారోగ్యం
- ఆసుపత్రుల్లో మందు బిళ్లలూ దొరకని దుస్థితి
- పడకేసిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు
- ఆరోగ్యరంగంలో అట్టడుగున రాష్ట్రం




అమరావతి: ఆరోగ్య సురక్ష అంటూ జగన్‌రెడ్డి ప్రభుత్వం ఆర్భాటంగా ప్రచారం ప్రారంభించింది. ఆరోగ్య రంగంలో విప్లవం సాధిస్తామంటూ గప్పాలు కొట్టుకుంటోంది. కానీ వాస్తవాలు మాత్రం వేరుగా ఉన్నాయి. జాతీయ సంస్థలు అందించిన గణంకాల ప్రకారం ఆరోగ్య రంగంలో ఆంధ్రప్రదేశ్ అట్టడుగునకు చేరింది. గతంలో చంద్రబాబు ప్రభుత్వ హయాంలో ప్రణాళికాబద్ధంగా జరిగిన కృషితో సాధించిన విజయాలన్నింటినీ.. అనాలోచిత నిర్ణయాలు, అక్రమాలతో జగన్‌రెడ్డి ప్రభుత్వం బూడిదలో పోసిన పన్నీరుగా మార్చింది. రాష్ట్రంలో మలేరియా, డెంగీ రోగాలు విజృంభిస్తున్నా ప్రభుత్వాసుపత్రుల్లో కనీసం జ్వరం మందు బిళ్లలు కూడా దొరకని పరిస్థితి నెలకొంది. గత ప్రభుత్వ హయాంలో ఉన్నతస్థాయి సేవలు అందించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ప్రస్తుతం పడకేశాయి. పేదవాడు వైద్యంపై పెట్టే ఖర్చు జగన్‌రెడ్డి ప్రభుత్వ హయాంలో నాలుగు రెట్లు పెరిగింది. ఆరోగ్యశ్రీ పథకానికి అనారోగ్యం పట్టుకుంది. బిల్లులు సకాలంలో చెల్లించకపోవడంతో ప్రయివేట్ ఆసుపత్రులు పేదలకు సేవలు అందించడం తగ్గించేశాయి. ఈ వైఫల్యాలన్నింటినీ కప్పిపుచ్చుకునేం దుకే ఎన్నికల ఏడాదిలో ఆరోగ్య సురక్ష అంటూ జగన్‌రెడ్డి ప్రభుత్వం ఊదరగొడుతోంది.

## జాతీయ సంస్థల సర్వేల్లో అట్టడుగున ఆంధ్రప్రదేశ్

పేదలకు ప్రాథమిక వైద్యం మొదలు అన్ని రకాల వైద్య సేవలు అందించడంలో ఆంధ్రప్రదేశ్ అట్టడుగున ఉందని జాతీయ సర్వేలు తెలుపుతున్నాయి. సోషల్ ప్రోగ్రెస్ ఇండెక్స్ ప్రకారం పేదలకు ప్రాథమిక వైద్యం అందించడంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశంలో 23వ స్థానానికి దిగజారింది. గత చంద్రబాబు ప్రభుత్వ హయాంలో నీతి ఆయోగ్ హెల్త్ ఇండెక్స్ ర్యాంకింగ్స్ ప్రకారం 2017-18లో దేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నాలుగో స్థానంలో నిలవగా... జగన్‌రెడ్డి ప్రభుత్వ హయాంలో పదో స్థానానికి దిగజారింది. కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ఇటీవల చేసిన సర్వే ప్రకారం ప్రభుత్వ ఆసుపత్రుల్లో సరిగ్గా రక్త పరీక్షలు కూడా జరగడం లేదని తేలింది. ఇలా జాతీయసర్వేలన్నీ జగన్‌రెడ్డి ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్రంలో ఆరోగ్య రంగానికి ఙబ్బు చేసిందని తెలుపుతున్నాయి.

## పేదలకు పెరిగిన వైద్య ఖర్చులు

చంద్రబాబు ప్రభుత్వ హయాంలో పేదలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు 33పథకాలను అమలు చేశారు. దీని కారణంగా పేదలు ఆరోగ్యం కోసం చేసే ఖర్చు గణనీయంగా తగ్గింది. చంద్రబాబు అధికారంలోకి రాకముందు ఏడాదికి ఒక్కో మనిషి ఒక్కో ఏడాదికి వైద్య కోసం ఐదు వేల రూపాయల ఖర్చు చేస్తుండగా దాన్ని చంద్రబాబు ప్రభుత్వం 950 రూపాయలకు తగ్గించింది. అయితే జగన్‌రెడ్డి ప్రభుత్వం వచ్చిన తర్వాత పేదలకు ఉచితవైద్యం దూరమయిపోయింది. చంద్రబాబు ప్రభుత్వం అమలుచేసిన 33రకాల పథకాలను కక్షతో ఆపేశారు. దీంతో పేదలకు ఇబ్బందులు ఎక్కువయ్యాయి. వారు ఆరోగ్యం మీద పెట్టే ఖర్చు మరలా 950 నుండి 4వేల రూపాయలకు పెరిగింది. జగన్‌రెడ్డి ప్రభుత్వ హయాంలో పనుల్లేక దాలీదాలని ఆదాయాలతో బతుకులు వెళ్లదీ స్తున్న పేదలకు వైద్య ఖర్చులు పెరగడం పెనం నుంచి పొయ్యిలోకి పడ్డ చందంలా మారింది. జగన్‌రెడ్డి ప్రభుత్వం నేషనల్ హెల్త్ మిషన్ నిధులను ప్రభుత్వ ఆసుపత్రులకు మళ్లించి పేదలకు పెద్ద అన్యాయమే చేసింది. ప్రభుత్వ ఆసుపత్రుల పునరుద్దరణ పనుల టెండర్లలో కమీషనర్లకు కక్కుర్తి పడి పేదల ఆరోగ్యాన్ని గాలి కొదిలేసింది.

## నరక కూపాలుగా ప్రభుత్వ ఆసుపత్రులు

జగన్ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ప్రభుత్వాసుపత్రులు నరక కూపాలను తలపిస్తున్నాయి. ఆస్పత్రుల్లో కనీస మౌలిక సదుపాయాలు లేక రోగులు ఇబ్బందులు పడుతున్నారు. ఆస్పత్రుల్లో సూది మందు, సిరంజులు, జ్వరం బిళ్లలు దొరకని పరిస్థితి. వైద్య విధాన పరిషత్ ఆధ్వర్యంలో నడిచే సామాజిక, ప్రాథమిక ఆస్పత్రుల్లో పట్టెడన్నం కోసం రోగులు అలమటిస్తున్నారు. కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకపోవడంతో వారు భోజనాలు పెట్టడం లేదు. దీనిపై హైకోర్టు చివాట్లు పెట్టినా ప్రభుత్వంలో చలనం లేదు. ప్రభుత్వాసుపత్రులను నిధుల కొరత వెంటాడుతోంది. ఆస్పత్రుల్లో వివిధ సేవలు అందించే పలు సంస్థలకు 2022 ఆగస్టు నుంచి చెల్లింపులు నిలిచిపోయాయి. వైద్య విధాన పరిషత్ కింద నడిచే ఆస్పత్రుల్లో పారిశుద్ధ్య కార్మికులకు సకాలంలో జీతాలివ్వడం లేదు. ఆస్పత్రుల్లో ఎక్స్ రే, సీటీ స్కానింగ్ సేవలు అందించే సంస్థలకు కూడా చెల్లింపుల్లో జాప్యం జరుగుతోంది. ప్రభుత్వాసుపత్రులకు వైద్య పరికరాలు, మందులు సరఫరా చేసే సంస్థలకు రూ.200 కోట్లకు పైగా బిల్లులు పెండింగ్‌లో పెట్టారు. కరోనా సమయంలోనైతే వైద్య పరికరాల సరఫరాకు సంబంధించిన బిల్లులు రాకపోవడంతో ఏఐఎంఈడీ ఏకంగా ఏపీకి రెడ్ నోటీస్ ఇచ్చింది. కాంట్రాక్టర్లు ఎవరూ పరికరాలు పంపిణీ చేయొద్దని సూచించింది. గతేడాది డిసెంబర్ నుంచి 108, 104 ఉద్యోగులకు వేతన చెల్లింపులు లేవు. వీటిని నిర్వహించే సంస్థకు సైతం రూ.150 కోట్ల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ పథకం కింద వాహనాలు నడిపే సంస్థకు 5 నెలల నుంచి చెల్లింపులు ఆపేశారు. ఈ పథకం కింద పనిచేసే ఉద్యోగులకు రెండు నెలలుగా జీతాలు పడటం లేదు. టీడీపీ ప్రభుత్వ హయాంలో పల్లె ప్రజలకు మెరుగైన వైద్యం అందించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు నేడు నిర్వీర్యమైపోయాయి. ప్రసవాలు, కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు, టీకా పంపిణీ, రక్త పరీక్షలు, కనీసం జ్వరం బిళ్లలు కూడా పీహెచ్ సీల్లో దొరకని పరిస్థితి. జిల్లా ఆస్పత్రి మొదలు, ఏరియా ఆస్పత్రి వరకూ సరిపడా వైద్యులు, సిబ్బంది లేక ఉన్న పరికరాలు పనిచేయక రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వైద్య రంగంలో 40వేలకు పైగా ఉద్యోగాలు ఇచ్చామంటున్న ముఖ్యమంత్రి మాటలే నిజమైతే ప్రభుత్వాసుపత్రుల్లో డాక్టర్లు, పారామెడికల్ సిబ్బంది కొరతకు కారణాలేంటి? ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గం పులివెందులలో 100 పడకల ప్రభుత్వాసుపత్రిలో నలుగురు వైద్యులు కూడా అందుబాటులో లేరంటే ఇక రాష్ట్రమంతటా పరిస్థితి ఎలాఉందో అర్ధం చేసుకోవచ్చు

## ఆరోగ్య శ్రీకి అనారోగ్యం

వైద్యం ఖర్చు రూ.వెయ్యి దాటితే ఆరోగ్యశ్రీ అన్న మాటలు కాగితాలకే పరిమితమయ్యాయి. పెండింగ్ బిల్లులు చెల్లించకపోవడంతో ఆరోగ్యశ్రీ కార్డుదారులకు వైద్యం చేసేందుకు నెట్ వర్క్ అస్పత్రులు ముందుకు రావడంలేదు. నెట్ వర్క్ ఆసుపత్రులకు 1400 కోట్ల రూపాయలు బకాయిలు పెట్టారు. నెట్ వర్క్ ఆసుపత్రులు నిరసన తెలిపినప్పుడల్లా చర్చల పేరుతో కాలయాపన చేస్తూ కొద్దో గొప్పో నిధులు విడుదల చేస్తున్నారు. దీంతో నెట్ వర్క్ ఆసుపత్రులకు పేదలకు వైద్యం చేయడంపై ఆసక్తి తగ్గిపోయి వారిని గాలికి వదిలేస్తున్నారు. ప్రాణాలకు విలువిచ్చే ప్రభుత్వం మాది అంటూ చెప్పుకునే జగన్ రెడ్డి ఆరోగ్య శ్రీ పథకాన్ని నిర్వీర్యం చేసి ఎందరో ప్రాణాలు పోగొట్టుకోవడానికి కారణమౌతున్నాడు. ఆరోగ్య శ్రీ అమలుకు కేంద్ర ప్రభుత్వం పీఎంజెవై పథకం ద్వారా 60 శాతం నిధులను సమకూరుస్తున్నా జగన్ రెడ్డి ప్రభుత్వం వాటిని దారి మళ్లిస్తోంది. రూ.వెయ్యి ఖర్చు దాటిన అని రోగాలకు ఆరోగ్య శ్రీలో వైద్యం అందిస్తామని ఊదరగొడుతున్నప్పటికీ కిడ్నీల మార్పిడి, గుండె సంబంధిత శస్త్ర చికిత్సలు వంటి కీలక వ్యాధులకు ఆరోగ్య శ్రీలో వైద్యం అందడం లేదు. అలాగే న్యూరాలజీ వ్యాధులకు కూడా ప్రయివేట్ ఆసుపత్రులు పూర్తిస్థాయిలో ఫీజులను వసూలు చేస్తున్నాయి.

## ఎన్నికల్లో లబ్ధి కోసం జనాన్ని బురిడీ కొట్టించే యత్నం

నాలుగేళ్ల పాటు ప్రాథమిక వైద్యం నుండి అన్ని రకాల వైద్యాలను నిర్లక్ష్యం చేసిన జగన్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికల ఏడాదిలో హడావుడి చేస్తోంది. వైద్య, ఆరోగ్య రంగంలో ఈ నాలుగేళ్లు కమీషన్లు వచ్చే పనులకే ప్రాధాన్యత ఇస్తూ పేదల ఉచిత వైద్యానికి తిలోదకాలు ఇచ్చింది. ఇన్నాళ్లూ ఆరోగ్య భక్షణ చేస్తూ ఇప్పుడు ప్రజల మీద ప్రేమ ఒలకబోస్తున్నట్లు ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఇది కేవలం ప్రభుత్వ కార్యక్రమంలా జరపకుండా పార్టీ కార్యక్రమంలా మార్చేశారు. దీంతో పేదలకు ఆరోగ్యాన్ని అందించడం కోసం కాక ఎన్నికల్లో లబ్ధి కోసమే ఈ కార్యక్రమాన్ని చేపట్టారని అర్థమౌతూనే ఉంది. మరో ఆరు నెలల్లో ఎన్నికలు రానున్న నేపథ్యంలో ఈ నాలుగున్నర ఏళ్ల పాటు ఆరోగ్య రంగం పట్ల చేసిన నిర్లక్ష్యాన్ని కప్పిపుచ్చుకొని అందర్నీ బురిడీ కొట్టించాలనే ప్రయత్నాన్ని ప్రజలు ఏ మాత్రం హర్షించరు.

# మహిళలు తమకు నచ్చినట్టు బతకవచ్చని సుప్రీంకోర్టే చెప్పింది

(మొదటి పేజీ తరువాయి)

ప్రజా జీవితంలో మంత్రి రోజా మాటలు, చేతలు బహిరంగమే. జగన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయినప్పటినుంచీ మహిళలు ఎదుర్కొంటున్న అత్యాచారాలు, అవమానాలు, దాడులు ప్రజలందరూ చూస్తూనే ఉన్నారు. ఏ ఒక్క సంఘటనలో నూ బాధితుల పక్షం వహించని మంత్రి రోజా తిరుపతి మీడియా సమావేశంలో మొదటిసారిగా మహిళల్ని గౌరవించాలంటూ నీతిసూత్రాలు వల్లించడం విడ్డూరంగా ఉంది. తన ఇరవై ఏళ్ల రాజకీయ జీవితంలో మహిళా సాధికారితకు పాటు పడ్డానని రోజా అనడం సత్య దూరమని.. అధికారాన్ని అడ్డుపెట్టుకొని ఇబ్బడిముబ్బడిగా అడ్డగోలుగా సంపాదించుకొని కేవలం తానే బాగుపడ్డారని.. ఇదేనా మహిళా సాధికారితా అని రోజాను ప్రశ్నిస్తున్నారు.

బతకడానికి ఏమైనా చేయొచ్చని.. బ్లూ ఫిలింస్‌లో నటించడం తప్పుకాదనే అర్థం వచ్చేలా మాట్లాడిన మంత్రి రోజా, తెదేపా నేత బండారుపై పరువు నష్టం దావా వేసి న్యాయపోరాటం చేస్తానని చెప్పడం పరస్పర విరుద్ధం కాదా అని పరిశీలకులు ప్రశ్నిస్తున్నారు.

సుప్రీంకోర్టుని ఉదహరిస్తూ మంత్రి రోజా చేసిన వ్యాఖ్యలు మహిళా లోకాన్ని అగౌరవపరిచే విధంగా ఉన్నాయని.. తన వ్యాఖ్యలను ఉపసంహరించుకొని మంత్రి రోజా బహిరంగంగా క్షమాపణలు చెప్పాలని మహిళా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

నాలుగున్నరేళ్లుగా అధికారాన్ని అనుభవిస్తూ, ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి అరాచకాలు.. అక్రమాలలో భాగస్వామిగా ఉంటూ.. మద్యనిషేధంపై మడమ తిప్పిన జగన్‌రెడ్డిని ఏనాడూ ప్రశ్నించకుండా, మహిళ లపై జరుగుతున్న నిరంతర దమనకాండకు వ్యతిరేకంగా నోరు మెదపని మంత్రి రోజా తెలుగుదేశంపార్టీపై అనుచిత వ్యాఖ్యలు చేయడం తీవ్ర అభ్యంతరకరమని రాజకీయ పరిశీలకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**కొస మెరుపు :** మంత్రి రోజా తిరుపతి మీడియా సమావేశంపై కథనాన్ని ప్రచురించిన సాక్షి దినపత్రిక.. మీడియాతో మాట్లాడుతూ కన్నీరు పెడుతున్న మంత్రి ఆర్కే రోజా అన్న ఫోటో క్యాప్షన్‌తో ఆవిడ తీవ్ర ఆగ్రహంతో ఉన్న మాట్లాడుతున్న ఫోటోను ముద్రించింది.

# చంద్రబాబు బెయిల్, సీబీఐ కస్టడీ పిటిషన్లపై విచారణ నేటికి వాయిదా

- తొలుత వాదనలు వినిపించిన చంద్రబాబు న్యాయవాది ప్రమోద్ కుమార్
- సీఐడీ తరఫున వాదనలు వినిపించిన పొన్నవోలు
- తదుపరి వాదనల కోసం విచారణను వాయిదా వేసిన ఏసీబీ న్యాయస్థానం

విజయవాడ: స్కిల్ డెవలప్మెంట్ కేసులో టీడీపీ అధినేత చంద్రబాబు దాఖలు చేసిన బెయిల్ పిటిషన్, సీఐడీ దాఖలు చేసిన కస్టడీ పిటిషన్లపై ఏసీబీ కోర్టులో విచారణ వాయిదా పడింది. ఇరు వైపుల వాదనలు విన్న ఏసీబీ కోర్టు విచారణను గురువారానికి (అక్టోబర్ 5) వాయిదా వేసింది. చంద్రబాబు తరఫున సుప్రీంకోర్టు న్యాయవాది ప్రమోద్‌కుమార్ దూబే వాదనలు వినిపించారు. చంద్రబాబుకు బెయిల్ ఇవ్వొద్దని, కస్టడీకి అనుమతించా లంటూ ప్రభుత్వం తరపున ఏపీజీ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి వాదించారు. ఈ కేసులో నిందితులైన పెండ్యాల శ్రీనివాస్, మనోజ్ వాసుదేవ్ విదేశాలకు పరారయ్యారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. దీంతో వాళ్లిద్దరూ ఐటీ దర్యాప్తులో ఉన్నవాళ్లేనా? అని ఏపీజీని కోర్టు ప్రశ్నించింది. స్కిల్ కేసులో చంద్రబాబుతో ఆర్థిక లావాదేవీలు జరపటంతోనే వాళ్లిద్దరూ విదేశాలకు వెళ్లారని పొన్నవోలు తెలిపారు. వాంగ్మూలం ఇచ్చిన పీవీ రమేష్ మాట మార్చారని.. మీడియాలో వేరే విధంగా చెబుతున్నారన్నారు.

అయితే, పెండ్యాల శ్రీనివాస్, వాసుదేవ్ విదేశాలకెళ్తే చంద్రబాబుకు ఏంటీ సంబంధం? అని సుప్రీంకోర్టు న్యాయవాది దూబే వాదనలు వినిపించారు. వారు విదేశాలకెళ్లే చంద్రబాబుకు బెయిల్ ఇవ్వొద్దనడం సబబేనా? అని అడిగారు. అంతకుముందు ఉదయం స్కిల్ డెవలప్మెంట్ కేసులో చంద్రబాబు వైపు ఎలాంటి తప్పిదాలు లేవని దూబే వాదించారు. అప్పటి ఆర్థికశాఖ ఉన్నతాధికారి సునీత గుజరాత్ వెళ్లి అధ్యయనం చేశారు. ఆమె అధ్యయనం చేశాక సీమెన్స్ ప్రాజెక్టుకు ఎలాంటి అభ్యంతరం తెలపలేదు. ఎలాంటి అభ్యంతరం లేకుండా ప్రాజెక్టు ఆమోదం పొందిందన్న ఆధారాలు ఉన్నాయి. కాస్ట్ ఎవాల్యుయేషన్ కమిటీ స్కిల్ ప్రాజెక్టు ఎక్విప్మెంట్ ధరను నిర్ధారించింది. ఆ కమిటీలో చంద్రబాబు లేరు. కమిటీలో ఉన్న భాస్కరరావు ప్రస్తుతం మధ్యంతర బెయిల్‌పై ఉన్నారు. సుప్రీంకోర్టు నవంబర్ 16 వరకు ఆయన బెయిలును పొడిగించింది. చంద్రబాబుకు ఎలాంటి నోటీసు ఇవ్వకుండా అరెస్ట్ చేసి ఆ తర్వాత విచారణ చేపట్టారు. రెండు రోజులు కస్టడీలోనూ విచారించారు. ఇప్పుడు మళ్లీ కస్టడీ కావాలంటున్నారు.. ఆ అవసరం ఏముంది? కేబినెట్ ఆమోదం పొందాకే సీమెన్స్ ప్రాజెక్టు అమల్లోకి వచ్చింది. కేబినెట్ నిర్ణయం తీసుకుంటే చంద్రబాబుపై కేసు ఎలా పెడతారు?" అని ప్రమోద్ కుమార్ దూబే వాదించారు.

చైతన్యరథం

# లేని స్కిల్ సెంటర్‌కు బోర్డు ఎలా మార్చావు జగన్‌రెడ్డీ?

## - నిలదీసిన ఎమ్మెల్సీ అనూరాధ



అమరావతి: స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు సంబంధించి టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడిపై పెట్టిన అక్రమ కేసులో కోర్టుల్లో వైకాపా ప్రభుత్వానికి మొట్టికాయలు తప్పవని భావించి జగన్‌రెడ్డి కొత్తకొత్త తుగ్లక్ ఐడియాలకు తెరలేపారని టీడీపీ ఎమ్మెల్సీ పంచుమర్తి అనూరాధ విమర్శించారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో బుధవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ వైజాగ్ ఆంధ్రయూనివర్సిటీలోని సీమెన్స్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ బోర్డు తీసేసి ప్రధానమంత్రి కౌశల్ వికాస యోజన(పీఎంకేవీవై) అనే బోర్డు తగిలించారన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఏర్పాటే తప్పని చెప్పిన వైకాపా ప్రభుత్వం పీఎంకేవీవై పేరు ఎలా పెట్టారు. ప్రధానమంత్రి పేరు పెట్టడానికి మేం వ్యతిరేకం కాదు. నిన్నటి వరకు రాష్ట్రంలో ఎక్కడా స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ లేదని చెప్పిన జగన్‌రెడ్డి ప్రభుత్వం నేడు అదే సెంటర్‌కు ప్రధాని పేరు ఎలాపెట్టారు? స్కిల్‌ని స్కామ్ అని,రాష్ట్రం మొత్తం మీద ఒక్క స్కిల్ సెంటర్ కూడా ఏర్పాటు చేయ లేదని చెబుతూ..ఇప్పుడు అదే సెంటర్లకు ప్రధాని పేరు, ఫోటో పెట్టడం విడ్డూరం కాదా అని అనూరాధ ప్రశ్నించారు. తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పాటు చేసిన స్కిల్ సెంటర్లలో ఒక్క పరికరం పెట్టలేదన్నాడు. ప్రధాని పేరు, ఫోటో పెట్టాడు. కేబినెట్ ఆమోదం లేదన్నాడు.. ప్రధాని పేరు, ఫోటో పెట్టాడు, మనీ లాండరింగ్ జరిగిందన్నాడు. ప్రధాని పేరు,ఫోటో పెట్టాడు. ఒప్పందాలకు,జీవోలకు పొంతన లేదన్నాడు. ప్రధాని పేరు, ఫోటో పెట్టాడు. బోగస్ ఇన్వాయిస్‌లు పెట్టి కోట్లాది రూపాయల నిధులు దోచేశారన్నాడు... ప్రధాని పేరు, ఫోటో పెట్టాడు. జగన్‌రెడ్డీ.. నీ మతలబు ప్రజలకు తెలిసిపోయింది. అవినీతి కేసుల్లో కూరుకు పోయిన నీకు కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించే దమ్ములేదని అనూరాధ ఎద్దేవా చేశారు.

### భయపడుతున్న జగన్‌రెడ్డి

చంద్రబాబునాయుడు మచ్చలేని చంద్రుడుగా, కడిగిన ముత్యంలా తిరిగి వస్తున్నారని జగన్‌రెడ్డి ఒణికి పోతున్నాడు. స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టులో ఎటువంటి అవినీతి జరగలేదని కోర్టులు తేల్చబోతున్నాయని గ్రహించిన జగన్‌రెడ్డి ప్రధానమంత్రి ఫోటో పెట్టుకుని తనను తాను కాపాడుకునే ప్రయత్నంలో భాగమే విశాఖలో సీమెన్స్ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌కు పీఎంకేవీవై బోర్డు తగిలించటం. 31 కేసుల్లో జగన్‌రెడ్డి ఇరుక్కుని, ఆ కేసుల్లో పదేళ్లుగా బెయిలుపై తిరుగుతూ.. కేంద్ర ప్రభుత్వ ఆశీస్సులు లేకపోతే నిలువనీడ లేని జగన్‌రెడ్డి కేంద్రాన్ని ప్రసన్నం చేసుకునే పనిలో పడ్డాడని అనూరాధ విమర్శించారు.

### అవగాహన లేని మంత్రులు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు

స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టుపై కనీసం అవగాహన లేని వైకాపా మంత్రులు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు. పోలవరానికి ఎన్ని గేట్లు ఉన్నాయో తెలియని మంత్రి, కాపులను ఇష్టమొచ్చినట్టు దుర్భాషలాడిన మంత్రి, పూజారులను కొడితే తప్పేంటన్న మంత్రి, తెలుగు గానీ... ఇంగ్లీషు గానీ రాని మంత్రి, సన్న బియ్యం ఇవ్వలేని మంత్రులు నిస్సిగ్గుగా స్కిల్ డెవలప్‌మెంట్‌పై మాట్లాడుతున్నారు. స్కిల్ కేసుపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడిన ఈ మంత్రులు ఆంధ్రా యూనివర్సిటీలోని సీమెన్స్ స్కిల్ డెవపల్‌మెంట్ సెంటర్‌కు బోర్డు ఎందుకు మార్చారో ప్రజలకు చెప్పాలి. నోరుంది కదా అని మాట్లాడితే ప్రజలు చూస్తూ ఊరుకోరని అనూరాధ హెచ్చరించారు.

### కోర్టులనూ తప్పుదోవ పట్టిస్తున్నారు

యువత భవిష్యత్తు కోసం ఉన్నత లక్ష్యాలతో ఏర్పాటు చేసిన స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టుపై అవినీతి ముద్రవేసి కోర్టులకూ తప్పుడు సమాచారం ఇస్తూ తప్పుదోవ పట్టిస్తున్నారు. సీమెన్స్‌తో ఒప్పందం చేసుకుని స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టులను ప్రారంభించిన 14 రాష్ట్రాలలో...అక్కడ ఏ ముఖ్యమంత్రికి కనిపించని అవినీతి జగన్‌మోహన్‌రెడ్డి ఒక్కడికే కనిపిస్తోంది. సాక్షాత్తు నేటి ప్రధాని... నాడు గుజరాత్ ముఖ్యమంత్రి అయిన నరేంద్ర మోడీకి సైతం ఎలాంటి అవినీతి కనిపించ లేదు. కానీ సైకో ముఖ్యమంత్రి జగన్‌రెడ్డికి మాత్రం లేని, జరగని అవినీతి కనిపిస్తోంది.స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టులో ఎటువంటి అవినీతి జరగలేదని తెలుసుకున్న జగన్‌రెడ్డి.. ప్రధాని పేరుతో బోర్డు, ఫోటో పెట్టి తప్పించుకోవాలని చూస్తున్నాడని అనూరాధ దుయ్యబట్టారు.

---



## న్యాయదేవత నాకు అండగా నిలిచింది: బండారు

**అసెంబ్లీలో భువనేశ్వరమ్మను అనరాని మాటలన్నప్పుడు మహిళ అనే విషయం గుర్తుకు రాలేదా అని ప్రశ్న**

అమరావతి: జగన్ సర్కార్ తనపై పెట్టిన తప్పుడు కేసులో న్యాయదేవత తనకు అండగా నిలిచిందని టీడీపీ సీనియర్ నాయకుడు, మాజీమంత్రి బండారు సత్యనారాయణ మూర్తి అన్నారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం రాష్ట్రంలో ఎక్కడా మచ్చుకు కూడా అమలుకావడంలేదని విమర్శించారు. మచ్చలేని నాయకుడు చంద్రబాబునాయుడిపై తప్పుడు కేసులుపెట్టి జైల్లో పెట్టడమే అందుకు నిదర్శనం. మా నాయకుడితో పాటు కీలకమైన టీడీపీ నేతలపై కూడా జగన్‌రెడ్డి ప్రభుత్వం తప్పుడు కేసుల్ని అస్త్రాలుగా ప్రయోగిస్తోంది. జాతిపిత గాంధీ మహాత్ముని జయంతి నాడే జగన్‌రెడ్డి దుర్మార్గపు చర్యలకు పాల్పడ్డాడు. భయపెట్టి, అక్రమ కేసులతో టీడీపీ నేతల గొంతులు నొక్కేయాలని చూస్తున్నాడు. ఉరికంబం ఎక్కడానికైనా తాము సిద్ధంగానీ.. జగన్‌రెడ్డి లాంటి అవినీతిపరులు, దోపిడీదారులకు తల వంచం. మంత్రిగా పనిచేసినప్పుడు కూడా ఏనాడూ ఇలాంటి పరిస్థితులు చూడలేదు. నాఇంట్లోకి చొరబడి అక్రమంగా అరెస్ట్ పేరుతో నన్ను అదుపులోకి తీసుకొని, గుంటూరు తీసుకొచ్చారు. జగన్‌రెడ్డీ.. ఈ ప్రభుత్వం ఉండేది 5 నెలలే. మా తల్లి భువనేశ్వరమ్మను అకారణంగా అసెంబ్లీలో అనరాని మాటలు అన్నప్పుడు జగన్‌రెడ్డికి, మంత్రులకు, వైసీపీ వారికి ఆమె మహిళని గుర్తుకు రాలేదా? నేను మాట్లాడిన దాన్ని తప్పు పట్టారు.. నా వ్యాఖ్యలకు ఎంతమంది ప్రజలు మద్దతిచ్చారో, ముఖ్యంగా ఎందరు మహిళలు తమ అభిప్రాయాలు వెల్లడించారో ముఖ్యమంత్రి తెలుసుకోవాలి. నా సంతకం ఫోర్జరీ అయితే.. అయినట్టు నేను చెప్పాలి. పోలీసులు చెప్పడం ఏమిటి? నా తరుపు న్యాయవాదులు అన్ని అధారాలను కోర్టులో ప్రవేశపెట్టారు. నాకు తప్పకుండా న్యాయం జరుగుతుంది. నేను రోజాపై మాట్లాడేటప్పుడు నాకు ఇద్దరు కూతుళ్లున్నారు అని చెప్పాను. మహిళల్ని ఎంతో గౌరవించే సంస్కృతి మాకు, మా కుటుంబానికి ఉంది. స్వర్గీయ ఎన్టీఆర్ దయవల్ల మహిళలపై మాపార్టీ నేతలకు అపారమైన గౌరవాభిమానాలు ఏర్పడ్డాయి. మంత్రి స్థానంలో ఉండి రోజా మాట్లాడిన మాటల్ని తేలిగ్గా తీసుకోలేక పోయాం. ప్రభుత్వంలో ఇంకొందరు మహిళా మంత్రులున్నారు. వారినెవరినీ మేం ఎప్పుడూ ఏమీ అనలేదు. రోజాను జగన్మోహన్‌రెడ్డి కట్టడి చేయాలి. లేకుంటే ఆయనకు, ఆయన పార్టీకే నష్టమని బండారు అన్నారు.

---

## ఆ రోజు రోజా ఆడదనే విషయం మరిచిపోయిందా: అనిత

- తన వరకు వచ్చేసరికి రోజాకు ఆడతనం గుర్తుకు వచ్చిందా అని నిలదీత
- రాష్ట్రంలో భారతీరెడ్డి, రోజా తప్ప ఇంకెవరూ మహిళలు లేరా అని ప్రశ్న
- అసెంబ్లీలో తన గురించి, పీతల సుజాత గురించి అసభ్యంగా మాట్లాడారని ఆగ్రహం
- రోజా ఇప్పుడు గ్లిజరిన్ ఏడుపులు ఏడ్చారా? మహానటి ఏడుపులా? అని ఎద్దేవా
- రోజా చేష్టలు, మాటల కారణంగానే ఏ మహిళ నుంచీ మద్దతు లేదని వ్యాఖ్య



విశాఖపట్నం: టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కల్యాణ్ కుటుంబాలపై అసభ్యంగా మాట్లాడిన రోజాకు తనవరకు వచ్చేసరికి ఆడతనం గుర్తుకు వచ్చిందా అని తెలుగు మహిళ రాష్ట్ర అధ్యక్షురాలు వంగలపూడి అనిత నిలదీశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో భారతీరెడ్డి, రోజా తప్ప ఇక మహిళలు ఎవరూ లేరా? అని ప్రశ్నించారు. బుధవారం మీడియా సమావేశంలో అనిత మాట్లాడుతూ... గత అసెంబ్లీలో తన గురించి, పీతల సుజాత గురించి మంత్రి రోజా అసభ్యంగా మాట్లాడారని గుర్తు చేశారు. ఆమె నోటికి వచ్చినట్లు మాట్లాడారని, అప్పుడు తాను, తన పిల్లలు కొన్ని రోజుపాటు టీవీ, పేపర్ చూసేందుకు కూడా భయపడ్డామన్నారు.

ఆ రోజు ఇదే రోజా తాను కూడా ఆడదానిని అనే విషయం మరిచిపోయిందా? లేక ఈ రోజే తాను ఆడదానిని అనే విషయం ఆమెకు గుర్తుకు వచ్చిందా? అని అడిగారు. పీతల సుజాత గురించి అసెంబ్లీ సాక్షిగా వికృత చేష్టలు చేసినప్పుడు ఈ ఆడతనం ఏమయిందో చెప్పాలన్నారు. ఇదే చంద్రబాబు గురించి అసెంబ్లీ సాక్షిగా ఏం మాట్లాడావ్? కామ సీఎం అన్నావని మండిపడ్డారు. గతంలో తాము ఏడిస్తే దొంగ ఏడుపులు అన్న రోజా ఇప్పుడు గ్లిజరిన్ ఏడుపులు ఏడ్చారా? లేక మహానటి ఏడుపులా? అని నిలదీశారు. ఈ రోజు నీ వరకు వచ్చేసరికి తెలిసిందా అన్నారు.

ఇవాళ రోజా నీతులు మాట్లాడుతుంటే ఏమనుకోవాలన్నారు. రోజా ప్రవర్తన కారణంగా ఆమె ఎంత ఏడ్చినా ప్రజలు సానుభూతి చూపడం లేదన్నారు. రోజా చేసిన చేష్టలు, ఆమె మాట్లాడిన మాటలు, ఆమె హావభావాల కారణంగా ఈ రోజు ఏ మహిళా స్పందించడం లేదన్నారు. ఒకసారి రోజా తన పాత వీడియోలు తెప్పించుకొని చూసి, తన ప్రవర్తనను పునఃసమీక్షించుకోవాలన్నారు. టీడీపీ నేత బండారు సత్యనారాయణమూర్తి ఇప్పుడు నీపై చేసిన వ్యాఖ్యల కంటే గతంలో నీవు చేసిన వ్యాఖ్యలు చాలా దరిద్రంగా ఉన్నాయన్నారు.

గన్ కంటే ముందు జగన్ వస్తాడని అసెంబ్లీలో సినిమా డైలాగ్‌లు చెప్పావని, కానీ లక్షా ఇరవై రెండువేల మంది ఆడబిడ్డల మానప్రాణాలు పోతుంటే రోజా ఎందుకు కనీసం కన్నీరు కార్చలేదు? అని నిలదీశారు.అమరావతి రైతుల గురించి,వారు కట్టుకున్న చీరల గురించి కూడా ఈ వెధవలు మాట్లాడారని నిప్పులు చెరిగారు. ఆ రోజు ఎందుకు మాట్లాడలేదు? ఆ రోజు మహిళ, ఆడతనం రోజాకు గుర్తుకు రాలేదా? అని నిలదీశారు. అలాంటప్పుడు ఆమెకు ఎవరు మద్దతిస్తారన్నారు.

భారతీరెడ్డి గురించి మాట్లాడినా,రోజా గురించి మాట్లాడినా పోలీసులువచ్చి కేసు పెడతారని, మరి మాగురించి మాట్లాడినప్పుడు పోలీసులు ఎందుకు కేసులు పెట్టడం లేదో చెప్పాలన్నారు. చంద్రబాబు, పవన్ కుటుంబ సభ్యులను వైసీపీ నేతలు దూషించినప్పుడు రోజా ఎక్కడ ఉన్నారని నిలదీశారు. టీడీపీ మహిళా నేతలపై అసభ్యంగా మాట్లాడుతుంటే కేసులుఉండవా? అని అనిత ప్రశ్నించారు.

## చంద్రబాబును దెబ్బతీస్తే బీజేపీ బలపడుతుందనేది మోదీ ప్లాన్

**ఎన్నో కేసులు ఉన్న జగన్‌ను పక్కన పెట్టేయడం ఆయనకు పెద్ద పనేం కాదన్న సీపీఐ నారాయణ**



హైదరాబాద్: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వ ఖర్చులతో రాష్ట్రాలకు వచ్చి రాజకీయాలు మాట్లాడుతున్నారని సీపీఐ జాతీయ కార్యదర్శి కే నారాయణ తప్పుబట్టారు. కేసీఆర్ ఎన్డీయేలో కలుస్తానన్న విషయాన్ని మోదీ ఇప్పుడు ఎందుకు బయటపెట్టారని ప్రశ్నించారు. ప్రధాని ఇంత దిగజారి మాట్లాడతారనుకోలేదన్నారు. మోదీ వ్యాఖ్యలపై సీఎం కేసీఆర్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. లేదంటే మోదీని ఎలా నమ్మలేదో... కేసీఆర్‌ను కూడా అలానే అనుమానించాల్సి ఉంటుందని నారాయణ వ్యాఖ్యానించారు. పసుపు బోర్డు ప్రకటన చనిపోయే ముందు తులసి తీర్థం పోసినట్లు ఉందన్నారు. మోదీ చెప్పాల్సిన అసలు రహస్యం ఏపీలో విలువైన ఇసుక బీచ్‌లు అదానీకి అప్పగించిన విషయం అన్నారు. ఢిల్లీ లిక్కర్ స్కాంలో ఉన్న భారాస, వైకాపా... భాజపాతో కలిసిపోయాయి. మిగతా వాళ్లను మాత్రం జైల్లో ఉంచుతున్నారు. రూ.వేల కోట్లు తిన్న వాళ్లు బయట ఉన్నారు. రూ.వందల కోట్ల అవినీతి పేరుతో చంద్రబాబును జైల్లో పెట్టారు. అయన్ను అక్రమ పద్ధతిలో అరెస్టు చేశారు... అది సరికాదు. ఆయనేం దేశం వదిలి పారిపోయే వ్యక్తి కాదు. కేంద్రంలో మోదీ, ఏపీలో జగన్ ప్రతిపక్ష నేతలను మానసికంగా ఇబ్బందులు పెట్టేలా వారిపై కేసులు పెడుతున్నారు. చంద్రబాబును దెబ్బకొడితే బీజేపీ బలపడుతుందనేది మోదీ ప్లాన్. ఎన్నో కేసులు ఉన్న జగన్‌ను పక్కన పెట్టేయడం ఆయనకు పెద్ద పనేం కాదు. జగన్‌కు ఈ విషయం అర్థంకాక ఎగిరెగిరి పడుతున్నారు. కక్షపూరితంగా కేసులు పెట్టడం సరికాదు. దేశంలో నిజమైన కూటమి అంటే భాజపా - భారాస- ఎంఐఎం మాత్రమే అని ఎద్దేవా చేశారు. మళ్లీ మోదీ అధికారంలోకి వస్తే దేశం ఉత్తర భారత్, దక్షిణ భారత్ అంటూ విడిపోయే ప్రమాదం ఉంది. తెలంగాణలో కాంగ్రెస్‌తో పొత్తుపై ఇంకా చర్చలు కొనసాగుతున్నాయి. ఏపీలో ఎన్నికలు చాలా దూరం ఉన్నాయి, మా పార్టీకి సంబంధించి అక్కడ పొత్తులపై ఇప్పుడేం ఆలోచించలేదు అని నారాయణ తెలిపారు.

## ఫైబర్ నెట్ ప్రాజెక్ట్ నాశనానికి పన్నిన కుట్రలో..

# ప్రధాన దోషి జగన్: పట్టాభి

అమరావతి: ఏపీ ఫైబర్ నెట్ ప్రాజెక్ట్ నాశనానికి పన్నిన కుట్రలో అసలు దోషి జగన్‌రెడ్డే.. ఎలాంటి అర్హతలు లేని గౌరీశంకర్‌ను ఫైబర్ నెట్ ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా నియమించి, అతని ద్వారా ముఖ్యమంత్రి తన కుట్రలు అమలు చేశాడని టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ ఆరోపించారు. వాస్తవాలను ప్రజల ముందు ఉంచుతున్నాం.. చేయని నేరానికి లోకేశ్‌ను దోషిగా చిత్రీకరించడం మాని... అసలు నిందితుడైన జగన్‌రెడ్డిని విచారించడానికి తాడేపల్లి ప్యాలెస్ తలుపు తట్టే ధైర్యం సీఐడీ చీఫ్ సంజయ్‌కు ఉందా అని సవాల్ చేశారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ చంద్రబాబు అతి తక్కువ ఖర్చుతో ఫైబర్ నెట్ ప్రాజెక్ట్‌ను పూర్తిచేసి దేశానికే ఆదర్శంగా నిలిచారని, అలాంటి గొప్ప ప్రాజెక్ట్‌లో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా వేసిన 24వేల కిలోమీటర్ల ఫైబర్ ఆప్టిక్ కేబుల్‌లో, 524కిలోమీటర్ల కేబుల్ ను కుట్రపూరితంగా కత్తిరింపునకు జగన్‌రెడ్డి 2019 నవంబర్లో శ్రీకారం చుట్టాడని విమర్శించారు. ఈ పని చక్కబెట్టడానికి ఏపీ ఫైబర్ నెట్‌లో ఈడీగా వ్యవహరించిన అంజయ్య.. ఈ మెయిల్స్ ద్వారా తన కింది అధికారులకు ఆదేశాలు ఇచ్చిన సమాచారాన్ని ఇప్పటికే ప్రజలకు తెలియచేశామని, అది నుంచీ జగన్‌రెడ్డి ఫైబర్ నెట్ ప్రాజెక్ట్ పై ఎంత విద్వేషంతో ఉన్నాడో చెప్పడానికి ఈ పరిణామాలే నిదర్శనమని తెలిపారు.

ఫైబర్ నెట్ ప్రాజెక్ట్‌పై బురదజల్లడం కోసం, ఏదో రకంగా దానిలో అవినీతి జరిగిందని నిరూపించి, దానిలో చంద్రబాబు పాత్ర ఉందని నిరూపించడం కోసం జగన్‌రెడ్డి వైర్లు కత్తిరించి మరీ పడిన నానా అవస్థల్ని కొద్దిరోజుల క్రితం మీడియా ముందు ఉంచాము. దానిపై జగన్‌రెడ్డి అవినీతి పత్రిక సాక్షిలో ఫైబర్ నెట్ కేబుల్ కత్తిరించిన మాట వాస్తవమేనని.. అయితే కత్తిరించిన కేబుల్‌ను ఒక రహస్య ప్రదేశంలో భద్రపరిచామని హాస్యాస్పదంగా 'ఫ్యాక్ట్ చెక్' పేరుతో రాసుకొచ్చారు. అదే విధంగా నిన్న హైకోర్టులో ప్రభుత్వ మే స్వయంగా ఫైబర్ నెట్ కేసులో లోకేశ్ నిందితుడు కాదని తేల్చింది. మరి అలాంటప్పుడు నేటి వరకు అకారణంగా తమ నీలి మీడియాలో లోకేశ్‌పై దేనికి బురదజల్లారో పాలకులు సమాధానం చెప్పాలి. ఫైబర్ నెట్ ప్రాజెక్ట్‌పై బురద జల్లడంకోసం.. లేని అవినీతిని సృష్టించి, దానిలో చంద్రబాబుని ఇరికించడం కోసం 524కిలోమీటర్ల ఫైబర్‌ఆప్టిక్ కేబుల్‌ను కత్తిరింప చేసిన జగన్‌రెడ్డి.. దానికి కొనసాగింపుగా తన కుట్రల్ని అమలు చేయడం కోసం అనర్హుడైన గౌరీశంకర్‌ను ఏపీ ఫైబర్ నెట్ ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా నియమించాడు. చంద్రబాబు వేయించిన ఫైబర్ ఆప్టిక్ కేబుల్స్ ను జగన్ రెడ్డి కత్తిరించడం కుట్రలో ఒక కోణమైతే, మరో రాజకీయ కుట్ర ఏమిటంటే జగన్‌రెడ్డి ముఖ్యమంత్రి హోదాలో ఈ ప్రాజెక్ట్‌ను నిర్వీర్యం చేయడానికి ఎలా ప్రయత్నించాడో చూద్దామంటూ వాస్తవాలను డాక్యుమెంట్ల ఆధారాలతో సహా పట్టాభి వివరించారు.

### అర్హత లేని గౌరీశంకర్‌ను ఆపరేషన్స్ ఈడీగా నియమించడం జగన్‌రెడ్డి కుట్రలో భాగమే

ఫైబర్ నెట్ ప్రాజెక్ట్ ను రాష్ట్రంలో అమలు చేసిన టెరాసాఫ్ట్ అనే కంపెనీకి సిగ్నమ్ అనే సంస్థ గతంలో ఎక్స్ పీరియన్స్ సర్టిఫికెట్స్ అందించింది. టెరాసాఫ్ట్ సంస్థ తమకు గతంలో వివిధ రకాల పరికరాలు అందించినట్టు.. అవన్నీ బ్రహ్మాండంగా పనిచేస్తునట్టు ధృవీకరిస్తూ టెరాసాఫ్ట్ సంస్థకు సిగ్నమ్ సంస్థ ఎక్స్‌పీరియన్స్ సర్టిఫికెట్ అందించింది. ఆనాటి నుంచి సిగ్నమ్ సంస్థకు ఎండీగా కొర్రపాటి గౌరీశంకర్ పనిచేస్తున్నారు. అటువంటి గౌరీశంకర్‌ను జగన్‌రెడ్డి, అతని సర్కార్ ఏ విధంగా ప్రలోభపెట్టిందో, ఎంతలా భయపెట్టి, తమకు అనుకూలంగా అతనితో వాంగ్మూలం తీసుకుందో ప్రజలకు తెలియాలి. ఫైబర్ నెట్ వైర్లు కత్తిరించి చంద్రబాబుపై లేనిపోని ఆరోపణలు చేసి, ఫైబర్ నెట్ ప్రాజెక్ట్‌ను ఏవిధంగా బదనాం చేసే ప్రయత్నం చేశారో, అదే తరహాలో అప్పటి వరకు లేని ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్(ఈడీ) బిజినెస్ ఆపరేషన్స్ అనే పదవిని ఏపీ ఎస్ఎఫ్ఎల్‌లో సృష్టించి దానిలో ముందుగానే తాము ఎంచుకున్న గౌరీశంకర్‌ను కూర్చోబెట్టడానికి




2019, అక్టోబర్ 28న ప్రధాన వార్తాపత్రికల్లో ప్రకటనలు జారీచేశారు. ఆ ప్రకటనల్లో ఈడీ పదవికి దరఖాస్తు చేసుకుంటున్న అభ్యర్థులకు కావాల్సిన విద్యార్హతలు.. మరియు కనీసంగా ఐటీ సెక్టార్లో 10 సంవత్సరాల అనుభవం ఉండాలన్న నిబంధనలను పెట్టారు. ఆనాటి ప్రభుత్వ ప్రకటనకు స్పందించి దాదాపు 12 మంది ఈడీ బిజినెస్ ఆపరేషన్స్ పోస్ట్ కు దరఖాస్తు చేసుకున్నారు. వారిలో ఎంబీఏ, బీటెక్, తదితర పోస్ట్ గ్రాడ్యుయేషన్ కోర్సులు చదివిన ఉన్నత విద్యావంతులు కూడా ఉన్నారు. కానీ ముందుగా వేసుకున్న పథక రచనలో భాగంగా ఎటువంటి విద్యార్హతలు లేనటువంటి గౌరీశంకర్‌ను ఎంపిక చేశారు. గౌరీ శంకర్ తాను పెట్టిన దరఖాస్తులో బీఆర్ అంబేద్కర్ యూనివర్శిటీ(ఆగ్రా) నుంచి దూరవిద్య ద్వారా బీఎస్సీ కంప్యూటర్స్ డిగ్రీ పట్టా పొందినట్టు పేర్కొన్నారు. కానీ వాస్తవానికి గౌరీ శంకర్ పొందుపరిచిన డిగ్రీ పట్టా నకిలీదని ఆ తరువాత తేలింది. దీనిని బట్టి జగన్ రెడ్డి, అతని మురాసత్యులు గౌరీ శంకర్‌కు డిగ్రీ పట్టా లేదన్న విషయం తెలిసి కూడా వారే తాడేపల్ల ప్యాలెస్‌లో నకిలీ పట్టాలు సృష్టించి మరీ అతనితో ఈడీ పోస్టుకు దరఖాస్తు చేయించారని స్పష్టమవుతోంది. ఎంతో మంది ఉన్నత విద్యావంతుల్ని కాదని, ఒక నకిలీ డిగ్రీ పట్టాతో ఉద్యోగానికి దరఖాస్తు చేసిన వ్యక్తిని స్వయంగా ముఖ్యమంత్రి సంతకంతో ఎంపిక చేయడం జగన్‌రెడ్డి రాజకీయ కుట్రకు అద్దం పడుతోందని పట్టాభి వివరించారు.

### చంద్రబాబు.. లోకేశ్‌లపై బురదజల్లడానికి పనికొస్తాడనే..

గౌరీశంకర్ ను ఈడీగా నియమిస్తూ ఆదేశాలిచ్చిన ఫైల్ ను ప్రభుత్వంలోని కొంతమంది ఉన్నతాధికారులు స్వయంగా సిద్ధం చేసి సంతకాలు పెట్టిమరీ జగన్ రెడ్డి వద్దకు పంపించారు. జగన్ రెడ్డి కూడా తాను ఆదేశించిన విధంగానే తన కింద పనిచేసే అధికారులు ఎంతో నేర్పరితనంతో ఎటువంటి అర్హతలు లేని గౌరీశంకర్ ను ఈడీ పదవి కి ఎంపిక చేసినందుకు సంతోషపడుతూ తాను కూడా స్వయంగా 2020, ఫిబ్రవరి 11వ తేదీన సాయంత్రం 4.49 నిమిషాలకు తనకు ఎంతగానో కలిసొచ్చే మంచి దుర్ముహూర్తంలో సంతకం చేశాడు. ముందుగా ఏపీ ఎస్.ఎఫ్.ఎల్ ఎండీగా ఉన్న సుమిత్ కుమార్ 28-12-2019న గౌరీశంకర్ నియామకాన్ని ఆమోదిస్తూ సంతకం పెడితే, ఆ తరువాత 29-12-2019న ప్రిన్సిపల్ సెక్రటరీ రజత్ భార్గవ్ సంతకం చేసి ముఖ్యమంత్రి కార్యాలయానికి ఫైలు పంపించారు. ముఖ్యమంత్రి కార్యదర్శి అయిన సాల్మన్ ఆరోక్యరాజ్ స్వయంగా ఈ దస్త్రాన్ని ముఖ్యమంత్రి జగన్ రెడ్డి వద్దకు తీసుకెళ్లి 11-02-2020న వారితో సంతకం పెట్టించారు. ఆ తరువాత గౌరీ శంకర్ నియామకానికి సంబంధించిన జీవో జారీ చేయడం కోసం తిరిగి ఫైల్ ను సంబంధిత అధికారుల వద్దకు పంపారు. ఫైలుపై ముఖ్యమంత్రి సంతకం అయ్యాక, ఏపీ స్టేట్ ఫైబర్ నెట్ లిమిటెడ్ (ఏపీ ఎస్.ఎఫ్.ఎల్) ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బిజినెస్ ఆపరేషన్స్ గా గౌరీ శంకర్ని నియమిస్తూ జీవో నెం-66ని స్పెషల్ చీఫ్ సెక్రటరీ కరికాలవలవన్ జారీ చేశారు. ఎటువంటి అర్హతలు లేని గౌరీశంకర్ ను నియమించడంకోసం ముఖ్యమంత్రి హోదాలో జగన్ రెడ్డే ఏరికోరి ఫైబర్ నెట్ ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గా నియమించాడు. ఎందుకు అలా చేశారంటే కేవలం ఫైబర్ నెట్ ప్రాజెక్ట్ పై అతని ద్వారా బురదజల్లడానికే. ఎలాంటి అర్హతలు లేని గౌరీశంకర్ని ఏరికోరి ముఖ్యమంత్రి ఫైబర్ నెట్ ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గా ఎందుకు నియమించారనే దానిపై ఏపీ సీఐడీ ఎప్పుడైనా ఆలోచన చేసిందా? ఆ గౌరీశంకర్ ను పిలిచి విచారించారా అని పట్టాభి నిలదీశారు.

### గౌరీ శంకర్ డిగ్రీ పట్టా బోగస్ అని విశ్వవిద్యాలయం చెప్పింది

ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పోస్ట్ కోసం ప్రభుత్వానికి గౌరీశంకర్ సమర్పించిన విద్యార్హతల వివరాలు అన్నీ కూడా బోగస్సే. ఇంటర్మీడియట్ కూడా కంపార్ట్‌మెంట్లో పాసయ్యాడు. తాడేపల్లి ప్యాలెస్ పెదపాలేరు సజ్జల రామకృష్ణారెడ్డి, ఇతరులు కలిసి గౌరీశంకర్ అంబేద్కర్ యూనివర్శిటీలో బీఎస్సీ కంప్యూటర్స్ చదివినట్టు ఫేక్ సర్టిఫికెట్ సృష్టించారు. గౌరీ శంకర్ ఉద్యోగ దరఖాస్తులో ఇంటర్మీడియట్ 14-04-2007న 46 శాతం మార్కులతో పాసైనట్టు రాశారు. వాస్తవానికి 2009లో ఇంటర్మీడియట్ పాసైనట్టు సర్టిఫికెట్లో ఉంది. గౌరీశంకర్ ను ఎంపిక చేసేవారికి ఆ తేదాలు కనిపెట్టే జ్ఞానం లేదా? జగన్ రెడ్డి ఏరికోరి ఎంపిక చేసిన వ్యక్తి కాబట్టి సర్టిఫికెట్లు సమగ్రంగా ఉన్నాయో లేదో కూడా ఎవరూ పరిశీలించలేదు. సుమిత్ కుమార్, రజత్ భార్గవ్ వంటి సీనియర్ ఐఏఎస్ అధికారులు సైతం గుడ్డిగా ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ఆదేశాల మేరకు ఫైలుపై సంతకాలు చేశారు. ఫైబర్ నెట్ ను నాశనం చేయడానికి కంకణం కట్టుకున్న జగన్ రెడ్డి ఈ విధంగా అర్హతలేని గౌరీ శంకర్ ను కీలకపదవిలో కూర్చోబెట్టి, తనకు నచ్చినట్టు అతనితో నిరాధారమైన ఆరోపణలు చేయించడం మొదలుపెట్టాడు. కానీ గౌరీశంకర్ తో పాటు ఈడీ పదవికి దరఖాస్తు చేసుకున్న ఇతర ఉన్నత విద్యావంతులు, గౌరీశంకర్ అసలు విద్యార్హతలు తెలిసిన కొందరు ఈ తప్పుడు సర్టిఫికెట్ల వ్యవహారంపై పెద్దఎత్తున ప్రశ్నించడం మొదలుపెట్టేసరికి దిక్కుతోచని స్థితిలో తాము అనుకున్న పని గౌరీశంకర్ తో చేయించిన తర్వాత అతన్ని టెర్మినేట్ చేసి జగన్ రెడ్డి అండ్ కో చేతులు దులుపుకున్నారు. గౌరీ శంకర్ డిగ్రీపట్టా నూటికి నూరుశాతం నకిలీదని ధృవీకరిస్తూ డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ యూనివర్శిటీ (ఆగ్రా) వారు లిఖిత పూర్వకంగా జూన్ 2020లో తెలియపరిచారు. తాము దూరవిద్య విధానానికి సంబంధించి ఎవరికీ ఎలాంటి విద్యార్హత సర్టిఫికెట్లు అందించలేదని బీ.ఆర్.అంబేద్కర్ విశ్వవిద్యాలయం వారే చెప్పారు. ఇదంతా గమనిస్తే గౌరీశంకర్ కు దొంగ సర్టిఫికెట్లు అందించింది కూడా జగన్ రెడ్డే నని స్పష్టమవుతోందని పట్టాభి చెప్పారు.

### ముఖ్యమంత్రిని సీఐడీ ఎందుకు విచారించదు?

గౌరీశంకర్ నియామకంపై గానీ.. దాని వెనకున్న కుట్ర గురించి గానీ, అతని విద్యార్హత సర్టిఫికెట్లపై గానీ సీఐడీ ఎందుకు దృష్టి పెట్టలేదు? దొంగ సర్టిఫికెట్లు సమర్పించిన అతన్ని ఎందుకు అరెస్ట్ చేసి విచారించలేదు? అలాంటి వ్యక్తిని ఎంపికచేసి, అతని నియామకానికి సంబంధించిన ఫైల్ పై తానే స్వయంగా సంతకం పెట్టిన ముఖ్యమంత్రి జగన్ రెడ్డిని ఏపీ సీఐడీ ఎందుకు విచారించలేదు? 30-12-2019న ఫైల్ సీఎం కార్యాలయానికి చేరుకోగా 11-02-2020న ముఖ్యమంత్రి స్వయంగా దానిపై సంతకం చేసింది నిజంకాదా? దీనికి జగన్ రెడ్డి ఏం సమాధానం చెబుతాడు? కుట్ర కాకపోతే ముఖ్యమంత్రే స్వయంగా అర్హతలేని వ్యక్తిని ఈడీగా ఎందుకు ఎంపిక చేస్తాడు? దీనికి సంబంధించి ముఖ్యమంత్రి సంతకం చేసిన నోట్ ఫైల్ ను విడుదల చేస్తున్నాం. సీఐడీ చీఫ్ దీనికి సమాధానం చెప్పాలి. ఏ కుట్రలో భాగంగా గౌరీశంకర్ ను అడ్డుపెట్టుకొని ఫైబర్ నెట్ ప్రాజెక్ట్ పై జగన్ రెడ్డి బురదజల్లిస్తున్నాడనే దానిపై సీఐడీ విచారించదా? గౌరీశంకర్ ను భయపెట్టి, ఒక ఉన్నత పదవితో ప్రలోభపెట్టి తమకు కావాల్సిన విధంగా స్టేట్‌మెంట్ ఇప్పించుకున్నారు. గతంలో తమ కంపెనీ టెరాసాఫ్ట్ సంస్థకు ఇచ్చిన సర్టిఫికెట్ నిజం కాదని గౌరీశంకర్ తో మాయమాటలు చెప్పించి, అదే విషయాన్ని మంత్రుల కేబినెట్ సబ్ కమిటీ రిపోర్ట్ లో పొందుపరిచారు. కేబినెట్ సబ్ కమిటీ రిపోర్ట్ ఎప్పుడు వచ్చింది? గౌరీశంకర్ ను ఈడీగా నియమించాక జూన్ 12న సబ్ కమిటీ రిపోర్ట్ ఇచ్చింది. తమకు కావాల్సిన స్క్రిప్ట్ కు అనుగుణంగా రిపోర్ట్ తయారుచేసి, మంత్రులు పెద్దిరెడ్డి, బుగ్గన తదితరులు సంతకాలు చేసి రిపోర్ట్ సిద్ధం చేశారు. ఫైబర్ నెట్ పై కుట్రంతా ఇంత స్పష్టంగా కళ్లెదురుగా కనిపిస్తుంటే అకారణంగా చంద్రబాబు.. లోకేశ్ లపై అభాండాలు వేసి.. సీఐడీ హడావుడి చేస్తోంది. కానీ దేశంలోనే ఒక రోల్ మోడల్ గా రూపొందింపబడిన ఫైబర్ నెట్ ప్రాజెక్ట్ ను కుట్రపన్ని సర్వనాశనం చేస్తున్న జగన్ రెడ్డిని ప్రశ్నించలేని దుస్థితిలో సీఐడీ ఉంది. గౌరీశంకర్ నియామకం సహా.. ఫైబర్ నెట్ ప్రాజెక్ట్ కేబుల్ ను ఎందుకు కత్తిరించారనే దానిపై కూడా సీఐడీ విచారించాలి. జగన్ రెడ్డి సంతకాలు పెట్టిన ఫైళ్లను కూడా నేడు ప్రజల ముందు ఉంచుతున్నాం. వాటి ఆధారంగా ముఖ్యమంత్రికి నోటీసులిచ్చి.. విచారించే ధైర్యం సీఐడీకి ఉందా అని నిలదీస్తున్నాం. చంద్రబాబు, లోకేశ్ లపై తప్పుడు కేసులు పెట్టడం మాని... దమ్ము, ధైర్యముంటే నేరుగా తాడేపల్లి ప్యాలెస్ తలుపు తట్టాలని సీఐడీకి సూచిస్తున్నాం. ఇలాంటి నిజాలను దాచిపెట్టి.. చంద్రబాబు, లోకేశ్ లపై.. టీడీపీపై బురదజల్లే అవినీతి మీడియా సాక్షిని.. నీలి మీడియాను ఎప్పటికప్పుడు వాస్తవాలతో కడిగేస్తూనే ఉంటామని పట్టాభి స్పష్టం చేశారు.

### తాడేపల్లి ప్యాలెస్ డైరెక్షన్‌లోనే కుట్ర

ఫైబర్ నెట్ పై కుట్ర నూటికి నూరుశాతం తాడేపల్లి ప్యాలెస్ డైరెక్షన్ లోనే నడిచింది. పక్కా ప్రణాళిక ప్రకారమే జరిగిందనడానికి ఆధారాలు ఉన్నాయి. 24 వేల కి.మీ ఫైబర్ ఆప్టిక్ లైన్ వేయాలంటే రూ.4వేల కోట్లు ఖర్చవుతుంది. అయితే ఇందులో రూ. 3వేల 700 కోట్లు నాటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదా చేశారు, అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో 149 రూపాయలకే ఇంటర్నెట్, టెలిఫోన్, టీవీ వంటి సౌకర్యాన్ని అందించారు. వైసీపీ ప్రభుత్వం వచ్చాక ఆ రేటును 350కి పెంచేసింది. అధునాతన సౌకర్యాన్ని గ్రామాలకు తీసుకెళ్లాలని చంద్రబాబు సంకల్పిస్తే. అటువంటి సత్సంకల్పానికి అవినీతి మరక అంటించే ప్రయత్నం చేస్తున్నారు. నూటికి నూరు శాతం ఇది వైసీపీ పెద్దల కుట్రే, సీఎం జగనే ఈ కుట్రలో ప్రధాన పాత్రధారి. ఖైదీనెం. 6093గా ముద్రపడ్డ జగన్...ఏదో రకంగా చంద్రబాబుకు అవినీతి మరక అంటించే ప్రయత్నం చేస్తున్నారు. ఫైబర్ నెట్ ప్రాజెక్ట్ ను ప్రధాని మోదీ సైతం అభినందించారు, మిగతా అన్ని రాష్ట్రాల్లో డిజిటల్ ఇండియాలో భాగంగా ఈ ప్రాజెక్ట్ ను చేపట్టాలని సూచించారు. నాటి టెలికం సెక్రటరీ జెఎస్ దీపక్ ఏపీని సందర్శించి ఫైబర్ నెట్ ను బెస్ట్ మోడల్‌గా ప్రశంసించారు. అటువంటి అద్భుతమైన ప్రాజెక్ట్‌ను కుట్రపన్ని నాశనం చేశారు. చైతన్యవంతులైన ఆంధ్ర ప్రదేశ్ ప్రజలు ఫైబర్ నెట్ పై చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని, కుట్రను అర్థం చేసుకోవాలని పట్టాభిరామ్ సూచించారు.

# ప్రజాక్షేత్రంలో జగన్ రెడ్డికి భంగపాటు తప్పదు

## నక్క జిత్తుల జగన్ రెడ్డి.. ఓట్లు తొలగించి గెలిచే కుటిల ప్రయత్నం - 22వ రోజు దీక్షల్లో టీడీపీ నేతల మండిపాటు





అమరావతి చైతన్యరథం: చంద్రబాబును అక్రమంగా జైలులో పెట్టి సీఎం జగన్ రాక్షసానందం పొందుతున్నారని తెలుగుదేశం పార్టీ నేతలు మండిపడ్డారు. టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడి అక్రమ అరెస్టును నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా 22వ రోజు బుధవారం తెలుగుదేశం పార్టీ నేతలు రిలే నిరాహార దీక్షలు, ధర్నాలు చేపట్టారు. ఈ సందర్భంగా నేతలు తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకుని వేల కోట్లు దిగమింగిన జగన్ రెడ్డి 16 నెలల పాటు జైల్లో చిప్పకూడు తిన్నాడు. అక్రమంగా వేల కోట్లు తినేసిన తనలానే అందరూ జైలు జీవితం గడపాలనే కుట్రతోనే



చంద్రబాబును అక్రమ కేసులో ఇరికించి జైల్లో పెట్టించారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని వ్యవస్థలను సైతం జగన్ రెడ్డి దుర్వినియోగం చేస్తున్నాడని, కొందరు అధికారులు జగన్ రెడ్డికి తొత్తులుగా మారి వ్యవహరించడాన్ని తప్పుబట్టారు. నారా లోకేశ్‌ని కూడా అరెస్టు చేయాలని ప్రయత్నించడం ద్వారా తెలుగుదేశం పార్టీపై కక్ష సాధింపు చర్యలకు సిద్ధమయ్యారని మండిపడ్డారు. ఎవరెన్ని కుట్రలు చేసినా వారి ఆటలు సాగవని హెచ్చరించారు. మరోవైపు తెలుగుదేశం పార్టీ సానుభూతిపరుల ఓట్లు తొలగించి అధికారంలోకి రావడానికి జగన్ రెడ్డి కుయుక్తులు పన్నుతున్నారని పేర్కొన్నారు. తెలుగుదేశం, జనసేన, సీపీఐ ఆధ్వర్యంలో నెల్లూరు నగరంలో వీఆర్‌సీ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం నుండి గాంధీ



విగ్రహం వరకు శాంతియుత ర్యాలీకి అనుమతి లేదంటూ కావలి పార్టీ కార్యాలయం వద్ద ఇంఛార్జి మాలేపాటి సుబ్బానాయుడుని నిర్బంధించారు. శాంతియుత ర్యాలీకి అనుమతి లేదని పోలీసులు, ర్యాలీ చేసి తీరుతామని టీడీపీ, జనసేన, సీపీఐ నేతలు నేతలు సవాళ్లు విసురుకోవడంతో నెల్లూరు పార్టీ కార్యాలయం వద్ద ఉద్రిక్తత నెలకొంది. అనుమతి ఎందుకు నిరాకరిస్తున్నారో సమాధానం చెప్పాలంటూ జిల్లా అధ్యక్షుడు అజీజ్ లేఖ రాశారు. నెల్లూరు వీఆర్సీ కూడలిలో టీడీపీ చేపట్టిన శాంతియుత ర్యాలీలో పాల్గొనడానికి వీల్లేదంటూ రూరల్ ఎమ్మెల్యే కోటం రెడ్డి శ్రీధర్ రెడ్డిని పోలీసులు గృహ నిర్బంధం చేయగా తప్పించుకుని ర్యాలీలో పాల్గొన్నారు. ఆదోనిలో ఇంఛార్జి మీనాక్షి నాయుడు ఆధ్వర్యంలో రోడ్డుపై అర్ధనగ్నంగా నిరసన తెలిపారు.



**మంత్రాలయంలో నియోజకవర్గం బాధ్యులు పాలకుర్తి తిక్కారెడ్డి ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష చేపట్టారు. కళ్ళకు నల్ల రిబ్బన్ కట్టుకొని నిరసన తెలిపారు.**

పత్తికొండ నియోజకవర్గ ఇంచార్జి కే.ఈ.శ్యామ్ కుమార్ అధ్వర్యంలో స్థానిక నాలుగు స్తంబాల కూడలిలో నందమూరి బాలకృష్ణ అభిమాన సంఘం మోకాళ్లపై నిల్చొని అర్ధనగ్న ప్రదర్శనతో నిరసన తెలియజేశారు. రాప్తాడు నియోజకవర్గం కనగానపల్లి మండలంలో కురుబ కులస్తుల అధ్వర్యంలో భారీ ఎత్తున నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో



పార్లమెంట్ అధ్యక్షులు బి.కె.పార్థసారథి, రాప్తాడు ఇంఛార్జి పరిటాల సునీత, ధర్మవరం ఇంచార్జి పరిటాల శ్రీరాం, కురుబ సాధికార సమితి కన్వీనర్ గంగలకుంట రమణ, శివబాల పాల్గొన్నారు. ఎన్టీఆర్ జిల్లా ఆటోనగర్ జిల్లా పార్టీ కార్యాలయంలో టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి



పొట్లూరి దర్శిత్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష 2వ రోజుకు చేరుకుంది. మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు సంఘీభావం తెలియజేశారు. మడకశిర నియోజకవర్గ ఇంచార్జ్ గుండుమల తిప్పేస్వామి అధ్వర్యంలో దున్నపోతుకు వినతిపత్రం అందించి దున్నపోతులా వ్యవహరిస్తున్న ప్రభుత్వానికి బుద్ధి రావాలని కోరారు. ఈ తుగ్లక్ పాలన మాకొద్దు బాబోయ్ అంటూ చంద్రబాబు నాయుడి అక్రమ అరెస్టుకు నిరసనగా రావులపాలెంలో తుగ్లక్ వేషధారణ వున్న వ్యక్తితో కొత్తపేట నియోజకవర్గ టిడిపి ఇంఛార్జ్ బండారు సత్యానందరావు నిరసన తెలియజేశారు. కడప



నగరం రెడ్డి కాలనీలో మేము సైతం బాబుతో అంటూ దివ్యాంగులు దీక్షలో పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే ఇంచార్జీ బి కే పార్థసారథి ఆధ్వర్యంలో పెనుకొండ నియోజకవర్గములో నిరవధికంగా 21 రోజులు సామూహిక నిరాహార దీక్ష అనంతరం గొల్లపల్లి రిజర్వాయిర్ లో జల దీక్ష కార్యక్రమం చేపట్టారు. గోపాలపురం నియోజకవర్గం ద్వారకాతిరుమల మండలంలో ఎం నాగులపల్లి గ్రామంలో అక్రమ అరెస్టుకు భాగంలో చంద్రబాబు నాయుడు త్వరగా బయటికి రావాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపాలపురం




నియోజకవర్గ ఇంఛార్జ్ మద్దిపాటి వెంకట రాజు అధ్వర్యంలో ఆ గ్రామ మహిళలందరూ కలిసి హనుమాన్ చాలీసా మరియు రామ నామం జపిస్తూ దీక్ష చేశారు.

ఈ నిరసన దీక్షలలో పొలిట్ బ్యూరో సభ్యులు అశోక్ గజపతిరాజు, కిమిడి కళా వెంకట్రావు, నక్కా ఆనందబాబు, రెడ్డెప్పగారి శ్రీనివాసులు రెడ్డి, కొల్లు రవీంద్ర, గుమ్మడి సంధ్యారాణి, పార్లమెంట్ అధ్యక్షులు కూన రవికుమార్, బుద్దా నాగజగదీశ్వరరావు, నెట్టెం రఘురాం, తెనాలి శ్రావణ్ కుమార్, జి.వి ఆంజనేయులు, ఏలూరి సాంబశివరావు, నూకసాని బాలాజీ, బి.కె పార్థసారథి, మల్లెల లింగారెడ్డి, గొల్లా నరసింహాయాదవ్, పులివర్తి నాని, ఎమ్మెల్యేలు , నియోజకవర్గ ఇంఛార్జులు, రాష్ట్ర, మండల నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.







చైతన్యరథం

# ఏపీలో ఓటు చుట్టూ కోటి కుట్రలు!

ప్రజాస్వామ్యానికి ప్రాణప్రదమైన ఓటు చుట్టూ ఆంధ్రప్రదేశ్‌లో కోటి కుట్రలు సాగుతున్నాయి. సియం జగన్ రెడ్డి పడగ నీడలో ప్రజాస్వామ్యం చిక్కి, చిక్కి మంటుంది. ప్రజాస్వామ్యానికి అయువుపట్టు అయిన ఓటుపై అధికార పక్షం వేటు వేస్తుంది. ప్రజాస్వామ్యాన్ని ఓడించి అయినా తాను గెలిచి తీరాలనుకొనే జగన్ కుట్రలు నెగ్గితే ప్రజాకాంక్షలు కడతేరిపోయినట్లేనని ఓటరు మహాశయుడు గుర్తించాలి. ప్రతి దశలోనూ ఓటర్లు అప్రమత్తంగా, జాగరూకతతో వుంటూ ఓటర్ లిస్టులో తమపేరు ఉండేలా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఓటరుపై వుంది. ప్రతిపక్ష పార్టీ సానుభూతి పరుల ఓటు హక్కును కబళించే దుష్ట రాజకీయం రాజ్యమేలుతుంది. అంతేకాదు దొంగ ఓట్లు జాబితాలో పెద్దఎత్తున చేరుతున్నాయి. రాష్ట్రంలో లక్షల సంఖ్యంలో తెలుగుదేశం పార్టీ సానుభూతిపరుల ఓట్లను తొలగిస్తూ వైసీపీ సానుభూతి పరుల ఓట్లను నమోదు చేయిస్తున్న కుట్రలు విచ్చలవిడిగా సాగుతున్నాయి. అధికార పార్టీ వైసీపీ అడ్డదారిలో గెలుపొందాలనే ఉద్దేశంతో ఓటర్ల జాబితాలో దొంగ ఓట్లు అధికంగా చేర్పిస్తూ, ప్రతిపక్షాల ఓట్లను తొలగించే కుతంత్రాలు నిర్లజ్జగా సాగిస్తున్నది. వైసీపీకి అనుకూలంగా వుండే ఓట్లను మాత్రం తొలగించడం లేదు. రాజ్యాంగ బద్ధమైన ఓటు హక్కును కబళించడం అంటే ప్రజాస్వామ్య హంతకులుగా మారడమే అవుతుంది. జనస్వామ్య తులాభారంలో ప్రతి ఒక్కఓటు తులసి దళమే అని చెప్పాలి. అర్హుల పేర్లు ఓటర్ల జాబితాలో ఉండేలా చూడటం, అడ్డగోలుగా ఓటర్ల జాబితాలో జొరబడిన దొంగఓట్లను తొలగించడం ఎన్నికల సంఘం బాధ్యత. కానీ అందులో ఎన్నికల సంఘం దారుణ వైఫల్యం స్పష్టంగా కన్పిస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లో ఓటర్ల జాబితాలో అక్రమాలు భారీగా బయట పడుతున్నా ఎన్నికల సంఘానిది ప్రేక్షక పాత్రే. రానున్న ఎన్నికల్లో ప్రజాతీర్పును మార్చేందుకు కంకణం కట్టుకుంది అధికార పక్షం. అధికారం నిలబెట్టుకోవడానికి ప్రజలకు మెరుగైన సేవలు అందించి వారిని సంతృప్తి పరచి ఓటు అడగటం కష్టం కనుక, ఇదంతా ఎందుకు ఓటర్ల జాబితాలో తమ వాళ్ళ పేర్లు ఉంచి ప్రతిపక్ష తెలుగుదేశం వారి ఓట్లు తీసి పారేసి దొంగ ఓట్లను గంపల కొద్దీ జాబితాలోకి ఎక్కిస్తే చాలని, జనాభిప్రాయంతో సంబంధం లేకుండా ఎన్నికల్లో గెలిచి గద్దెనెక్క వచ్చుతర్వాత భోషాణం భోంచెయ్యవచ్చని జగన్ కుట్ర. ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా వైసీపీ సాగిస్తున్న దొంగ ఓట్ల అరాచకం సామాన్యమైనది కాదు. చంద్రబాబును అక్రమ కేసులో అరెస్టు చేసి తెలుగుదేశం నాయకుల,కార్యకర్తల దృష్టి చంద్రబాబు వైపు మళ్లించి జగన్ రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా దొంగ ఓట్ల దందాకు పూనుకొన్నారు.

ఎన్నికలు నిష్పక్ష పాతంగా జరిగితే గెలవడం సాధ్యం కాదన్న భయం అధికార పార్టీని వెంటాడుతుంది. దొంగ ఓట్లతో ఓటర్లను ఓడించాలని చూస్తున్న వారి పట్ల ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలి. అందుకోసం ఓటర్ లిస్ట్‌లో తమపేరు ఉందో... లేదో... తెలుసుకోవడం... ఓటు లేకపోతే ఓటు చేర్పించుకోవడం ప్రతి పౌరుడు బాధ్యత. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి. ఓటర్లను ఓడించి తాను గెలవడానికి కుట్రలు పన్నుతున్నది జగన్ పార్టీ. అందుకే ఏ అవకాశాన్ని వదలకుండా ఎన్ని మార్గాలుంటే అన్ని మార్గాల ద్వారా అధినేత అండ దండలతో వైసీపీ శ్రేణులు ఇష్టానుసారం దొంగ ఓట్లు చేర్పించేందుకు చెలరేగిపోతున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఒకటికాదు, రెండుకాదు ఓటర్ల జాబితాలో అవకతవకలు జరగని గ్రామాలు, పట్టణాలు, నియోజకవర్గాలు లేవు. ఇటీవల వైసీపీ ఎంపీ రామరామ కృష్ణ రాజు పిర్యాదు మేరకు ఎన్నికల అధికారి బదులిస్తూ రాష్ట్రంలో 27.13లక్షల అనుమానాస్పద ఓటర్లను గుర్తించినట్లు చెప్పడం గమనార్హం. ఒకే డోర్ నెంబర్‌లో పదికంటే ఎక్కువ ఓట్లు వున్న ఇళ్ల సంఖ్య లక్షా యాభై వేలకు పైగా ఉన్నాయని, వాటిలో 24,61లక్షల మంది ఓటర్లుగా నమోదు అయ్యారని రాష్ట్ర ఎన్నికల కమీషనర్ ముఖేష్ కుమార్ మీనా సమాధానం చెప్పారు. ఎన్నికల్లో ఒక్క ఓటు అటు, ఇటు అయినా అభ్యర్థుల జాతకాలు మారిపోతాయి. అటువంటిది 27లక్షలకు పైగా అనుమానా స్పద ఓట్లుంటే సామాన్యమైన విషయమా? ఎన్నికల సంఘం సమాధానం చెప్పాలి . వెలుగులోకి వచ్చిన దొంగ ఓట్లు ఇన్ని ఉంటే, వెలుగులోకిరాని దొంగ ఓట్ల సంఖ్య ఇంకెంత ఉంటుందో. వాలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు, తమకు ఊడిగం చేసే అధికారులను ఉపయోగించుకొని ఆంధ్రప్రదేశ్ ఓటర్ల జాబితాలో వైసీపీ ఇష్టానుసారం ఆటలాడుకొంటున్నది. వాలంటీర్లు ఎన్నికల విధులకు దూరంగా వుండాలని ఎన్నికల సంఘం ఆదేశాలు అచరణకు నోచుకోవడం లేదు. ఎన్నికల సంఘం వెన్నుముక లేకుండా వ్యవహరిస్తూ అధికారపక్షం ముందు సాగిలపడితే ప్రజాస్వామ్యానికి అర్థం ఏముంటుంది. ఓటర్ల జాబితా పై అనేక అనుమానాలున్నాయి. ఓటరు జాబితాలో అవకతవకలకు ఎవరు కారణమని పిర్యాదులు వస్తున్నాయో వారితోనే విచారణ చేయించడం వలన ప్రయోజనం ఏమిటి? ఓటర్ల జాబితా తయారీలో ఉపాధ్యాయులను దూరంగా ఉంచి సచివాలయ ఉద్యోగులతో ఓటర్ల జాబితా పరిశీలన చేయిస్తున్నారు. గతంలో ఉపాధ్యాయులతో విచారణ చేయించినప్పుడు ఇలాంటి పరిస్థితి లేదు.

ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా అధికార పార్టీ వైసిపి అడ్డదారులు తొక్కుతుంది. ఓట్ల తొలగింపులో వైసిపి వ్యూహాత్మక అరాచకం కొనసాగిస్తుంది. నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గంలో కేవలం రెండు రోజుల్లో తొమ్మిది వేల ఓట్ల తొలగింపునకు దరఖాస్తులు రావడం దారుణం. ఇందులో అధికంగా అధికార పార్టీ నేతల నుంచే ధరకాస్తులు వచ్చినట్లు సమాచారం. అడ్డగోలుగా ఓట్ల తొలగింపునకు దరఖాస్తులు పెడుతున్న వారిపై ఎన్నికల కమిషన్ చర్యలు నామ మాత్రమే. ప్రతిపక్ష తెలుగుదేశం సానుభూతిపరుల ఓట్లు తొలగించాలని అధికార పార్టీ నాయకులు అధికారులపై ఒత్తిడి తెస్తున్నట్లు కూడా సమాచారం వుంది. అధికార పార్టీ ఆదేశాలకు తగినట్లుగానే నియోజకవర్గాల్లో ఓట్ల తొలగింపునకు దరఖాస్తులు పెద్ద ఎత్తున వస్తున్నాయి. ప్రకాశం జిల్లా పర్చూరు నియోజకవర్గంలో ఏకంగా 17వేల ఓట్ల తొలగింపునకు ఫాం 7 కింద దరఖాస్తులు అందడంతో అప్రమత్తమైన పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంభశివ రావు ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. ఎన్నికల కమిషన్ స్పందన ఆశించిన స్థాయిలో లేకపో వడంతో, ఆయన హైకోర్టులో పిటిషన్ వేశారు. దీంతో ఎన్నికల కమిషన్ తప్పుడు దరఖాస్తులు పెట్టిన వారిపై పోలీసు కేసులు పెట్టాలని కింది స్థాయి అధికారులను ఆదేశించింది. పర్చూరు విషయంలో ఎన్నికల కమిషన్ తీవ్ర చర్యలకు పూనుకొంటే మిగిలిన నియోజక వర్గాల్లో అధికార పార్టీ నేతలు వెనక్కు తగ్గుతారని భావించినా ఓట్ల తొలగింపు ఎక్కడా తగ్గక పోగా మరింత పెరిగిపోతుంది. అడ్డగోలుగా బతికి ఉన్నవారి ఓట్లు తొలగిస్తున్నారు. దుర్మార్గమైన ప్రభుత్వం అధికారంలో ఉండటం వలన ప్రతిపక్షాలు అత్యంత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం వుంది. అప్రమత్తతంగా లేకపోతె అధికారం కొరకు జగన్ రెడ్డి ఎన్నిఅడ్డదారులైనా తొక్కే ప్రమాదకారి. అధికార నిలుపుకోవడానికి జగన్ రెడ్డి ఎటువంటి దుస్సాహసానికి అయినా వడికట్టే ప్రమాదకారి.

ప్రజాధనం దోపిడీకి రాజకీయాన్ని అడ్డదారిగా ఎంచుకున్నారు. అధికార దాహంతో, అరాచకంతో ప్రజాస్వామ్యంపై రాజకీయ యుద్ధం చేస్తున్నారు. ఎక్కడాలేని స్వార్థ, ధన రాజకీయం రాష్ట్రంలో రాజ్యమేలుతుంది. తమకు నాయకత్వం వహించేవారిని తమను పాలించే వారిని ఎన్నుకునే విషయంలో అలసత్వం ప్రదర్శించడం మంచిది కాదు. తమకోసం తమ బాగు కోసం తద్వారా అందరి క్షేమం కోసం కొద్ది క్షణాలు వెచ్చించి ఓటువేయాలి. ఓటుండి వేయకున్నా, ఆలోచించి మంచికి, సమర్థతకి, నిజాయితీకి ఓటు వేయకపోయినా మన నాశనం మనం కోరుకున్నట్లే. రాష్ట్రాన్ని చరిత్ర ఎరుగని సంక్షోభం, సమాజం ఎరుగని బాధలు చుట్టుముట్టాయి. ఇప్పుడు క్రియాశీలకంగా వ్యవహరించవలసిన సమయమిది. జన జీవితాలను అస్తవ్యస్తం చేసిన సమస్త సమస్యలకు, సమర్థ పాలనే శరణ్యం. అసమర్థులను, అనైతికులను ఓటుతో తరిమివేయాల్సి వుంది. ఓటును బాధ్యతగా వినియోగిస్తేనే సమాజానికి భావితరాలకు మేలు జరుగుతుంది. మంచిని, మానవత్వాన్ని, నీతి, నిజాయితీలను, వనరులను కాపాడే వారికి ప్రజలపట్ల బాధ్యతగా వ్యవహరించేవారికి ఓటు వేయాలి. సమర్థులను ఎన్నుకోవడం సమస్యల పరిష్కారం కోసం నిలదీయడం పౌరులుగా మన బాధ్యత? మనల్ని మభ్యపెట్టి మన ఓటుతో అధికారంలోకి వచ్చిన వారు మన జీవితాలను కబళించారు. నాయకుడంటే జనంలో నుంచి రావాలి పదిమందికి మార్గ దర్శకుడై, ఆదర్శవంతంగా ఉండాలి. ప్రజల కోసం శ్రమించే వారే నాయకులు, స్వలాభం కోసం, పదవుల కోసం, అక్రమాలు, సక్రమాల కోసం పాటుపడేవారు నాయకులు కాదు. కావునా పౌరులు తమ బాధ్యతను విస్మరించి జరుగుతున్న మొత్తం ప్రక్రియలో రాజకీయ వ్యవస్థను తప్పు పట్టినంత మాత్రాన ప్రయోజనం లేదు. అవినీతి పరులకు, అసమర్థులకు అవకాశం ఇచ్చి భవిష్యత్తు అంధకారం అవుతుందని బాధపడటం వల్ల ప్రయోజనం లేదు.

రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకున్నప్పుడే ప్రజాస్వామ్యం తలెత్తుకుంటుంది.కావునా కొందరు ఒక ప్రక్కన నిర్లక్ష్యానికి గురవుతున్నా దోపిడీ గురవుతున్నా ఓటు వేయడానికి నిర్లక్ష్యం చూపిస్తూనే ఉన్నారు. స్వార్థం రాజకీయం సమాజాన్ని పతనా వ్యవస్థకి చేర్చింది.ఇలాంటి పరిస్థితుల్లో ఏం చేయాలి? మన కోసం మనం ఓటు వేసుకోలేమా? సమర్థులకు ఓటు వేయకుండా మన జీవితాలను మనమే చేజేతులా నాశనం చేసుకుంటున్నాం. పవిత్ర ఓటుహక్కును ఐదేళ్లకొకసారి వినియోగించుకోవడానికి అర్ధగంట సమయం కేటాయించలేకపోతున్నాం. గ్రామీణ ప్రాంతంలో ఓటర్లు 75 నుంచి 80శాతం ఓటు హక్కును వినియోగించుకుంటుండగా పట్టణాలు, నగరాలు 50శాతం మించి ఓటు హక్కును వినియోగించుకోవడంలేదు. ఓటు వేయడంపై బద్ధకం, నిర్లక్ష్యం వీడాలని మీడియా, స్వచ్ఛంద సంస్థలు అప్రమత్తం చేసినా ప్రజలు తమ బాధ్యను విస్మరిస్తున్నారు. ఓటు హక్కు వినియోగించుకునేందుకు ప్రభుత్వ, ప్రైవేటు, వాణిజ్య వ్యాపార సంస్థలు సెలవు ప్రకటించినా ఓటింగ్ శాతం మాత్రం పెరగడం. ఓటు వేయడానికి ఇంత బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తే అవినీతి, అక్రమాలు, అన్యాయాలు, అసమర్థత, అవకాశవాదంపై ప్రశ్నించే హక్కు మనకు ఎందుకుంటుంది. ఈ రాష్ట్రంలో ఏం జరిగినా పౌరునిగా ప్రశ్నించే బాధ్యత ఓటరుగా మీకు ఉంటుంది. అందరూ అవినీతిపరులే మనం ఏం చేయగలం, మనం ఒక్కళ్లం అనుకుంటే అవుతుందా? అనే నిరాశ, నిస్పృహలో ఉంటే దిక్కెవరు? అందుకే ప్రజలు ఆలోచనలు మారాలి. ప్రజల చేతిలో ఉన్న ఏకైక వజ్రాయుధం ఓటే. రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించి ప్రజాస్వామ్యాన్ని మేడిపండుగా మార్చిన కుట్ర రాజకీయానికి ఓటర్లు సమాధి కట్టాలి. మన భవిష్యత్తును బాగు చేసుకోవడానికి ఓటుకు మించిన బ్రహ్మాస్త్రంలేదు. బలమైన అయుధంగా అందివచ్చిన ఓటును తేలికగా తీసుకోవడం ఆత్మహత్యాసదృశ్యం అవుతుంది. రాష్ట్రంలో జరుగుతున్న, తమచుట్టూ జరుగు చున్న పరిణామాలు గుర్తించి తమ వంతు కర్తవ్యాన్ని నిర్వర్తించకపోతే, ఆంధ్రప్రదేశ్‌కి ఎటువంటి దురవస్థ దాపురించిందో ప్రజలు అర్థం చేసుకోవాలి. ఏది ఏమైనా ప్రజాస్వామ్యాన్ని ఓడించి అయినా తాను గెలిచి తీరాలనుకొనే జగన్ కుట్రలు నెగ్గితే ప్రజాకాంక్షలు కడతేరిపోయినట్లేనని ఓటరు మహాశయుడు గుర్తించాలి.

## సీఎం జగన్‌కు భవిష్యత్తులో ఓటమి ఖాయం: కోండ్రు

- రాజకీయ కుట్రతో చంద్రబాబుపై అక్రమ స్కిల్ కేసు



రాజాం చైతన్యరథం: చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా రాజాం తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద సామూహిక రిలే నిరాహార దీక్షను మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గం ఇన్‌ఛార్జి కోండ్రు మురళీ మోహన్ అధ్వర్యంలో నిర్వహించారు. చంద్రబాబుపై అక్రమ స్కిల్ డెవలప్మెంట్ కేసుకు నిరసనగా "బాబుకి తోడుగా ఒక నియంతపై పోరాటం కోసం మేము సైతం" కార్యక్రమంలో భాగంగా నాయకులు కార్యకర్తలు అభిమానులతో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో కోండ్రు మాట్లాడుతూ .. రాష్ట్రంలో ఎక్కడ చూసినా అంక్షలు అక్రమ కేసులుతో రాష్ట్రాన్ని వైసీపీ నేతలు అతలా కుతలం చేస్తూ రాజ్యాంగం కల్పిస్తున్న హక్కులను కాలరాస్తున్నారని కోండ్రు మండిపడ్డారు.

### పోలీసుల కనుసనల్లోనే

## వారాహి యాత్రపై వైసీపీ రౌడీ మూకల దాడికి కుట్ర

- మాజీ మంత్రి కొల్లు రవీంద్ర మండిపాటు -

మచిలీపట్నం (చైతన్యరథం): జనసేన అధినేత పవన్ కళ్యాణ్ నాలుగో విడత చేపట్టిన వారాహి యాత్రపై పోలీసుల కనుసనల్లోనే వైసీపీ రౌడీ మూకలు దాడికి కుట్ర పన్నారని మాజీ మంత్రి కొల్లు రవీంద్ర అగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ... బుధవారం రోజు పెడన నియోజవర్గంలో జరగబోయే వారాహి యాత్రపై వైసీపీ మూకలు దాడి చేసే యత్నాన్ని ముందుగానే పోలీసులకు పవన్ కళ్యాణ్ సమాచారం ఇచ్చారని, గతంలో జరిగిన దాడులను దృష్టిలో పెట్టుకొని తన దగ్గర ఉన్న సమాచారంతో పోలీసులకు సమాచారం ఇస్తే తిరిగి వారికే నోటీసులు ఇవ్వడం దౌర్భాగ్యమన్నారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఎటు పోతుందని ప్రశ్నించారు.



నారా లోకేష్ యువగళం పాదయాత్రలో పోలీసులు వ్యవహరించిన వ్యవహార శైలి ప్రస్తుత పెడనలో జరగబోయే యాత్రలో అనుసరిస్తారని అనుమానాలు ఉన్నాయి. స్థానిక డీఎస్పీకి దాడికి సంబంధించి సమాచారం ఇస్తే తిరిగి సమాచారం ఇచ్చిన వారికే నోటీసులు ఇవ్వడం ప్రజాస్వామ్యానికే సిగ్గుచేటు. వారాహి యాత్రపై దాడికి సంబంధించి ముందుగా సమాచారం ఇస్తే మీ దగ్గర రిపోర్ట్స్ ఏం ఉన్నాయని డీఎస్పీ ప్రశ్నించారు. పెడనలో వైసీపీ మూకలు జనసేన పార్టీ ఫ్లెక్సీలు చింపితే దానికి మీరు ఏమని బదులిస్తారని పోలీస్‌లు ప్రశ్నించారు. తెలుగుదేశం జనసేన పార్టీ నాయకుల సహనాన్ని అసరాగా తీసుకోవద్దని హెచ్చరిస్తున్నాను. పెడన బహిరంగ సభలో కవ్వింపు చర్యలకు పాల్పడితే దానికి దీటుగానే బదులిస్తాం. పోలీసులు వైసీపీ గుండాలను ప్రోత్సహిస్తే రాబోయే రోజుల్లో పోలీస్ స్టేషన్లను ముట్టడించడానికి అయినా సిద్ధమవుతామని కొల్లు రవీంద్ర హెచ్చరించారు.

చైతన్యరథం

# జగన్మోహన్‌రెడ్డికి ఇదే చివరి అవకాశం

- గుంటూరు తూర్పు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ మొహమ్మద్ నసీర్ అహ్మద్ అధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష
- సంఘీభావం తెలిపిన మాజీమంత్రులు నక్కా ఆనందబాబు, కన్నా లక్ష్మీనారాయణ



గుంటూరు (చైతన్యరథం): ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్‌కు ఇదే చివరి అవకాశమని గుంటూరు తూర్పు నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ మొహమ్మద్ నసీర్ అహ్మద్ వ్యాఖ్యానించారు. వైసీపీ నాలుగున్నరేళ్ల పాలనలో అరాచకం తప్ప అభివృద్ధి శూన్యమన్నారు. టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడి అక్రమ అరెస్టుని ఖండిస్తూ గుంటూరు తూర్పు నియోజక వర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ మొహమ్మద్ నసీర్ అధ్వర్యం లో 21వ రోజు తూర్పు నియోజకవర్గం పరిధిలో ని పాత గుంటూరు ఆంజనేయస్వామి గుడి వద్ద రిలే నిరాహార దీక్ష నిర్వహించారు. ఈ దీక్షకు మాజీ మంత్రులు నక్కా ఆనందబాబు, కన్నా లక్ష్మీనారాయణ తదితరులు తమ సంఘీభావాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా నసీర్ మాట్లా డుతూ... జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి రాష్ట్రంలో అభివృద్ధిని పక్కన పెట్టి కక్ష పూరిత రాజకీయాలకు తెరతీశారని అన్నారు. వైసీపీకి ప్రజల్లో ఆదరణ పోయిందని గ్రహించిన సైకో బ్యాచ్ కక్షపూరితంగా అక్రమ కేసులో ఇరికించారని అన్నారు. రూ.43 వేల కోట్లు అవినీతికి పాల్పడి 16 నెలల పాటు జైల్లో గడిపిన జగన్ రెడ్డి... నేడు చంద్రబాబును కూడా జైల్లో ఉంచి తన అవినీతి మరకను అంటించాలని చూస్తున్నారని అన్నారు.

**చంద్రబాబుకు కడిగిన ముత్యంలా బయటకు వస్తారు : నక్కా ఆనందబాబు**

వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి కక్షసాధింపు చర్యలకు పాల్పడుతుందని, ఆధారాలు లేని కేసుల్లో టీడీపీ అధినేత చంద్ర బాబునాయుడును ఇరికించి పైసాచిక ఆనందం పొందుతున్నారని అన్నారు. కొంత మంది అధి కారులు సైతం జగన్ రెడ్డి చెప్పి నట్టుగా గుడ్డిగా ప్రవర్తిస్తున్నారని రాబోయే రోజుల్లో వారు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. అవినీతి జరగని కేసులో చంద్రబాబుకు అరెస్టు జైల్లో పెట్టారని, ఈ కేసులో చంద్రబాబుకు కడిగిన ముత్యంలా బయటకు వస్తారని అన్నారు.

**ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి- కన్నాలక్ష్మీనారాయణ**

రాష్ట్రంలో ప్రజాస్వామ్యానికి విలువలేకుండా పోయిందని, ప్రతిఒక్కరూ ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ వ్యాఖ్యానించారు. చంద్రబాబు ఎటువంటి తప్పు చేయలేదని, అక్రమ కేసులో ఇరికించి 26 రోజు లుగా చంద్రబాబును జైల్లో ఉంచారని అన్నారు. ఈ కేసులో చంద్రబాబు త్వరలోనే బయటకు రావాలని ఆ భగవంతుడ్ని కోరు కుంటున్నాని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు యాల్లవుల అశోక్, ఎస్.కే రీయాజ్, బట్టా రాజా, ఎస్.కే నాయబ్, కే.సాయి, కందుకూరి వెంకట్, కురాకుల ప్రభాకర్, పున్నయ్య,కొండే పు శేఖర్, కే. తిరుమలరాజు, చావాలి శ్రీను,కాంతారావు, పలాగని. సుబ్బారావు, రియాసత్, హన్ను, అగ్జార్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమానికి పుట్టినిల్లు టీడీపీ



- వెలగతోడు గ్రామంలో మహాశక్తి ప్రచారం

మండపేట (చైతన్యరథం): తెలుగుదేశంపార్టీ సంక్షేమానికి పుట్టినిల్లు లాంటిదని, సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని శాసన సభ్యులు వేగుళ్ళ జోగేశ్వరరావు తెలిపారు. మండపేట మండలం, వెలగతోడు గ్రామంలో బాబు ష్యూరిటీ.. భవిష్యత్ గ్యారంటీ కార్యక్ర మంలో భాగంగా మహాశక్తి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించి, భవిష్యత్తుకు గ్యారెంటీ కల్పిస్తూ చంద్రబాబు విడుదల చేసిన మేనిఫెస్టో మహిళలకు ఏవిధంగా తోడ్పాటు ఇస్తుందో వివరించారు. టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ప్రకటించిన పథకాలు ప్రతీ ఇంటికి ఎంతో ప్రయోజనకరంగా ఉంటాయన్నారు.

పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ నుంచి నేటి చంద్రబాబు వరకు పేదలకు సంక్షేమ పథకాలు అందించడంలో మంచి గుర్తింపు పొందారన్నారు. ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన వైకాపా మోసపూరిత పాలన సాగిస్తూ ప్రజల నడ్డి విరుస్తున్నారన్నారు. నవరత్నాలు పేరుతో ప్రజలను నవ మోసాలు చేసి చూపిస్తున్నారని, పది రూపాయలు ఇచ్చి వంద రూపాయలు ప్రజల నుంచి ఈ వైకాపా ప్రభుత్వం లాక్కుంటుందని విమర్శించారు. ఇటువంటి ప్రభుత్వాన్ని వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో తరిమి తరిమి కొట్టి, చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభువు ఆశీస్సులతో చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటికి వస్తారు : జ్యోతుల నెహ్రూ



- 20వ రోజు రిలే నిరాహార దీక్షలు హాజరైన నియోజకవర్గ పాస్టర్ అసోసియేషన్ సభ్యులు
- చంద్రబాబును అరెస్టు చేయ్యడం అధర్మమని పాస్టర్లందరూ ముక్తకంఠంతో ఖండించారు
- చంద్రబాబుకు ఆ ప్రభువు ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని ప్రార్థనలు చేశారు

జగ్గంపేట (చైతన్యరథం) : చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా జగ్గంపేటలో నియోజవర్గ పాస్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 20వ రోజు రిలే నిరాహార దీక్షలు కొనసాగాయి. ఈ కార్యక్రమానికి రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ హాజరై పాస్టర్స్ అందరికీ నల్ల కండువాలు వేసి అధ్యక్షులు అనంతరం దైవ సేవకులు అందరూ సిలువలు పట్టుకుని చంద్రబాబు పై పెట్టిన అక్రమ కేసులన్నీ తొలగిపోవాలని సత్య శీలుడుగా బయటికి రావాలని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ గత 25 రోజులుగా జగ్గంపేట నియోజకవర్గంలో ఏదో ఒక కార్యక్రమంతో చంద్రబాబుకు మద్దతుగా పోరాడుతున్నామని ఈ రోజు అ ప్రభు యొక్క ప్రతినిధులు దైవజనులు అధ్వర్యంలో చంద్రబాబుకు మద్దతు తెలియజేసిన ప్రతి ఒక్కరికి వందనాలు తెలియజేశారు. అ ప్రభువు దీన జనుల కోసం పోరాడిన అయనకు సిలువ వేసిన ఆనాటి నియంతలు సైకోలు అని ఆయనను ఎన్ని చిత్రహింసలకు గురిచేసిన ఆయన భగవంతుడిగా ప్రపంచ మానవాళిని కాపాడుతున్నారని అన్నారు. చంద్రబాబు నిరుద్యోగ వ్యవస్థను రూపుమాపటానికి స్కిల్ డెవలప్మెంట్ తీసుకొచ్చి రెండు లక్షల 31 వేల మందికి ఉద్యోగాలు వచ్చే విధంగా చేస్తే అందులో అవినీతి జరిగిందని చంద్రబాబును అరెస్టు చేయడం అ ధర్మమని అన్యాయమని పాస్టర్ లందరూ ముక్తకంఠంతో తీవ్రంగా ఖండించారు. అ ప్రభు ఆశీస్సులతో ఆయన సత్య శీలుడుగా బయటకు వచ్చి రాష్ట్రానికి ముఖ్యమంత్రి అవ్వడం ఖాయమని జ్యోతుల నెహ్రూ అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, జీను మణిబాబు, కొత్త కొండబాబు, పైడిపాల సూరిబాబు, దాపర్తి సీతారామయ్య, వేములకొండ జోగారావు, వెలిశెట్టి శ్రీనివాసరావు, రేఖ బుల్లి రాజు, వెలిశెట్టి బుజ్జి, పాస్టర్ న్ వెలిశెట్టి రాంబాబు, ఎస్ వి ప్రసాద్, కుంచె రామకృష్ణ, సబ్బ డేవిడ్ రాజ్, మోర్తా డేవిడ్ రాజ్, బి రాజు, విజయ్ కుమార్, కే సతీష్ బాబు, ఎం యోబు, మహిమ రాజు, ఎం. అనిల్ కుమార్, వద్దే నాని పాల్, వద్దే క్రిస్టియన్ బాబు, ఏసుబాబు, తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు అక్రమ అరెస్టుకు ఎవరెస్ట్‌పై నిరసన





టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకి నిరసనగా టీడీపీ అభిమానులు, నేతలు ఎవరెస్ట్‌పైకి ఎక్కి తమ అందోళన తెలిపారు. తాడిగడప మున్సిపాలిటీ టీడీపీ అధ్యక్షులు Ln. అనుమోలు ప్రభాకరరావు. 20 మంది సభ్యులతో వెళ్లి పాదయాత్ర 12వ రోజులపాటు పాదయాత్ర హిమాలయ ఎవరెస్ట్ బెస్కేట్ వరకు చేసి తెలుగుదేశం జండాను ఎగరవేశారు. ఈ యాత్రలో టీడీపీ నాయకులు అనుమోలు ప్రభాకరరావు, బొబ్బా గోపాలకృష్ణ, రాఘవ ఎస్టేట్ రవి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.







# కేసులు పెట్టేది, పెట్టించేది కూడా పోలీసులే !

- జగన్ పోలీస్ రాజ్యంలో హక్కులకు కనీస రక్షణ కరవు
- అక్రమ కేసులతో ప్రతిపక్షాల గొంతు నొక్కలేరు : ప్రత్తిపాటి



చిలకలూరిపేట (చైతన్యరథం): అంగళ్లు ఘటనలో రాష్ట్ర పోలీసులు పెట్టిన కేసులు, మోపిన అభియోగాలే వారి ఉద్దేశాల్ని యావత్ దేశానికి తెలియజేశాయని మాజీమంత్రి, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. అక్రమ కేసులతో ప్రతిపక్షాల గొంతు నొక్కలేరని వైసీపీ ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. పోలీసులతో దాడి చేయించి, తిరిగి ఆ పోలీసులకు గాయాలయ్యాయని కేసు పెట్టారని.. కేసులు పెట్టేది పెట్టించేది కూడా పోలీసులే అని మండిపడ్డారు. చివరకు సాక్షులుగా కూడా పోలీసులనే పెడుతు న్నారని.. ఇది మేం అంటున్న మాట కాదని, అంగళ్లు కేసులో రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన బెయిళ్లను రద్దు చేయా లంటూ సుప్రీంకోర్టును ఆశ్రయించిన రాష్ట్ర ప్రభుత్వానికి సర్వోన్నత న్యాయస్థానమే చెప్పిన సంగతి అని వ్యాఖ్యానించారు. ఈ రాష్ట్రంలో పోలీసు రాజ్యం ఏ స్థాయికి చేరిందో చెప్పడానికి ఇది పరాకాష్ట అని అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో ప్రజల హక్కులకు కనీసం రక్షణ కూడా లేదన్నారు. బుధవారం చిలక లూరిపేటలోని క్యాంపు కార్యాలయంలో ప్రత్తిపాటి మీడియాతో మాట్లాడారు. మాచర్ల నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి జూలకంటి బ్రహ్మారెడ్డిపైనా ఇదే రీతిలో కొంతకాలంగా ప్రభుత్వం, పోలీసులు వేధింపులకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేయాలని, ఆ ప్రాంతంలో వారికి రాజకీయంగా ఎదురు లేకుండా చూసుకోవాలని కుట్రలు పన్నుతున్నారని ఆక్షేపించారు. ఎప్పుడో ఆగస్టు 30న గొడవలు జరిగితే ఇప్పుడు బ్రహ్మారెడ్డిపై కేసులు పెట్టడమే వారి ఉద్దేశాన్ని తెలియజేస్తోందన్నారు. అంగళ్లు ఘటనలో కూడా 4 రోజులు తర్వాత ఎఫ్ఐఆర్ నమోదు చేసి తెలుగుదేశం పార్టీ నాయకులపై అక్రమ కేసులు పెట్టారని దుయ్యబట్టారు. టీడీపీ సీనియర్ నాయకుడు, మాజీమంత్రి బండారు సత్యనారాయణమూర్తి అరెస్టు విషయంలో కూడా ఇదే అత్యుత్సాహం ప్రదర్శించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 41ఏ నోటీసు ఇచ్చి వివరణ తీసుకునే అవకాశం ఉన్నా కనీసం నియమ నిబంధనలు మరిచి అర్ధరాత్రి నుంచి హైడ్రామా క్రియేట్ చేశారని అన్నారు. ఆయన వయసు, హోదా, ఆరోగ్యాన్ని కనీసం పట్టించుకోకుండా అత్యంత హేయమైన రీతిలో ప్రవర్తించారని మండిపడ్డారు. ఈ విషయంలో రాష్ట్ర హైకోర్టులో పోలీసులకు తలబొప్పి కట్టడం ఖాయమన్నారు. రాష్ట్ర చరిత్రలోనే కాదు, దేశంలోనే ఇంతగా పోలీసు బలగాలను ఉపయోగిం చడం ఎక్కడా చూడలే దని ఆగ్రహం వ్యక్తం చేశారు. పైగా ఎక్కడైనా ఘర్ష ణలు జరిగితే ఇరువర్గాలపై కేసులు ఉంటాయని.. ఇక్క డ మాత్రం వైసీపీ శ్రేణులు, నాయకులను వదిలి కేవ లం టీడీపీ వారిపైనే కేసులు పెడుతున్నారని మండిపడ్డారు.

## అక్రమ అరెస్టులపై అలుపెరుగని పోరాటం



- రెండోరోజు చేరుకున్న టీఎన్ఎస్ఎఫ్ నేతల ఆమరణ నిరాహారదీక్ష
- సంఘీభావం తెలిపి, బాబుతో మేము సంతకాల సేకరణలో పాల్గొన్న మాజీ మంత్రి దేవినేని ఉమా

విజయవాడ (చైతన్యరథం): టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు అరెస్టుపై ఎన్టీఆర్ జిల్లాలో ప్రజాగ్రహం వెల్లువెత్తుతోంది. చంద్రబాబుకు ఉప కారం చేయడం తప్ప.. అపకారం చేయడం రాదంటూ సామాన్యప్రజలు తమ గొంతుకను వినిపిస్తున్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టుపై నిరసనల ఉద్యమం ఓవైపు హోరెత్తుతుంటే.. మరోవైపు 'బాబుతో మేము' అంటూ సంతకాల సేకరణ కార్యక్రమం జోరుగా సాగుతోంది. కాగా బుధవారం ఆటోనగర్ జిల్లా పార్టీ కార్యాలయంలో టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి పొట్లూరి దర్శిత్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష 2వ రోజుకు చేరుకుంది.

ఈ నిరాహార దీక్షకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబును అక్రమంగా జైలులో పెట్టి సీఎం జగన్ రాక్షస ఆనం దం పొందుతున్నారని మండిపడ్డారు. సీఎం జగన్ తనలాగే చంద్రబాబు కూడా జైలు జీవితం గడపాలన్న దురుద్దేశంతో అక్రమ కేసులు పెట్టారన్నారు. పలు అధికార వ్యవస్థలు సీఎం జగన్‌కు తొత్తులుగా మారాయని ఆరోపించారు. టీడీపీని బలహీన పరచ డానికి నారా లోకేశ్‌పై కూడా అక్రమంగా కేసులు పెట్ట డానికి ప్రయత్నిస్తున్నారని, వారి ఆటలు సాగనవ న్నారు. టీడీపీ సానుభూతి పరుల ఓట్లు తొలగించి ఎలాగైనా మళ్లీ వచ్చే ఎన్నికల్లో గెలవాలని వైసీపీ చూస్తోందని ఆరోపించారు.

# రాష్ట్రంలో అప్రకటిత ఎమర్జెన్సీ

- రావణకాష్టంగా రాష్ట్రం రగిలిపోతుంటే... వై ఆంధ్రా నీడ్స్ జగన్ అనే స్లోగన్ ఇస్తారా?
- విజయవాడలో టీడీపీ నేతలు చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షకు నెట్టెం రఘురామ్ సంఘీభావం




విజయవాడ (చైతన్యరథం): 1975లో దేశంలో ఏర్పడిన ఎమర్జెన్సీ తర్వాత జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన అనంతరం రాష్ట్రంలో అప్రకటిత ఎమర్జెన్సీ నడుస్తోందని, ప్రజల మనసెరిగి పాలన చేయాలి గానీ, దౌర్జన్యం, భయకంపితుల్ని చేస్తూ జరిపే పాలన ఎంతో కాలం మనజాలదని ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షులు, మాజీ మంత్రి నెట్టెం రఘురాం వ్యాఖ్యానించారు. చంద్రబాబును అక్రమ అరెస్టును నిరసస్తూ బుధవారం విజయవాడలో టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్, అధికార ప్రతినిధి పొట్లూరి దర్శిత్ చేపట్టిన అమరణ నిరాహార దీక్షకు నెట్టెం రఘురామ్ తన సంఘీభావాన్ని తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... చంద్రబాబు విజన్ ఫలితంగా ఏపీ, తెలంగాణ, తమిళనాడు, బెంగళూరుతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఎంతో మంది యువత ఉపాధి పొందారని, సాఫ్ట్ వేరు రంగంలో లక్షలాది మంది యువత ఉన్నత స్థానాల్లో ఉన్నారంటే అందుకు కారణం చంద్రబాబు కృషేనని కొనియాడారు. సిల్క్ డెవలప్మెంట్ లో ఎటువంటి స్కామ్ లేనప్పటికి ఆధారాలు లేకుండా చంద్రబాబును జైల్లో ఉంచారని ప్రభుత్వ చర్యను ప్రతి ఒక్కరూ ఖండిస్తున్నారని అన్నారు. వైసీపీ పాలనలో రాష్ట్రం రావణకాష్టంగా రగిలిపోతుంటే... వై ఆంధ్రా నీడ్స్ జగన్ అనే స్లోగన్ తో జనంలోకి వెళ్లాలని అధికార పార్టీ ఆలోచన చేయడం దారుణమన్నారు.

వైసీపీ పాలనలో అభివృద్ధి శూన్యమని, అరాచకం ఫుల్ అని అన్నారు. పోలీసులను అడ్డుపెట్టుకుని ప్రశ్నించిన వారిపై, రోడ్డెక్కి పాదయాత్ర చేసే వారిపై కేసులు నమోదు చేయడం దుర్మార్గమన్నారు. రాష్ట్రంలో వైసీపీ అధికారంలోని వచ్చిన నాటి నుంచి ప్రతిపక్ష పార్టీ నాయకలపై కక్ష సాధింపు చర్యలు, చేపట్టిన సంక్షేమ పథకాల పేర్లు మార్పు... ప్రజావేదిక కూల్చివేత, హత్యలు, దోపిడీలు, అత్యాచారాలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయని అన్నారు. ఒక్కఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ పని అయి పోయిందని వచ్చే ఎన్నికల్లో జనం వైసీపీ తగిన బుద్ధి చెప్పడం ఖాయమని, అక్రమ కేసుల నుంచి చంద్ర బాబు కడిగిన ముత్యంలా బయటకు వస్తారని రఘురా మ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విజయ వాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ మహిళా కమిషన్ చైర్‌పర్సన్ నన్నపనేని రాజకు మారి, మాజీ పోలీస్ హౌసింగ్ బోర్డ్ కార్పొరేషన్ చైర్మన్ నాగుల్ మీరా, గుడివాడ నియోజకవర్గ ఇన్చార్జ్ రావి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా చేపట్టిన రిలే నిరాహార దీక్షా శిబిరంలో మూతులకి నల్ల రిబ్బన్ కట్టుకొని నిరసన తెలిపిన మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు

# వైసీపీ దుష్ట పాలన ఇంకెన్నాళ్లో కొనసాగదు

- సీనియర్ తెలుగుదేశం పార్టీ నేత ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు

గన్నవరం (చైతన్యరథం) : చంద్రబాబు అక్రమ అరెస్టును ఖండిస్తూ గన్నవరం నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఇన్ ఛార్జ్ యార్లగడ్డ వెంకట్రావు అధ్వర్యంలో జరుగుతున్న దీక్ష 22వ రోజు రిలే నిరాహార దీక్షకు టీడీపీ సీనియర్ నేత, ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు సంఘీభావం తెలిపారు. బుధవారం బాపులపాడు మండలం తెలుగుదేశంపార్టీ కమిటీ అధ్వర్యంలో రేమల్లె, కొత్తపల్లి, ఆరుగొలను, తిప్పనగుంట, రంగన్నగూడెం గ్రామాల నుంచి కార్యకర్తలు పెద్ద ఎత్తున దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాట్లా డుతూ.. ఇంతవరకు ఏ రాష్ట్రం లోనూ ఆయా ప్రభుత్వాలు మాజీ ముఖ్యమంత్రుల పై కేసులు పెట్టిన దాఖలాలు లేవన్నారు. ఈ దుష్ట వైసీపీ పాలన ఇంకెన్నాళ్లో కొనసాగదని చంద్రబాబుకు తాత్కాలికంగా కష్టాలు రావొచ్చేమో గానీ... తర్వాత మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. ఆధారాలు లేని కేసులు చంద్రబాబును అక్రమంగా జైల్లో ఉంచారని, ఈ కేసుల నుంచి చంద్రబాబు సులబంగా బయటపడతారని అన్నారు. అభివృద్ధిని, ప్రజాక్షేమాన్ని మరచి ప్రత్యక్ష నేతలపై కేసులు పెట్టడం, అరెస్టులు చేయటం మాత్రమే ఈ ప్రభుత్వానికి తెలుసు అన్నారు. రానున్న ఎన్నికల్లో జగన్ ఓటమి తప్పదని అన్నారు.



## ఈ తుగ్లక్ పాలన మాకొద్దు బాబోయ్ : బండారు సత్యానందరావు




- చంద్రబాబునాయుడి అరెస్టుపై వినూత్న నిరసన

రావులపాలెం (చైతన్యరథం): ఈ తుగ్లక్ పాలన మాకొద్దు బాబోయ్ అంటూ చంద్రబాబు నాయుడి అక్రమ అరెస్టుకు నిరసనగా రావులపాలెం నందు తుగ్లక్ వేషధారణ వున్న వ్యక్తితో కొత్తపేట నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జ్ బండారు సత్యానంద రావు నిరసన తెలియజేశారు. రావులపాలెం పార్టీ కార్యాలయం వద్ద 22వ రోజు క్లస్టర్ - 10 (అల మూరు, కలవచర్ల, పెనికేరు, చింతలూరు, సూర్యా రావుపేట, సంధిపూడి, పెదపళ్ల, పినపళ్ళ, జొన్నా డ) గ్రామాల వారు, క్రిస్టియన్ విభాగం వారి ఆధ్వర్యంలో రిలే నిరాహారదీక్ష చేపట్టారు. రాష్ట్రాన్ని నాశనం చేస్తూ, రాజధానిని ముక్కలు చేసి,అక్రమ అరెస్టులతో తుగ్లక్ పాలన నడుస్తుందని అన్నారు. ఈ పిచ్చి తుగ్లక్ ను రాష్ట్రం నుండి ప్రజలు తన్ని తరిమేయా లని, అలాంటి రోజులు వస్తాయని సత్యానంద రావు ధీమా వ్యక్తం చేసారు. ఈకార్యక్ర మంలో క్లస్టర్ - 10 (ఆలమూరు, కలవచర్ల, పెనికేరు, చింతలూరు, సూర్యారావుపేట, సంధి పూడి, పెదపళ్ల, పినపళ్ళ,జొన్నాడ) గ్రామాల వారి తో పాటు రాష్ట్ర కార్యదర్శి, కొత్తపేట నియోజకవర్గ పరిశీలకులు వాసిరెడ్డి రాంబాబు పాల్గొన్నారు.

# కురుబలపై అణచివేత ధోరణి

- చంద్రబాబు అరెస్టుకు నిరసనగా కనగానపల్లిలో భారీ ప్రదర్శన
- అడుగడుగునా అడ్డంకులు సృష్టించిన పోలీసులు
- కురుబలు ఏం తప్పు చేశారో చెప్పాలన్న పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్, బి.కె.పార్థసారథి



అనంతపురం (చైతన్యరథం): జిల్లాలో శాంతికాముకులుగా గుర్తింపు పొందిన కురుబలపై ప్రభుత్వం పోలీసుల ద్వారా అణచివేసే దోరణి కనిపించింది. టీడీపీ అధినేత చంద్రబాబు అరెస్టుకు నిరసనగా బుధవారం కనగానపల్లిలో వందలాది మంది కురుబలు ప్రదర్శన నిర్వహించారు. అయితే ఈ నిరసన కార్యక్రమానికి మొదటి నుంచి పోలీసులు అడ్డంకులు సృష్టించారు. ఈ ప్రదర్శనకు అనుమతి లేదని.. ఎవరైనా పాల్గొంటే కేసులు పెడతామని పోలీసులు హెచ్చరిస్తూ వచ్చారు. వీటన్నింటినీ లెక్కచే యకుండా కురుబలు భారీగా తరలివచ్చారు. గ్రామీణ ప్రాంతాల నుంచి కూడా రావడంతో కనగానపల్లి జనసంద్రంగా మారింది. ముందుగా కురబలంతా ఏ కార్యక్రమం చేపట్టినా తమ కులదైవంగా చెప్పుకునే పెదయ్య స్వామి వద్దకు వెళ్లేందుకు బయలుదేరుతారు. అక్కడ కొబ్బరికాయ కొట్టిన తర్వాత ర్యాలీ నిర్వహించాలని భావించారు. కానీ పోలీసులు వారిని అక్కడికి వెళ్లకుండా అడ్డుకోవడంతో తీవ్ర వాగ్వాదం జరిగింది. తమ కులదైవం వద్దకు వెళ్లేందుకు కూడా అడ్డంకులు సృష్టిస్తారా అంటూ పోలీసులతో వాగ్వా దానికి దిగారు. భారీ సంఖ్యలో కురుబలు తరలిరా వడంతో పోలీసులు చివరికి వారిని అనుమతించగా భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పరిటాల సునీత, టిడిపి జిల్లా అధ్యక్షుడు పార్థసారథి, ధర్మవరం నియోజకవర్గ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ పాల్గొన్నారు. చంద్రబాబు అరెస్టును కురుబలు ముకుమ్మడిగా ఖండించారు. ఏ తప్పు చేయని చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేశారని వారు మండిపడ్డారు. టిడిపి అధికారంలో ఉన్నప్పుడు కురు బల కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టారని వారు గుర్తు చేసుకున్నారు. ఆయన జైలు నుంచి బయటకు వచ్చేవరకు తాము తెలుగుదేశం పార్టీకి అండగా ఉంటామని కురుబలు స్పష్టం చేశారు..

**పోలీసుల ద్వారా అడ్డంకులు సృష్టిస్తున్నది ఎవరు? : మాజీ మంత్రి పరిటాల సునీత**

చంద్రబాబు అరెస్టుకు నిరసనగా అన్ని వర్గాల వారు స్పందిస్తున్నారని..అలాగే కురుబలు కూడా పెద్ద ఎత్తున తరలివచ్చి సంఘీభావం తెలపాలని భావించారని.. కానీ దీనిని అడ్డుకునేందుకు పై స్థాయి నుంచి ఒత్తిళ్లు వచ్చాయని మాజీ మంత్రి పరిటాల సునీత ఆరోపించారు. నిన్నటి నుంచి కురుబలు ఈ ర్యాలీలో పాల్గొనకుండా అనేక అడ్డంకులు సృష్టించారని ఆమె ఆరోపించారు. తాము పోలీసులపై ఎలాంటి ఆరోప ణలు చేయడం లేదని వారిని వెనక ఉండి నడిపిస్తున్న వారి గురించి మాట్లాడుతున్నామని సునీత స్పష్టం చేశారు. గతంలో కురుబల ఓట్లతో అధికారం లోకి వచ్చిన మీరు ఇప్పుడు వారిని అణచివేస్తారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులు కూడా ఎవరో చెప్పినట్టు నడుచుకోవడం సరైన చర్య కాదన్నారు. శాంతియుతంగా నిరసనలు తెలియజేస్తే మీకున్న అభ్యంతరం ఏంటని ఆమె ప్రశ్నించారు. మీరు ఎన్ని ఇబ్బందులు కలిగించిన వారు వెనక్కు తగ్గలేదని ర్యాలీలో పాల్గొని చంద్ర బాబుకు సంఘీభావం తెలిపారని సునీత అన్నారు. పోలీసులు కూడా ఈ సంఘటనలో ఏం జరిగిందన్నది ఒకసారి ఆలోచించుకోవాలన్నారు. చంద్రబాబుపై అక్రమంగా కేసులు పెట్టడమే కాకుండా వారికి మద్దతుగా నిలుస్తున్న వారిని కూడా అరెస్టులు చేయడం ఏంటని ప్రశ్నించారు. ఇప్పటికే తనపై కూడా చాలా కేసులు పెట్టారని ఇలాంటి వాటికి తాము భయపడేది లేదని స్పష్టం చేశారు..

**కులదైవం వద్దకు వెళ్లేందుకు కూడా అడ్డంకులా?: పరిటాల శ్రీరామ్ ఆగ్రహం**

కనుగానపల్లి మండలంలో కురుబలు పెదయ్య స్వామిని తమ ఆరాధ్య దైవంగా భావిస్తారని అలాంటి దైవానికి పూజలు చేసేందుకు వెళ్తే పోలీసులు అడ్డుకోవడం ఏంటని పరిటాల శ్రీరామ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులు ఎందుకిలా శాంతియుత నిరసనలపై కూడా ఉక్కు పాదం మోపుతున్నారని ప్రశ్నించారు. రాజకీయ ఒత్తిళ్లతోనే ఇలా పోలీసులు వ్యవహరిస్తున్నారని కురుబల మనోభావాలు దెబ్బతీస్తు న్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కురుబలంతా ఏకమైతే తమ ఉనికికే ప్రమాదం వస్తుందన్న అందోళనతోనే ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని శ్రీరామ్ అభిప్రాయపడ్డారు. తెలుగుదేశం పార్టీ పుట్టినప్పటినుంచి కురుబలకు అండగా ఉందని అలాగే వారు కూడా టిడిపికి మద్దతిస్తూ నిలుస్తున్నారని అన్నారు. ఈరోజు వీరంతా ఐక్యమైతే తమకు ప్రమాదం అన్న భావనతోనే ఈ ర్యాలీలను అడ్డుకుంటు న్నారని శ్రీరామ్ అన్నారు. చంద్రబాబు అరెస్టుకు నిరసనగా అన్ని వర్గాలు రోడ్డుపైకి వస్తున్నాయని ఇప్పుడు కురుబలు కూడా ఏకమై అండగా నిలబడటం సంతోషం అన్నారు. ఈ అణిచివేత దోరణులపై రానున్న రోజుల్లో కచ్చితంగా వారు బుద్ధి చెబుతారని శ్రీరామ్ హెచ్చరించారు.

**కురుబలు శాంతికాముకులు.. అలాంటి వారిపై మీ దౌర్జన్యాలు ఏంటి? : జిల్లా అధ్యక్షుడు పార్థసారథి**

రాష్ట్రంలో కురుబలు ఎక్కడున్నా అక్కడ ప్రశాంత వాతా వరణము ఉంటుందని.. వారు ఎంతో శాంతి కాము కులని శ్రీ సత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షుడు పార్థ సారథి అన్నారు. అలాంటివారు ఇవాళ రోడ్డుపైకి వస్తు న్నారంటే కచ్చితంగా చంద్రబాబుని అక్రమ అరెస్టు చేశారని భావిస్తున్నట్లు అభిప్రాయపడ్డారు. వారు శాంతియుతంగా ర్యాలీ చేస్తుంటే పోలీసులకు వచ్చిన అభ్యంతరం ఏంటని ప్రశ్నించారు. ఎవరో చెప్పినట్టు వింటూ ఇలా బీసీలపై అణిచివేత ధోరణి ప్రదర్శిస్తే.. రానున్న రోజుల్లో మూలం చెల్లించుకుంటారని ఆయన హెచ్చరించారు. తెలుగుదేశం పార్టీని దెబ్బ తీయాలని చూసే వారంతా ఇప్పటికే కాలగర్భంలో కలిసిపోయా రని త్వరలోనే చంద్రబాబు బయటకు వస్తారని కచ్చితంగా టీడీపీ మరోసారి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు....

## చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటికొస్తారు

- జగన్ రెడ్డి కుట్రలు, కుతంత్రాలను నమ్ముకున్నాడు
- న్యాయం, ధర్మం ముందు జగన్ రెడ్డి కుయుక్తులు సాగవు
- కేశినేని చిన్ని కార్యాలయంలో బ్రాహ్మణ సాధికార సమితి ప్రత్యేక పూజలు





**విజయవాడ (చైతన్యరథం) :** తండ్రి అధికారాన్ని వాడుకుని వేల కోట్ల ప్రజాధనం దోచుకున్న జగన్ రెడ్డి 16 నెలలు చిప్పకూడు తిన్నాడు. తన లాగే అందరూ జైలు జీవితం గడపాలి అనే కుట్రతోనే చంద్రబాబు నాయుడిని అక్రమ కేసులో అరెస్టు చేశారంటూ తెలుగుదేశం పార్టీ బ్రాహ్మణ సాధికార సమితి నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు నాయుడు ఆయురా రోగ్యాలతో బయటకు రావాలని కోరుతూ విజయవాడలోని కేశినేని చిన్ని కార్యాలయంలో టీడీపీ బ్రాహ్మణ సాధికార సమితి అధ్యక్షులు బుచ్చి రాంప్రసాద్ అధ్వర్యంలో 70 మంది మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. 108 సార్లు విష్ణు సహస్ర నామం, 108 సార్లు లలితా సహస్ర నామం, 1000 సార్లు హనుమాన్ చాలీసా పఠించారు. కుట్రలు కుతంత్రాలను నమ్ముకున్న జగన్ రెడ్డికి ప్రజాక్షేత్రంలో త్వరలోనే చీత్కారం తప్పదని, న్యాయం ధర్మాన్ని నమ్ముకున్న చంద్రబాబు త్వరలోనే ఆయురారోగ్యాలతో బయటకు రావడం, ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడం తథ్యమని పేర్కొన్నారు. కార్యక్రమంలో పొలిట్ బ్యూరో సభ్యులు బొండా ఉమామహేశ్వరరావు, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వం రావు, శాసనమండలి సభ్యులు పర్చూరు అశోక్ బాబు, తెలుగు మహిళ జిల్లా అధ్యక్షురాలు చెన్నుపాటి ఉషారాణి, బ్రాహ్మణ సాధికార సమితి సభ్యులు సూర్యనారాణ, గార్లపాటి విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కురుపాంలో చంద్రబాబు మద్దతుగా రిలే నిరాహార దీక్షలు



**కురుపాం (చైతన్యరథం):** నియోజకవర్గం గరుగుబిల్లి మండలం ఖడ్గవలస జంక్షన్లో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్కు నిరసనగా రిలే నిరాహార దీక్షలు మాజీ మంత్రి శత్రుచర్ల విజయరామరాజు, కురుపాంనియోజకవర్గం ఇన్చార్జి జగదీశ్వరి అధ్వర్యంలో పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొని విజయవంతం చేసినారు. ఈ కార్యక్రమంలో గరుగుబిల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు అక్కేన మధుసూదన్ రావు. ఎం పురుషోత్తమ నాయుడు. ఎం. తవిటి నాయుడు. అంబటి రాంబాబు. ఎం. బి. విజయ అంకుశం. మండల కన్వీనర్లు శేఖర్ పాత్రుడు. సుదర్శన్ రావు. నాయకులు నంగిరెడ్డి మధుసూదన్ రావు. నాయకులుబొంగు సురేష్. పి వెంకట నాయుడు, కోల రంజిత్. ఎం సింహాచలం. యామల శ్రీనివాసరావు నాయకులు పెద్దఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

## సైకో పోవాలి - సైకిల్ రావాలి : అయితాబత్తుల

- 22వ రోజు రిలే నిరాహారదీక్షలో పాల్గొన్న టీడీపీ నాయకులు
- స్కిల్ డెవలప్మెంట్ స్కాంలో ఎటువంటి అవినీతి జరగలేదు
- తప్పుడు కేసులతో చంద్రబాబును 26 రోజులుగా జైల్లో పెట్టారు




అమలాపురం (చైతన్యరథం) : అసెంబ్లీ నియోజకవర్గంలో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ పై అమలాపురం పట్టణంలో షాదీఖానా వద్ద జరిగిన 'మేము సైతం బాబు కోసం' రిలే నిరాహార దీక్షలులో భాగంగా 22 వ రోజు అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు అధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు. అనంతరం సైకో ప్రభుత్వం పోవాలి- సైకిల్ ప్రభుత్వం రావాలని, చంద్రబాబు నాయుడుపై పెట్టిన అక్రమ కేసులు కొట్టివేయాలని, చంద్రబాబునాయుడు ఏ తప్పు చేయలేదు కాబట్టే ఇంతవరకు బెయిల్ కోరలేదని, నిజాయితీగా తనపై పెట్టిన కేసులు కొట్టివేయాలని కోరడం జరిగిందని, స్కిల్ డెవలప్మెంట్ స్కాంలో ఎటువంటి అవినీతి జరగలేదని తెలిపారు. అయినా సరే జగన్ ప్రభుత్వం అక్రమ కేసు పెట్టి 26 రోజులుగా జైలులో పెట్టారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడ సోంబాబు, టౌన్ అధ్యక్షులు తిక్కిరెడ్డి నేతాజీ, మండలం అధ్యక్షులు మల్లుల పోలయ్య, దెందుకూరి సత్తిబాబు రాజు, అరిగేలా నాన్నజీ,జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు పెచెట్టి విజయలక్ష్మి, జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు మట్టా మహాలక్ష్మి ప్రభాకర్,రాష్ట్ర వాణిజ్య విభాగం అధికార ప్రతినిధి కర్రీ రామస్వామి,రాష్ట్ర ఎస్సి సెల్ నాయకులు బత్తుల సాయి,మాకిరెడ్డి పూర్ణిమ,బడుగు సత్యనారాయణ,పెద్దిరెడ్డి రాము,వేగిరాజు వెంకటరాజు, బొర్రా ఈశ్వరావు,మంద గెద్దయ్య, భాస్కర్లా రామకృష్ణ, కుసుమ సూర్యామోహనరావు, ఎంపీటీసీ ముత్తాబతుల రాంబాబు,కైరం రాము,గెల్లా మీనా కుమారీ,మాండలిక సుబ్రమణ్యం శర్మ, కదలి వెంకటేశ్వరావు, అధికార బాబ్జి, ఊతకోట నాగేశ్వరావు,కాట్రు కృష్ణ, కాట్రు శ్రీను బాబు, గంపల దుర్గ ప్రసాద్,కారటం భాస్కరరావు,నంద్యాల దొరబాబు, రాయపురెడ్డి సూరిబాబు, గెద్దాడ సత్యవతి, ఉసాకోను సాంబా మూర్తి,పోతుల నాగరాజు, పశ్చిమాల ఏడుకొండలు,కొల్లు విష్ణుమూర్తి . నడింపల్లి చంటి, పంపిరెడ్డి కాశీ విశ్వేశ్వరరావు, నార్ని కుమారస్వామి, సుంకర వెంకటేశ్వరరావు, చీకట్ల యేసు, బుడితి రాజు,కొప్పిశెట్టి రామకృష్ణారావు, కుడిపూడి గంగాధర్, ముత్తబత్తుల రమణ, దంగేటి వెంకటేశ్వరావు నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## యువత ఆమరణ దీక్ష చేస్తూన్నారంటే ..

# ప్రభుత్వంపై నమ్మకం లేకపోవడమే!

- రాష్ట్రంలోని యువత స్వచ్ఛందంగా బయటకు రావాలి
- టీఎన్ఎస్ఎఫ్ నాయకుల ఆమరణ దీక్షలో పాల్గొన్న టీడీపీ రాష్ట్ర నాయకులు







**విజయవాడ (చైతన్యరథం):** రాష్ట్రంలోని యువత ప్రభుత్వ విధానాలకు నిరసనగా ఆమరణ దీక్షకు దిగడం అంటే ప్రభుత్వంపై నమ్మకం కోల్పోయినట్లేనని శాసనమండలి మాజీ ఛైర్మన్ ఎం.ఏ. షరీఫ్ అన్నారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ కు నిరసనగా టీఎన్ఎస్ఎఫ్ నాయకులు శ్రీనివాస్, దర్శిత్‌ల అమరణ నిరాహారదీక్షను రెండో రోజు అయిన బుధవారం టీడీపీ నాయకులు సందర్శించారు. ఈ కార్యక్రమానికి శాసనసభ్యులు గద్దె రామమోహన్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎం.ఏ.షరీఫ్ మాట్లాడుతూ.. ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు నిరసనగా యువత అమరణ దీక్ష చేయడం అంటే ప్రభుత్వంపై యువతకు నమ్మకం కోల్పోవడానికి నిదర్శనమని అన్నారు.

చంద్రబాబు నాయుడు దూరదృష్టితోనే ఐటీ రంగాన్ని ప్రోత్సహించి, అభివృద్ధి చేశారన్నారు. రాష్ట్రంలో ఉన్న 30 ఇంజనీరింగ్ కళాశాలలను చంద్రబాబునాయుడు హాయంలో 350 కళాశాలను నెలకొల్పేలా చేశార న్నారు. గత నాలుగున్నర సంవత్సరాలుగా యువత భవిష్యత్ నాశనం అయ్యింద న్నారు. గంజాయి, మద్యా నికి రాష్ట్రంలోని యువత భానిసలుగా మారుతున్నారన్నారు. చంద్రబాబు నాయుడే రాష్ట్రానికి భవిష్యత్తు అనే విషయాన్ని రాష్ట్రం లోని యువత గుర్తించారన్నారు. బ్రిటీష్ వారి పాలనలో నిరంకుశత్వాన్ని విన్నామని, జగన్ హయాంలో అంతకంటే నిరంకుశత్వాన్ని చూస్తున్నామని అన్నారు. రాష్ట్రంలోని యువత కూడా బయటకు వచ్చి చంద్రబాబు నాయుడికి మద్దతు తెలపాలన్నారు.

తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు బొండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ.. మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు అరెస్ట్‌కు నిరసన గా వివిధ రూపాల్లో ఇంటింటికి వెళ్ళి ప్రచారం చేయా లన్నారు. ఇంటెలిజెన్స్ వ్యవస్థను ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి తన కక్ష తీర్చుకోడానికి ఉపయోగించు కున్నారని అన్నారు. టీడీపీ నిరసనను కూడా బహిర్గ తం చేసే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించడం లేదన్నా రు. ప్రభుత్వ వ్యవస్థలను తన సొంత సైన్యం మాదిరిగా వైఎస్ జగన్మోహనరెడ్డి ఉపయో గించుకుంటున్నారని చెప్పారు. చంద్రబాబు నాయుడి దాక్రమ అరెస్ట్ విషయాన్ని కరపత్రాలు, గ్రూప్ డిస్కషన్స్, మీటింగ్‌లు వివిధ రూపాల్లో ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు.

తెదేపా అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ మాట్లాడుతూ.. చంద్రబాబునాయుడు వల్ల రాష్ట్రంలోని మహిళలు, యువత ఎక్కువ సంక్షే మాన్ని పొందారన్నారు. ఇప్పుడు ఆయన అరెస్టుకు వ్యతిరేకంగా మహిళలు, యువతే స్పందిస్తు న్నారన్నా రు. విధ్వంసం, అరాచకాలు చేసిన వారే జగన్మోహ న్రెడ్డికి ఇష్టమైన వ్యక్తులని అన్నారు. ఆయన క్యాబినెట్లోని మంత్రులను చూస్తే ఈ విషయం స్పష్టం అవుతుందన్నారు. అతి తక్కువ కాలంలో రాష్ట్రంలో 40 స్కిల్ సెంటర్లను ఏర్పాటు చేసి 2 లక్షల మంది యువతకు శిక్షణ ఇచ్చారన్నారు.

జగన్ మోహనరెడ్డి ప్రభుత్వం అవినీతిలో కూరుకుపోయిందన్నారు. తెదేపా రాష్ట్ర కార్యదర్శి నాగుల్ మీరా మాట్లాడుతూ చంద్రబాబు నాయుడును అక్రమ అరెస్ట్ చేసినందుకు నిరసనగా మహిళలు, యువత స్వచ్ఛందంగా బయటకు వచ్చారని, చంద్ర బాబు నాయుడిని ఎందుకు అరెస్ట్ చేశానా అని జగన్మోహన్ రెడ్డి ఇంటిలో తల పట్టుకుని కూర్చున్నాడన్నారు. చంద్రబాబు నాయుడిని అరెస్ట్ చేసి జగన్మోహన్ రెడ్డి చాలా పెద్ద తప్పు చేశాడని అన్నారు. ఎన్టీఆర్ జిల్లా తెదేపా అధ్యక్షులు నెట్టెం రఘురామ్ మాట్లాడుతూ జగన్మోహన్రెడ్డి పాలనలో ఏ వర్గం సంతోషంగా లేదన్నారు. రాష్ట్రం మొత్తం ఓపెన్ జైలు మాదిరిగా జగన్ పాలన తయారైందన్నారు. ఇంటిలో నుంచి బయటకు రావడానికి వీలు లేదంటూ పోలీసులు ఆంక్షలు పెడుతున్నారన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి అనేది ఎక్కడా కనబడటం లేదని అంతా విధ్వంసం కనబడుతుందన్నారు. అభివృద్ధికి టీడీపీ పర్యాయపదంగా ఉంటే వైఎస్సార్‌సీపీ విధ్వంసానికి మారు పేరుగా మారిందన్నారు. 45 సంవత్సరాలుగా ఏవిధమైన మచ్చ లేని వ్యక్తి చంద్రబాబునాయుడు అన్నారు. రాష్ట్రాన్ని విధ్వంసం చేస్తున్న జగన్ను మళ్ళీ ముఖ్యమంత్రిని చేస్తే రాష్ట్రంలోని యువత పరిస్థితి దారుణంగా ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరం ఒక సంకల్పంతో ముందుకు వెళ్ళాలన్నారు. ఎన్నికల్లో ఓటర్లు అందరినీ చైతన్య పరిచి చంద్రబాబునాయుడికి మద్దతుగా ఉండేలా చేయాలన్నారు. రాష్ట్రంలో సంపద వృద్ధి అయ్యింది చంద్రబాబునాయుడు పాలనలోనేనని అన్నారు. చంద్రబాబునాయుడికి మద్దతుగా ఆమరణ దీక్ష చేపట్టిన యువకులను అభినందించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న శ్రీనివాస్, దర్శిత్ లకు సంఘీభావం తెలియజేశారు. వారిలో తూర్పు నియోజకవర్గ పరిశీలకులు సుఖవాసి శ్రీనివాస్, నన్నపనేని రాజకుమారి, రావి వెంకటేశ్వరరావు, బోడే ప్రసాద్, ఎస్.ఫిరోజ్, కొట్టేటి హనుమంతరావు, జాస్తి సాంబశివరావు, దేవినేని అవర్ణ, ముమ్మనేని ప్రసాద్, గుమ్మడి గురుప్రసాద్, గొల్లపూడి నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

---

## రాష్ట్రంలో మానవ హక్కులకు చోటెక్కడ?

- యథేచ్ఛగా రాష్ట్రంలో మానవ హక్కుల ఉల్లంఘన
- టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి శిష్టా లోహిత్



**అమరావతి (చైతన్యరథం):** ఆంధ్రప్రదేశ్‌లో ప్రజా స్వామ్యాన్ని ప్రమాదం లోకి నెట్టి రాజ్యాంగ విలువలను అప హాస్యం పాలుచేస్తూ రాజ్య హింసకు పాల్పడుతున్నారు. బ్రిటీష్ వారి పాలనలో కూడా లేని నిర్బంధ కాండ కొనసాగుతుంది. ఆంధ్రప్రదేశ్‌కు కీర్తి, ప్రతిష్టలు తీసుకు రాలేకపోయినా అరాచకం, అణచివేతల్లో రాష్ట్రానికి ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు లభించింది. పత్రికా స్వేచ్ఛకు ఆంక్షలు విధిస్తున్నారు. అన్యాయంగా అరెస్టులు చేస్తున్నారు. భావప్రకటనా స్వేచ్ఛ, పత్రికా స్వేచ్ఛ, మానవ హక్కులు ఉల్లంఘిస్తూ అతి క్రూరమైన చట్టాలతో హింసిస్తున్నారు. ప్రజలపై అనేక రూపాల్లో అధికార పక్ష నాయకులు, పోలీసులు భౌతిక దాడులకు పాల్పడుతున్నారు. ప్రభుత్వాన్ని ఎవరు ప్రశ్నించినా వారిని నేరస్థులుగా పరిగణించి వారిపై దేశద్రోహం లాంటి నేరాలు మోపుతూ వేధిస్తున్నారు.

ఫ్యాక్షన్ పడగనీడలో భావ ప్రకటనా స్వేచ్ఛకు ఇనుపసంకెళ్లు వేసి ఖాకీల క్రౌర్యం రాజ్యమేలుతోంది . ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడికి ప్రభుత్వం విధానాలపై ప్రశ్నించే, నిరసన తెలిపే హక్కు ఉంటుంది. ప్రజల పక్షాన పోరాడుతున్న ప్రతిపక్షాలను, కొన్ని టీవీ ఛానళ్లను, పత్రికలను వేధించడం జగన్ ప్రభుత్వానికి ఒక వికృత క్రీడగా మారింది. రాష్ట్రంలో 14 ఏళ్లపాటు ముఖ్య మంత్రిగా చేసి, 13 ఏళ్ళు ప్రతిపక్ష నాయకుడుగా వున్న చంద్రబాబును వేదిస్తున్నారు. నారా లోకేష్ యువగళం పాదయాత్రకు సైతం అనేక అడ్డంకులు సృష్టిస్తున్నారు.

---

## మంగళగిరిలో 21 రోజులుగా కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు

- 21వ రోజు నియోజకవర్గ ఐటీడీపీ, మంగళగిరి పట్టణ 27 వార్డు తెలుగు మహిళల అధ్వర్యంలో రిలే నిరహారదీక్షలు
- సంఘీభావం తెలిపిన చినకాకాని తెలుగు మహిళలు, పలువురు ముస్లీం సోదరులు



**మంగళగిరి (చైతన్యరథం):** మంగళగిరి నియోజకవర్గంలో టీడీపీ నాయకులు చేపట్టిన రిలే నిరహారదీక్షలు 21వ రోజుకు చేరుకున్నాయి. "బాబుతో -నేను" పేరుతో నియోజకవర్గ ఐటీడీపీ, మంగళగిరి పట్టణ 27వ వార్డు తెలుగు మహిళల అధ్వర్యంలో బుధవారం దీక్షలు చేపట్టారు. నియోజక వర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య, రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి, మంగళగిరి పట్టణ అధ్యక్షులు దామర్ల రాజు, మంగళగిరి రూరల్ మండల అధ్యక్షులు తోట పార్థసారథి దీక్షను ప్రారంభించారు. గుంటూరు పార్లమెంట్ ఐటీడీపీ ప్రధాన కార్యదర్శి జెట్టి రేణుక, పలువురు ముస్లీం సోదరులు, చినకాకాని నుంచి పెద్ద ఎత్తున మహిళలు దీక్ష శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. సాయంత్రం రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు. రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం తప్పుడు కేసులు బనాయించి, అసత్య ప్రచారాలు చేస్తోందన్నారు. దేశం గర్వించ దగ్గ నేత చంద్రబాబు నాయుడును జైలులో పెట్టాలన్న కక్షతప్ప ఆయన అరెస్ట్‌కు ఎలాంటి ఆధారాలు, కారణాలు లేవన్నారు. రూ. లక్ష కోట్ల అవినీతితో ఉమ్మడి రాష్ట్రాన్ని దోచి 16నెలలు జైలులో ఉన్న వ్యక్తి వైఎస్ జగన్ అన్నారు. అరాచక విధానాలు, అవినీతి బురదలో నిండా మునిగిన జగన్ ఆ బురదను అందరికీ అంటిం చేందుకు చేసిన కుట్రలో భాగమే ఈ స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్ అన్నారు. నియోజకవర్గ ఐటీడీపీ కోఆర్డినేటర్లు, మంగళగిరి పట్టణ 27వ వార్డు తెలుగు మహిళలు మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తున్న వేళ చంద్రబాబు నాయుడును అరెస్ట్‌చేసి జైలులో పెట్టడం జగన్ నియంతృత్వ పోకడలకు నిదర్శనమన్నారు. అధికార పార్టీ ఏర్పడినప్పటి నుంచి టీడీపీ హయాంలో నిర్మించిన ప్రజావేదిక కూల్చడం మొదలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అరెస్ట్ వరకు జగన్ వ్యక్తిగత కక్షసాధింపే ఉందని ఆరోపించారు. చంద్రబాబును వెంటనే విడుల చేయాలన్నారు. లేనిపక్షంలో రాబోయే ఎన్నికల్లో ప్రజలు జగన్ ప్రభుత్వాన్ని కూల్చడానికి సిద్ధంగా ఉన్నారన్నారు.

---

## రాష్ట్రంలో రాక్షస పాలన

- మాజీ మంత్రి భూమా అఖిలప్రియ మండిపాటు



**ఆళ్లగడ్డ (చైతన్యరథం):** రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతుందని మాజీ మంత్రి భూమా అఖిల ప్రియ మండిపడ్డారు. బాబుకి తోడుగా మేము సైతం అంటూ చేపట్టిన రిలే నిరాహార దీక్షలో ఆమె పాల్గొన్నారు. బుధవారం దీక్షలో కూర్చున్న మాజీ మంత్రి భూమా అఖిలప్రియ మాట్లాడుతూ... జాతీయ టీడీపీ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అక్రమంగా అరెస్టు చేసి వైసీపీ నాయకులు సంతోషపడుతున్నారని రాజన్న రాజ్యం వస్తుందని చెప్పి రాక్షస పాలన సాగిస్తున్నారని అన్నారు. ప్రతి జిల్లాలో ప్రజల నుంచి వైసీపీపై వ్యతిరేకత మొదలైందని, మళ్లీ వైసీపీ అధికారంలోకి వస్తే అన్నిటిని నమ్మేస్తారని ప్రజలు అనుకుంటున్నారని, వైసీపీ అదేకారంలోకి వచ్చిన తర్వాత ప్రతిపక్ష నాయకులను అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేస్తూ వేధిస్తున్నారన్నారు. దేశ విదేశాల్లో ఉన్నవారు బాబుకు మద్దతుగా నిలుస్తున్నారని, ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసినా కడిగిన ముత్యంలా చంద్రబాబు నాయుడు తిరిగి వస్తారని మాజీ మంత్రి భూమా అఖిలప్రియ అన్నారు. దీక్షలో రుద్రవరం మండల టీడీపీ నాయకులు ఆలమూరు నారాయణ ,ముకుందాపురం సంజీరాయుడు ముద్దనూరు రామసుబ్బారెడ్డి ఆలమూరు భాష రాజారావు శేఖర్ ఆలమూరు శ్రీనివాసులు ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 3.30 లక్షల కోట్ల దోచుకున్న

# జగన్ జైలుకు వెళ్లడం ఖాయం

- అంతిమ విజయం న్యాయం, ధర్మానిదే..
- అరాచక వైసీపీ పాలనపై ఇంటింటి ప్రచారం..
- బ్రహ్మారెడ్డిపై హత్యాయత్నం కేసు దుర్మార్గం
- పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు



వినుకొండ (చైతన్యరథం) : అంతిమ విజయం న్యాయం, ధర్మానుదేనని చంద్రబాబునాయుడు కడిగిన ముత్యంలా త్వరలో జైలు నుండి బయటకు వచ్చి ప్రజాదరణతో సీఎం కావడం ఖాయమని పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా వినుకొండ టీడీపీ ఆధ్వర్యంలో గత 21 రోజులుగా చేపట్టిన రిలే నిరాహార దీక్షలు బుధవారంతో ముగిశాయి. ఈ సందర్భంగా జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ... రాష్ట్రంలో కొనసాగుతున్న ప్రజా వ్యతిరేక వైసీపీ పాలనను ఇంటింటికీ తీసుకువెళ్లి ప్రజాక్షేత్రంలో పోరాడేందుకు టీడీపీ సిద్ధమైందని తెలిపారు. 21 రోజులుగా చేపట్టిన రిలే దీక్షలు విరమించి గ్రామ గ్రామాన, వాడవాడలో ఇంటింటికి వెళ్లి అరాచక వైసీపీ పాలనను, చంద్రబాబునాయుడుపై తప్పుడు కేసులు అక్రమ అరెస్టులు, దుర్మార్గపు ప్రభుత్వ విధానాలను ప్రజలకు వివరిస్తూ ప్రజాక్షేత్రంలో సైకో సీఎం జగన్‌రెడ్డి ప్రభుత్వాన్ని తుది ముట్టించేంత వరకు కార్యకర్తలు ప్రచారం చేపడతారని తెలిపారు. 3.30 లక్షల కోట్ల ప్రజాధనాన్ని దోచుకున్న సైకో జగన్ రెడ్డి జైలుకు వెళ్లడం ఖాయమని వివరించారు. మాచర్లలో దుర్మార్గపు పాలన సాగుతుందని, తిరుపతి వెంకటేశ్వరస్వామి దర్శనానికి వెళ్లిన టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డిపై పోలీసులు హత్యాయత్నం కేసు బనాయించడం దుర్మార్గమన్నారు. గొట్టిపాళ్ల గ్రామంలో బీసీ సామాజిక వర్గానికి చెందిన టీడీపీ కార్యకర్తలపై వైసీపీ గుండాలు హత్యాయత్నం చేసి గాయపరిస్తే చర్యలు తీసుకోవాల్సిన పోలీసులు గాయాలపాలైన టీడీపీ వర్గీలపై హత్యాయత్నం కేసులు బుక్ చేయటం చట్టవిరుద్ధమన్నారు. పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అరాచకాలకు అంతులేకుండా పోతుందని, అక్రమాలకు దౌర్జన్యాలకు దుర్మార్గాలకు పోలీసులు కొమ్ముకాస్తున్నారని విమర్శించారు. లా అండ్ ఆర్డర్ కాపాడాల్సిన ఐపీఎస్ అధికారి పల్నాడు జిల్లా ఎస్పీ పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి ఊడిగచం చేస్తున్నారని అన్నారు. పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అరాచకానికి గొట్టిపాళ్ల గ్రామంలో 40 కుటుంబాలు పొలాలు వదులుకొని ఊరు వదిలి వెళ్లే పరిస్థితి నెలకొందని ఇంతటి దుర్మార్గం జరుగుతుంటే రాష్ట్ర డిజిపి ఏమి చేస్తున్నాడని ఆయన ప్రశ్నించారు. గొట్టిపాళ్ల గ్రామంలో జరిగిన సంఘటనపై పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించి టీడీపీ వర్గీలపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. మాజీ మంత్రి బండారు సత్యనారాయణ ఉన్న వాస్తవాలను మాట్లాడితే పోలీసులు అక్రమ కేసులు పెట్టడాన్ని ఆయన తప్పు పట్టారు. వైసీపీ ఎమ్మెల్యేలు మంత్రులు వ్యవహరించిన బూతుల పురాణాలపై ఎన్ని వేలసార్లు కేసులు పెట్టాలో చెప్పాలని ఆయన ప్రశ్నించారు. రాజ్యాంగ హక్కులకు తూట్లు పొడుస్తూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి కొనసాగిస్తున్న రాక్షస పాలన పట్ల ప్రజలు విసిగిపోయి అరాచక వైసిపి పాలనకు త్వరలో చరమగీతం పాడేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ పరిశీలకులు మానుకొండ శివప్రసాద్,ఈపూరు మండల పార్టీ అధ్యక్షులు తిరుమల శెట్టి బాలయ్య ,గన్నమనేని వెంకయ్య,రాపర్ల జగ్గారావు,నియోజక తెలుగు యువత అధ్యక్షులు బొడిపుడి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

---

### సత్తెనపల్లిలో 22వ రోజు

## "బాబుకు తోడుగా" రిలే నిరాహార దీక్ష



సత్తెనపల్లి (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని అన్యాయంగా, అక్రమంగా అరెస్టు చేసిన విధానాన్ని, రాష్ట్ర ప్రభుత్వ నిరంకుశత్వ వైఖరిని ఖండిస్తూ తెలుగుదేశం పార్టీ పిలుపు మేరకు నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ తెలుగు మహిళా కమిటీ ఆధ్వర్యంలో సత్తెనపల్లి రూరల్ మండలంలో గుడిపూడి గ్రామంలో 22వ రోజు "రిలే నిరాహార దీక్షలో" పాల్గొన్న వారికి మాజీ మంత్రి సత్తెనపల్లి తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి కన్నా లక్ష్మీనారాయణ నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఎస్ఎం రామకృష్ణ, రూరల్ మండల పార్టీ అధ్యక్షులు అళ్ల అమరేశ్వర రావు, గుడిపూడి గ్రామ మహిళలు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

---

## పిరికి పెత్తందారు కైలే అనిల్



- టీడీపీ మోతతో వైసీపీకి వాతలు తేలాయి
- రిలే నిరాహార దీక్షలో వర్ల కుమార్ రాజా ధ్వజం

పామర్రు (చైతన్యరథం): పైశాచిక ఆనందం పొందడమే లక్ష్యంగా చంద్రబాబుని అరెస్టు చేయించిన జగన్ రెడ్డి, సాక్ష్యాలు చూపలేక, ప్రజల నుండి వస్తున్న ప్రశ్నలకు సమాధానం చెప్పలేక మోత మోగిపోతోందని తెలుగుదేశం పార్టీ పామర్రు ఇంఛార్జి వర్ల కుమార్ రాజా ధ్వజమెత్తారు. చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ చేపట్టిన రిలే నిరాహార దీక్ష 22వ రోజు పెదపారుపూడి మండలం దోసపాడులో నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ టీడీపీ నిరసన దీక్షలను చూసి ఓర్వలేక అడ్డుకునే ప్రయత్నం చేసి బొక్కబోర్లాపడ్డాడు. దోసపాడులో నాలుగు రోజులుగా జరుగుతున్న ఏర్పాట్లను అడ్డుకునేందుకు ఎమ్మెల్యే ప్రయత్నించడం సిగ్గుచేటు అన్నారు. నాలుగు రోజుల క్రితం టీడీపీ చేపట్టిన 'మోత మోగిద్దాం' కార్యక్రమ హోరుతో కైలేకు మతి భ్రమించింది. అదే సమయంలో చేపట్టిన గడపగడపకు కార్యక్రమంలో టీడీపీ మోతకు మతి భ్రమించి ఏకంగా టీడీపీ కార్యాలయంలోకి ప్రవేశించాడు. టీడీపీ కార్యకర్తలు కండువా కప్పేందుకు ప్రయత్నించగా పలాయనం చిత్తగించాడని ఎద్దేవా చేశారు.

ప్రజలంతా ఏకమై చేపట్టిన రిలే నిరాహార దీక్ష చేస్తుంటే పెత్తందారుల అడ్డా జగన్ రెడ్డి ముఠాకు కంటిపై నిద్ర కరువైందన్నారు. జగన్ రెడ్డి ఎన్ని కుట్రలు చేసినా, ఎన్ని ఆరోపణలు చేసినా చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటకు రావడం తథ్యమని కుమార్ రాజా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చలసాని రమేష్, మండల కార్యదర్శి మసిముక్కు రాంబాబు, రాష్ట్ర బీసీ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి, పార్లమెంట్ నాయకులు నన్నపనేని వీరేంద్ర, గ్రామ పార్టీ అధ్యక్షులు సజ్జ శివయ్య, ,గుండపనేని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

---

## చంద్రన్న కోసం ఆందోళన, ఆవేదన

- టీడీపీ నిరసనలకు యువత, మహిళల సంఘీభావం
- రిలేదీక్షలకు స్వచ్ఛందంగా తరలివస్తున్న వివిధవర్గాల ప్రజలు
- ఇంటూరి ఆధ్వర్యంలో 22వ రోజు కొనసాగింపు



కందుకూరు (చైతన్యరథం): 25 రోజులుగా రాజమండ్రి జైలులో ఉన్న తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆరోగ్యం, భద్రతపై తెలుగుదేశం పార్టీ శ్రేణుల్లో ఆందోళన, ఆవేదన రోజురోజుకు పెరుగుతున్నాయి. ఆయనకు సంఘీభావంగా తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నేతలు, కార్యకర్తలు వివిధ రూపాల్లో నిరసన తెలియజేస్తున్నారు. పార్టీ పిలుపుమేరకు కందుకూరు నియోజకవర్గంలో, ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఇప్పటికే అనేక కార్యక్రమాలు చేపట్టారు. చంద్రబాబు అరెస్టు అయిన మరుసటి రోజు నుంచే ధర్నాలు, ర్యాలీలు చేపట్టడంతో పాటు అప్పటినుంచి చేపట్టిన రిలే దీక్షలు బుధవారం నాటికి 22వ రోజుకు చేరాయి. అన్ని వర్గాల ప్రజలు చంద్రబాబుకు మద్దతుగా ఈ నిరసన కార్యక్రమాల్లో పాల్గొనడంతో పాటు, రిలే దీక్షలకు హాజరై సంఘీభావం తెలుపుతున్నారు. అలాగే బాబుతో నేను కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి చంద్రబాబు అరెస్టుపై వాస్తవాలను ప్రజలకు తెలియజేస్తున్నారు. ప్రధానంగా మహిళలు యువత పెద్ద ఎత్తున ఈ కార్యక్రమాల్లో పాల్గొంటుండడం విశేషం. బుధవారం దీక్షల ముగింపు సందర్భంగా ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ... చంద్రబాబు అక్రమ అరెస్టు పట్ల ప్రజల్లో ఊహించని వ్యతిరేకత వచ్చిందని, ఆయనను అన్యాయంగా జైలుకు పంపారని ప్రతి ఒక్కరూ నిశ్చిత అభిప్రాయంతో ఉన్నారని తెలిపారు. చంద్రబాబు గొప్పతనం గురించి చెప్పడానికి ఎంత సమయమైనా సరిపోదని, భవిష్యత్తుపై పాలికేళ్ల ముందే అంచనా వేయగల అనుభవజ్ఞుడని అన్నారు. ప్రస్తుతం సాఫ్ట్వేర్ రంగంలో లక్షల మంది తెలుగువారు ఉన్నత స్థానాల్లో ఉన్నారంటే దానికి కారణం బాబుగారే అన్నారు. బెదిరించడం, భయపెట్టడం, కేసులు పెట్టడం, అక్రమించుకోవడం, దోచుకోవడం, పంచుకోవడం, దాచుకోవడం మాత్రమే జగన్ అండ్ గ్యాంగ్ చేస్తున్న గొప్ప పాలన అని నాగేశ్వరరావు విమర్శించారు. జగన్ చేస్తున్న పాపాలు భవిష్యత్తులో రాష్ట్రానికి శాపాలుగా మారబోతున్నాయని, ఇప్పటికే తెచ్చిన లక్షల కోట్ల అప్పులకు నెల నెలా వడ్డీలు కూడా చెల్లించలేని దుస్థితి ఏర్పడిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఉద్యోగులకు సకాలంలో ఫిట్మెంట్, డిఏలు ఇచ్చిన ఘనత చంద్రబాబు గారిదైతే, కనీసం జీతాలు సరిగా ఇవ్వలేని దౌర్భాగ్యపు ముఖ్యమంత్రి పాలనలో ఉన్నందుకు చింతించాల్సి వస్తోందన్నారు.



మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి ఆదేశాల మేరకు 'బాబుతో నేను' బాబుకి తోడుగా ఒక నియంతపై పోరాటం కొసం మేము సైతం అంటూ బనగానపల్లె పట్టణంలోని స్థానిక టీడీపీ కార్యాలయం నందు టీడీపీ "వాల్మీకి (బోయ) సంఘం" నాయకుల ఆధ్వర్యంలో సామూహిక నిరాహార దీక్ష నిర్వహించడం జరిగింది. అనంతరం దీక్షలో పాల్గొన్న" వాల్మీకి (బోయ) సంఘం "నాయకులకు పాతపాడు సర్పంచ్ మహేశ్వరరెడ్డి, నంద్యాల పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షుడు భూషన్న నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు.

# వెనుకంజ వేయం... వెన్నంటి ఉంటాం..




చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ తిరుపతిలో ఆందోళన వ్యక్తం చేస్తున్న వారికి సంఘీభావం తెలుపుతున్న ముఖ్య నేతలు



పొన్నూరులో ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షకు అనగాని సత్యప్రసాద్ సంఘీభావం


నగిరిలో అర్ధనగ్న ప్రదర్శన చేపడుతున్న టిడిపి కార్యకర్తలు సంఘీభావం తెలిపిన గాలి భాను ప్రకాష్


వేమూరులో శ్రేణులతో కలిసి రిలే నిరాహార దీక్ష చేపడుతున్న మాజీ మంత్రి నక్కా ఆనందబాబు


నిడదవోలులో కార్యకర్తలతో కలిసి రిలే నిరాహార దీక్ష చేపడుతున్న బూరుగుపల్లి శేషారావు


తాడికొండలో శ్రేణులతో కలిసి ఆందోళన వ్యక్తం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్


హిందూపురంలో శ్రేణులతో కలిసి ఆందోళన వ్యక్తం చేస్తున్న కార్యకర్తలు నాయకులు


మైదుకూరులో రిలే నిరాహార దీక్ష చేపడుతున్న టీడీపీ కార్యకర్తలు, నాయకులు



ఆళ్లగడ్డ నియోజకవర్గం రుద్రవరం మండలంలో చంద్రబాబుకు మద్దతుగా రిలే నిరాహార దీక్ష చేపడుతున్న కార్యకర్తలు


శ్రీశైలంలోని ఆత్మకూరులో బుడ్డా రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో శ్రేణులతో కలిసి రిలే నిరాహార దీక్ష చేపడుతున్న చిత్రం


అనపర్తి నియోజకవర్గంలో కార్యకర్తలతో కలిసి చంద్రబాబుకు మద్దతు తెలుపుతున్న నల్లిమిల్లి రామకృష్ణారెడ్డి



పెడనలో శ్రేణులతో కలిసి రిలే నిరాహార దీక్ష చేపడుతున్న కాగిత కృష్ణ ప్రసాద్


గుంతకల్లులో శ్రేణులతో కలిసి రిలే నిరాహార దీక్ష చేపడుతున్న జితేంద్రగౌడ్


కోడూరులో చంద్రబాబుకు మద్దతుగా రిలే నిరాహార దీక్ష చేపడుతున్న కార్యకర్తలు నాయకులు


రాయచోటిలో నోటికి నల్లరిబ్బన్లు కట్టుకుని ఆందోళన వ్యక్తం చేస్తున్న కార్యకర్తలు

# వెనుకకంజ వేయం... వెన్నంటి ఉంటాం..





తిరువూరులో కార్యకర్తలతో కలిసి రిలే నిరాహార దీక్ష చేపడుతున్న శావల దేవదత్



చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ జమ్మలమడుగులో రిలే నిరాహార దీక్ష చేపడుతున్న భూపేష్ రెడ్డి



కందుకూరులో కార్యకర్తలతో కలిసి రిలే నిరాహార దీక్షను చేపడుతున్న ఇంటూరి నాగేశ్వరరావు




చంద్రబాబుకు మద్దతుగా కోడుమూరు నియోజకవర్గంలో రిలే నిరాహార దీక్ష చేపడుతున్న శ్రేణులకు సంఘీభావం



పెదకూరపాడులో చంద్రబాబుకు మద్దతుగా కార్యకర్తలతో కలిసి రిలే నిరాహార దీక్ష చేపడుతున్న కొమ్మలపాటి శ్రీధర్



పత్తికొండలో శ్రేణులతో కలిసి ఆందోళన వ్యక్తం చేస్తున్న కే.ఈ శ్యామ్‌బాబు



పాణ్యంలో కార్యకర్తలతో కలిసి రిలే నిరాహార దీక్ష చేపడుతున్న గౌరు చరితారెడ్డి



మదనపల్లెలో కార్యకర్తలతో కలిసి రిలే నిరాహార దీక్ష చేపడుతున్న దొమ్మాలపాటి రమేష్



మంత్రాలయంలో కళ్లకు గంతలు కట్టుకుని నిరసన తెలుపుతున్న టీడీపీ కార్యకర్తలు




మచిలీపట్నంలో శ్రేణులతో కలిసి రిలే నిరాహార దీక్ష చేపడుతున్న మాజీ మంత్రి కొల్లు రవీంద్ర




డోన్‌లో మన్నే సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో నిరసన తెలుపుతున్న టీడీపీ కార్యకర్తలు



ఎమ్మిగనూరులో కార్యకర్తలతో కలిసి రిలే నిరాహార దీక్ష చేపడుతున్న బి.వి జయనాగేశ్వరరెడ్డి



కొవ్వూరులో చంద్రబాబుకు మద్దతుగా రిలే నిరాహార దీక్ష చేపడుతున్న కార్యకర్తలు



విశాఖ ఉత్తర నియోజకవర్గంలో చంద్రబాబుకు మద్దతుగా రిలే నిరాహార దీక్ష చేపడుతున్న కార్యకర్తలు




విశాఖ తూర్పు నియోజకవర్గంలో ఆందోళన వ్యక్తం చేస్తున్న తెలుగు మహిళలు, కార్యకర్తలు

# వెనుకంజ వేయం... వెన్నంటి ఉంటాం..






విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో ఎమ్.ఎస్ బేగ్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష చేపడుతున్న కార్యకర్తలు



బాబుకు కోసం మేము అంటూ ఆదోనిలో అర్ధనగ్న ప్రదర్శన చేపట్టిన టీడీపీ కార్యకర్తలు



జగ్గయ్యపేటలో శ్రేణులతో కలిసి రిలే నిరాహార దీక్ష చేపడుతున్న కార్యకర్తలు



నందిగామలో చంద్రబాబుకు మద్దతుగా ఆందోళన వ్యక్తం చేస్తున్న కార్యకర్తలు



మడకశిరలోని రోళ్ల మండలంలో రిలే నిరాహార దీక్ష చేపడుతున్న కార్యకర్తలు



కావలిలో శ్రేణులతో కలిసి ఆందోళన వ్యక్తం చేస్తున్న మాలేపాటి సుబ్బానాయుడు




నంద్యాలలో చంద్రబాబుకు మద్దతుగా క్రిస్టియన్ సెల్ ఆధ్వర్యంలో చేపటిన శాంతి ర్యాలీలో పాల్గొన్న భూమా



శింగనమలలో చంద్రబాబుకు మద్దతుగా రిలే నిరాహార దీక్ష చేపడుతున్న కార్యకర్తలు



కడప నగరంలోని రెడ్డి కాలనీలో చంద్రబాబుకు మద్దతుగా రిలే నిరాహార దీక్ష చేపడుతున్న దివ్యాంగులు



పెనుకొండలో జలదీక్ష చేపడుతున్న బి.కే పార్థసారథి తదితరులు



చిలకలూరిపేటలో మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష



పుట్టపర్తిలో నోటికి నల్ల రిబ్బన్ కట్టుకుని నిరసన తెలుపుతున్న పల్లె రఘునాథరెడ్డి



చంద్రగిరిలో బాబుకు మద్దతుగా రిలే నిరాహార దీక్ష చేపడుతున్న కార్యకర్తలు



కుప్పంలో మానవహారం చేపడుతున్న కార్యకర్తలు




చిత్తూరు నియోజకవర్గంలో అధినేతకు అండగా నిరసన తెలుపుతున్న టీడీపీ కార్యకర్తలు

# భారత క్రీడాకారులకు ప్రధాని మోదీ అభినందనలు

## - 'ఇది యావత్ దేశం గర్వించదగ్గ క్షణం' అంటూ..



**ఢిల్లీ :** చైనాలోని హాంగ్‌జౌ వేదికగా జరుగుతున్న ఆసియా క్రీడల్లో భారత ప్లేయర్లు రాణిస్తున్నారు. సెప్టెంబర్ 23 నుంచి జరుగుతున్న ఈ క్రీడల్లో భారత ప్లేయర్లు ఇప్పటికే 16 గోల్డ్, 26 సిల్వర్, 31 బ్రాంజ్ మెడల్స్ గెలుచుకున్నారు. అక్టోబర్ 8 వరకు జరిగే ఆసియా క్రీడల్లో మన ప్లేయర్లు మరిన్ని మెడల్స్ గెలిచే అవకాశం ఉంది. అయితే ఆసియా క్రీడల్లో భారత్ ఇన్ని మెడల్స్ గెలవడం ఇదే మొదటి సారి కావడం విశేషం.

చివరిసారిగా భారత్ 2018 ఆసియా క్రీడల్లో 70 మెడల్స్ గెలుచుకుంది. ఇందులో 16 గోల్డ్, 23 సిల్వర్, 31 బ్రాంజ్ ఉన్నాయి. ఇలా గత రికార్డులను బ్రేక్ చేసి 70 ప్లస్ మెడల్స్‌ని భారత ప్లేయర్లు గెలిచిన సందర్భంగా క్రీడాకారులను అభినందిస్తూ ప్రధాని మోదీ ట్వీట్ చేశారు. 'ఆసియా క్రీడల్లో భారత్ ముందెన్నడూ లేనివిధంగా ప్రకాశిస్తోంది. భారత్ సాధించిన 71 పతకాలు మన అథ్లెట్ల అసమానమైన అంకితభావం, క్రీడా స్ఫూర్తికి నిదర్శనం. ఇది భారత్‌కి అత్యుత్తమ మెడల్స్ గణాంకాలు. భారత్ గెలిచిన ప్రతి పతకం మన అథ్లెట్ల కృషి, అభిరుచి గురించి చాటిచెబుతోంది. ఇది యావత్ దేశం గర్వించదగ్గ క్షణం. భారత క్రీడాకారులకు అభినందనలు' అంటూ ప్రధాని మోదీ తెలిపారు.

## ఉజ్వల లబ్ధిదారులకు గ్యాస్ సిలిండర్‌లపై పెంచిన సబ్సిడీ

**ఢిల్లీ :** ఉజ్వల యోజన కింద, లబ్ధిదారులు ఇప్పుడు గ్యాస్ సిలిండర్‌లపై రూ. 300 సబ్సిడీని అందుకుంటారని ప్రభుత్వం ప్రకటించింది. ఇంతకు ముందు రూ. 200 ఉన్న సబ్సిడీ ఇప్పుడు రూ. 100 పెరిగింది. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలను ఆదుకునే లక్ష్యంతో, ప్రధాన మంత్రి ఉజ్వల యోజన లబ్ధిదారుల కోసం ఎల్‌పీజీ సిలిండర్లపై రూ. 100 అదనపు సబ్సిడీని కేంద్రం ఆమోదించింది. కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ ఈ విషయాన్ని ధృవీకరించారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం దేశంలోని అనేక తక్కువ ఆదాయం ఉన్న కుటుంబాలకు ఉపశమనాన్ని ఇస్తుంది.

ఈ ఏడాది చివర్లో జరిగే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం అనేక కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. గత ఆగస్టులో జరిగిన అభివృద్ధిలో, గృహ వినియోగం కోసం ఉద్దేశించిన ఎల్‌పిజి సిలిండర్‌ల ధర వినియోగదారులందరికీ రూ.200 చొప్పున తగ్గించబడింది. తాజాగా రూ.100 సబ్సిడీ ఆమోదంతో ఉజ్వల లబ్ధిదారులకు ప్రభుత్వం అందించే మొత్తం రూ.500కి చేరుకుంది.

## ఢిల్లీ మద్యం పాలసీ కేసులో ఎంపీ సంజయ్ సింగ్ అరెస్ట్



**న్యూ ఢిల్లీ :** ఢిల్లీ మద్యం పాలసీ కేసులో ఆమ్ ఆద్మీ పార్టీ నేత, ఎంపీ సంజయ్ సింగ్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ బుధవారం అరెస్టు చేసింది. మనీలాండరింగ్ వ్యవహారంలో ఎంపీ ఇంట్లో ఇవాళ ఉదయం నుంచి ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ సోదాలు నిర్వహించింది. అదే సమయంలో ఆయనకు సన్నిహితంగా ఉండే పలువురి ఇండ్లలోనూ సోదాలు జరిగాయి. దాదాపు పది గంటలకుపైగా ఈడీ సోదాలు చేపట్టింది. అ తర్వాత ఎంపీని అరెస్టు చేసింది. ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ 2021-22లో అక్రమాలకు సంబంధించి మనీలాండరింగ్ విచారణ జరుపుతున్నది.

అయితే, మద్యం పాలసీ కేసులో అవకతవకలు జరిగాయని ఫిర్యాదులు రావడంతో లెఫ్టినెంట్ గవర్నర్ విచారణ కోసం సీబీఐకి సిఫారు చేశారు. అయితే, కొత్త మద్యం పాలసీ రూపకల్పన, అమలులో అవకతవకలు జరిగాయని ఆరోపణలు రావడంతో ఆ తర్వాత ప్రభుత్వం రద్దు చేసింది. పాలసీలో నిబంధనలను ఉల్లంఘించినందుకు, విధానపరమైన అవకతవకలకు పాల్పడ్డారన్న కారణాలతో 15 మంది నిందితులపై సీబీఐ ఆగస్టు 2022లో ఈ కేసులో ఎఫ్ఐఆర్ నమోదు చేసింది.

సీబీఐ నమోదు చేసిన కేసుకు సంబంధించి పీఎంఎల్‌పి కింద మనీలాండరింగ్ కేసును ఈడీ తర్వాత దర్యాప్తు చేస్తున్నది. ఢిల్లీ ప్రభుత్వ మద్యం పాలసీలో జరిగిన కుంభకోణంపై ఈడీ, సీబీఐ వేర్వేరుగా దర్యాప్తు చేస్తున్నారు.

## సిక్కిం వరదలపై వెస్ట్ బెంగాల్ ప్రభుత్వం ఆందోళన

- వరదల్లో 23 మంది ఆర్మీ సిబ్బంది గల్లంతు
- ఆదుకుంటామన్న దీదీ

**గ్యాంగ్ టక్:** సిక్కింలో గత రాత్రి కురిసిన భారీ వర్షాలతో లాచెన్ లోయలోని తీస్తా నది ఉప్పొంగిన విషయం తెలిసిందే.. దీంతో ఆ ప్రాంతంలో వరదలు జనావాసాలను ముంచెత్తాయి. ఈ వరదల్లో 23 మంది ఆర్మీ సిబ్బంది గల్లంతయ్యారు. ఈ ఘటనలపై వెస్ట్ బెంగాల్ ప్రభుత్వం ఆందోళన వ్యక్తం చేసింది. తమ ప్రభుత్వం బాధితులకు అండగా నిలుస్తుందని ఆ రాష్ట్ర సీఎం మమతా బెనర్జీ వెల్లడించారు. ఇలాంటి ప్రకృతి వైపరీత్యాలను నివారించడానికి ప్రభుత్వాలు ముందుగానే అప్రమత్తం కావాలని ఆమె కోరారు. అక్కడి అధికారులతో టచ్‌లో ఉండాలని ఇప్పటికే ఆదేశించినట్లు చెప్పారు. ఇందుకు సంబంధించి ఆమె ఎక్స్‌లో పోస్ట్ చేశారు.
గల్లంతైన జవాన్ల ఆచూకీ కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని ఆర్మీ పేర్కొంది. ఈ వరదల కారణంగా మొత్తం 41 వాహనాలు నీటిలో మునిగిపోయినట్లు వెల్లడించింది. భారీ వర్షాల కారణంగా ప్రస్తుతం వరదలు సంభవించిన ప్రాంతంలో ఇంటర్నెట్ సదుపాయం కూడా సరిగ్గా లేదు. దీంతో గల్లంతైన సిబ్బందిని గుర్తించడం కష్టంగా మారిందని ఆర్మీ వర్గాలు తెలిపాయి. సిక్కింలో రాత్రంతా భారీ వర్షం కురిసింది. దీంతో



ఉత్తర సిక్కింలోని లొనాక్ సరస్సు ఉప్పొంగడంతో తీస్తా నదిలో నీటి మట్టాలు పెరిగాయి. కాగా తీస్తా నది బంగ్లాదేశ్‌లోకి ప్రవేశించే ముందు సిక్కిం, పశ్చిమ బెంగాల్ గుండా ప్రవహిస్తుంది. తీస్తా నది ఉగ్రరూపం దాల్చడంతో సింగ్రమ్ ఫ్రూట్ బ్రిడ్జి కుప్పకూలింది. సిక్కిం, పశ్చిమబెంగాల్ రాష్ట్రాలను కలిపే 10వ నంబర్ జాతీయ రహదారి సైతం చాలా చోట్ల కొట్టుకుపోయింది. భారీ వర్షాల నేపథ్యంలో రాష్ట్రంలో సిక్కిం ప్రభుత్వం హైఅలర్ట్ ప్రకటించింది. తీస్తా నది పరివాహక ప్రాంతంలోని ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లిపోవాలని సూచించింది. పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షించి సహాయక చర్యలు చేపడుతున్నామని ముఖ్యమంత్రి ప్రేమ్ సింగ్ తమంగ్ తెలిపారు.

## ధర్మశాలలో ఖలిస్తాన్ జెండాలు కలకలం




**ధర్మశాల :** వన్డే వరల్డ్ కప్ కు ముందు హిమాచల్ ప్రదేశ్‌లోని ఓ ప్రభుత్వ భవనం గోడలపై ఖలిస్థానీ నినాదాలు కలకలం రేపుతున్నాయి. ధర్మశాలలో జల్ శక్తి డిపార్ట్‌మెంట్ గోడలపై దుండగులు 'ఖలిస్థాన్ జిందాబాద్' నినాదాలు రాశారు. అదేవిధంగా ఖలిస్థాన్ జెండాలను గోడలపై కలర్ పెయింట్ వేశారు. దీంతో అప్రమత్తమైన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు కాంగ్రా ఎస్పీ షాలినీ అగ్నిహోత్రి వెల్లడించారు. సమీపంలోని సీసీటీవీ ఫుటేజీలను పరిశీలిస్తున్నట్లు తెలిపారు.
కాగా, పుష్కరకాలం తర్వాత వన్డే క్రికెట్ వరల్డ్ కప్‌కు భారత్ ఆతిథ్యమిస్తున్న విషయం తెలిసిందే. రేపటి నుంచే వన్డే ప్రపంచకప్ మ్యాచ్‌లు షురూ కానున్నాయి. ఇక ధర్మశాలలో అక్టోబర్ నెలలో ఐదు మ్యాచ్‌లు జరగబోతున్నాయి. దీంతో ఆయా జట్లు ధర్మశాల చేరు కుంటున్నాయి. ఈ నేపథ్యంలో అక్కడ ఖలిస్థాన్ నినాదాలు ఆందోళన కలిగిస్తున్నాయి.

మరోవైపు రంగంలోకి దిగిన పోలీస్ ఉన్నతాధికారులు ఆ గోడలకు రంగులు వేయించారు. అదేవిధంగా ఈ చర్యలకు పాల్పడిన వారికోసం ముమ్మరంగా గాలిస్తున్నారు.

## కలుషిత ఆహారం తిన్న 100 మంది విద్యార్థులకు అస్వస్థత

**మధ్యప్రదేశ్ :** మధ్యప్రదేశ్‌లోని ఓ ప్రభుత్వ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూట్‌లోని విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. కలుషిత ఆహారం కారణంగా వారంతా అస్వస్థతకు గురైనట్లు తెలుస్తోంది. విద్యార్థులను హుటాహుటిన సమీపంలోని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. లోగల లక్ష్మీబాయి నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్‌లో 100 మంది విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ అయినట్లు అధికారులు వెల్లడించారు. విద్యార్థులు పనీర్ వంటకం తిన్నారని మెస్‌లోని ఆహారాన్ని పరిశీలిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు జయరోగ్య ఆసుపత్రికి తరలించినట్లు సూపరింటెండెంట్ ఆర్‌కెఎస్ ధాకడ్ తెలిపారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి ప్రస్తుతం నిలకడా ఉన్నట్లు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ రిజిస్ట్రార్ అమిత్ యాదవ్ తెలిపారు.



## కోల్‌కత్తా నుంచి బ్యాంకాక్‌కి డైరెక్ట్ ఫ్లైట్



**కోల్‌కత్తా :** దేశం నుంచి వివిధ ప్రాంతాల మధ్య సేవలు అందిస్తున్న ఎయిర్ ఇండియా తాజాగా మరో రెండు ఏరియాల మధ్య నాన్ స్టాప్ సర్వీస్‌ను పరిచయం చేయనుంది. ఎయిర్ లైన్ అధికారిక ప్రకటన ప్రకారం.. అక్టోబర్ 23 నుంచి కోల్‌కత్తా నుంచి బ్యాంకాక్ మధ్య నాన్ స్టాప్ ఫ్లైట్ సర్వీసును ఎయిర్ ఇండియా నడపనుంది.

321 విమానం కోల్‌కతాలో రాత్రి 10 గంటలకు బయల్దేరి, బ్యాంకాక్‌లో మరుసటి రోజు మధ్యాహ్నం 02.05 నిమిషాలకు చేరుకోనుంది. తిరిగి మధ్నాహ్నం 03.05 గంటలకు బయల్దేరి మరుసటి రోజు తెల్లవారు జామున 04.10 గంటలకు చేరుకుంటుంది. సోమవారం నుంచి శనివారం వరకు 6 రోజులపాటు ఇది నిరంతరంగా సేవలందించనుంది. ఎయిర్ ఇండియా ప్రస్తుతం బ్యాంకాక్‌కు వారానికి 14 విమానాలను నడుపుతోంది. ఢిల్లీ, ముంబయి మధ్య రోజూవారీగా నాన్‌స్టాప్ సేవలు అందిస్తోంది. ఇది ఢిల్లీ నుంచి ఆస్ట్రేలియాలోని సిడ్నీ, మెల్‌బోర్న్‌కి సైతం విమానాల్ని నడుపుతోంది. ఈ ఏడాది 4 వేల 200 మంది క్యాబిన్ క్రూ ట్రైనీలను, 900 మంది పైలట్‌లను నియమించుకోవాలని చూస్తున్నట్లు ఎయిర్ ఇండియా ఓ ప్రకటనలో తెలిపింది. 2022 నుంచి 2023 వరకు దాదాపు 2 వేల మంది క్యాబిన్ సిబ్బందికి శిక్షణ ఇచ్చారు.

# నవంబర్ 1 నాటికి తాలిబన్లు దేశం విడిచి వెళ్లాలని పాకిస్తాన్ ఆదేశం

ఇస్లామాబాద్: తాలిబన్ పాలక అఫ్ఘనిస్థాన్‌కు వ్యతిరేకంగా పాకిస్థాన్ ఇప్పుడు ఫ్రంట్ ప్రారంభించింది. తమ దేశంలో అక్రమంగా నివసిస్తున్న వలసదారులు నవంబర్ 1లోగా అక్కడి నుంచి వెళ్లిపోవాలని పాకిస్థాన్ తాత్కాలిక ప్రభుత్వం ప్రకటించింది. ఈ గడువు దాటిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. బలూచిస్థాన్‌లోని మస్తుంగ్‌లో జరిగిన ఆత్మాహుతి పేలుడులో 60 మందికి పైగా ప్రాణాలు కోల్పోయిన కొద్ది రోజుల తర్వాత ఈ నిర్ణయం వెలువడింది. ఇటీవల జరిగిన చాలా ఉగ్రవాద ఘటనల్లో ఆఫ్ఘన్ పౌరులు లేదా మట్టి ప్రమేయం ఉందని పాకిస్థాన్ పేర్కొంది, అయితే తాలిబాన్ దీనిని ఖండించింది. ఇలాంటి పరిస్థితుల్లో తాలిబన్లకు గుణపాఠం చెప్పేందుకు 11 లక్షల మందికి పైగా అఫ్ఘన్ శరణార్థులను దేశం విడిచి వెళ్లాలని పాకిస్థాన్ ఇప్పుడు ఆదేశించింది. మంగళవారం పాకిస్థాన్ జాతీయ కార్యాచరణ ప్రణాళికపై ఉన్నతస్థాయి కమిటీ సమావేశం అనంతరం, ఈ సమావేశంలో అక్రమ



వలసదారులు స్వచ్ఛందంగా దేశం విడిచి వెళ్లేందుకు నవంబర్ 1వ తేదీని గడువుగా నిర్ణయించినట్లు తాత్కాలిక అంతర్గత మంత్రి సర్ఫరాజ్ బుగ్తీ తెలిపారు. ఇస్లామాబాద్‌లో జరిగిన ఉన్నత స్థాయి సమావేశానికి తాత్కాలిక ప్రధాన మంత్రి అన్వర్-ఉల్-హక్ కక్కర్ అధ్యక్షత వహించారు. ఇస్లామాబాద్‌లోని ఉన్నత స్థాయి పౌర, సైనిక నాయకత్వం హాజరయ్యారు. ఈ సందర్భంగా తాత్కాలిక అంతర్గత మంత్రి మాట్లాడుతూ.. పాకిస్తాన్, అఫ్ఘనిస్తాన్ సరిహద్దులో ఉన్న బలూచిస్తాన్ ప్రావిన్స్ తరచుగా ఘర్షణలు, బాంబు దాడులకు గురవుతుంది. పాకిస్థాన్ తాలిబన్లు, ఇస్లామిక్ స్టేట్ ఉగ్రవాద సంస్థ మధ్య నిత్యం దాడులు జరుగుతున్నాయి. అయితే పాకిస్థాన్‌లో చట్టబద్ధంగా నివసిస్తున్న ఆఫ్ఘన్‌లను పంపించేందుకు పాకిస్థాన్ కూడా ప్రయత్నిస్తోందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ ఏడాది పాకిస్థాన్, ఆఫ్ఘనిస్థాన్ సరిహద్దుల్లో 24 ఆత్మాహుతి దాడులు జరిగితే.. అందులో సగానికిపైగా ఆఫ్ఘనిస్థాన్ కేంద్రంగా పనిచేస్తున్న ఉగ్రవాద గ్రూపులే చేశాయని పాక్ మంత్రి ఆరోపించారు. నవంబర్ 1 నుంచి పాకిస్థాన్‌లోకి ప్రవేశించే ఆఫ్ఘన్లతో కఠినంగా వ్యవహరిస్తామని.. వీసా, పాస్‌పోర్టు ఉన్నవారిని మాత్రమే అనుమతిస్తామని చెప్పారు.

## విషాదకరంగా మారిన విహారయాత్ర..

- చిన్నారులతో సహా 21 మంది మృతి



వెనిస్: ఇటలీలో ఘోర బస్సు ప్రమాదం చోటుచేసుకుంది. సరదాగా విహార యాత్రకు బయలుదేరిన టూరిస్టులు విషాదకర రీతిలో ప్రాణాలు కోల్పోయారు. పర్యాటకులతో వెళ్తోన్న ఓ బస్సు అదుపుతప్పి బ్రిడ్జ్‌పై నుంచి కింద పడిపోయింది. వెనిస్ లో జరిగిన ఈ ఘటనలో ఇద్దరు చిన్నారులు సహా 21 మంది మృతి చెందారు.

మరికొందరు ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు. పర్యాటకులంతా వెనిస్‌లోని చారిత్రక ప్రాంతాల్ని సందర్శించి తిరిగి వారి క్యాంపింగ్ సైట్‌కు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. సమాచారం అందుకున్న పోలీసులు, రెస్క్యూ సిబ్బంది ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. మృతులు, క్షతగాత్రుల్లో ఇటలీ పౌరులతోపాటు విదేశీయులు కూడా ఉన్నట్లు అధికారులు తెలిపారు. బస్సు అదుపుతప్పి కింద పడగానే బస్సులోని మీథేన్ ఇంధనం లీకై మంటలు చెలరేగడంతో ప్రమాదం తీవ్రత పెరిగిందని చెప్పారు. బస్సు ప్రమాదంపై ఇటలీ ప్రధాన మంత్రి జార్జియా మెలోనీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## నైజర్‌లో ఉగ్రవాదుల దాడి.. 29 మంది సైనికులు మృతి



ఆఫ్రికాలోని నైజర్‌లో నిన్న రాత్రి జరిగిన ఉగ్రదాడిలో సైనికులు ప్రయాణిస్తున్న వాహనంతో సహా 29 మంది సైనికులు చనిపోయారు. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. నైజర్ రక్షణ మంత్రిత్వ శాఖ దాడిని ధృవీకరించింది. ఇది ఆఫ్రికా దేశాలను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది. ఆఫ్రికా దేశమైన నైజర్‌లో పౌర తిరుగుబాటు జరుగుతోంది. గత జూలైలో అక్కడి అధ్యక్షుడు మహ్మద్ బాషూమ్‌ను సైన్యం పట్టుకుంది. అప్పటి నుంచి అక్కడ సైనిక పాలన కొనసాగుతోంది. ఈ పరిస్థితిలో పొరుగున ఉన్న మాలి సరిహద్దు దగ్గర ఉగ్రవాదుల సంచారం గురించి ఇంటెలిజెన్స్‌కు సమాచారం వచ్చింది. దీంతో అక్కడి టబాటోల్ ప్రాంతంలో నిన్న రాత్రి సైన్యం ముమ్మరంగా పెట్రోలింగ్ నిర్వహించింది. వారి కోసం వేచి ఉన్న ఉగ్రవాదులు సైనికులు ప్రయాణిస్తున్న వాహనంపైకి రాగానే మెరుపుదాడి చేసి పేలుడు పదార్థాలు విసిరారు.

## సముద్రంలో చిక్కుకున్న చైనా సబ్‌మెరైన్, 55 మంది సిబ్బంది మృతి

చైనాకు సమీపంలోని ఎల్లో సముద్ర జలాల్లో భారీగా అణు ప్రమాదం చోటు చేసుకొంది. చైనాకు చెందిన ఓ అణు సబ్‌మెరైన్ ఇక్కడ ఏర్పాటు చేసిన ఓ ఉచ్చులో చిక్కుకుపోయింది. ఫలితంగా 55 మంది సబ్‌మెరైనర్ల ప్రాణాలు గాల్లో కలిసిపోయాయి. ఈ విషయాన్ని బ్రిటీష్ మీడియా సవివరంగా కథనాలు ప్రచురించింది. ఈ ఏడాది ఆగస్టులో యెల్లో సీలో ఈ ఘటన చోటుచేసుకుందని యునైటెడ్ నేషన్స్ ఇంటెలిజెన్స్ శాఖ ఓ నివేదిక వెల్లడించింది. అయితే, ఈ వార్తలను చైనా కొట్టిపారేసింది. అలాంటి ప్రమాదమేమీ లేదని స్పష్టం చేసింది.

యూకే వెల్లడించిన నివేదిక ప్రకారం.. యెల్లో సముద్రంలో ఆగస్టు 21న ఉదయం 8:12 గంటలకు (స్థానిక కాలమానం) ట్రాప్ లో చిక్కుకుంది. దీని ప్రభావంతో సబ్ మెరైన్ సిస్టం ఫెయిలైంది. మరమ్మతులు చేసి సబ్ మెరైన్‌ను ఉపరితలానికి తీసుకురావడానికి సుమారు ఆరు గంటలు పట్టింది. అప్పటికే లోపల ఉన్న 22 మంది ఆఫీసర్లు, ఏడుగురు ఆఫీసర్ కాడెట్లు, 9 మంది పెట్టీ ఆఫీసర్లు, 17 మంది సెయిలర్లు అందరూ విగతజీవులుగా మారిపోయారు.



ఆక్సీజన్ సరఫరా వ్యవస్థ మాల్ ఫంక్షన్ కారణంగా వారంతా చనిపోయారు. చైనా ప్రభుత్వం మాత్రం ఈ రిపోర్టును అధికారికంగా ఖండించింది.ఇదిలా ఉంటే బ్రిటన్ సబ్‌మెరైనర్లు కూడా ఈ ప్రమాదం విషయాన్ని ధ్రువీకరించారు.

## అమెరికా పార్లమెంట్ స్పీకర్ తొలగింపు..

- 234ఏళ్ల యూఎస్ కాంగ్రెస్ చరిత్రలో ఇదే తొలిసారి

అగ్రరాజ్యం అమెరికాలో 234ఏళ్ల చరిత్రలో మొట్టమొదటి సారిగా స్పీకర్‌ను పదవి నుంచి తొలగించారు. అమెరికా ప్రతినిధుల సభ స్పీకర్ కెవిన్ మెకార్థీని బలవంతంగా పదవి నుంచి దించేశారు. ఇలా ఓ స్పీకర్‌ను బలవంతంగా పదవి నుంచి దించేయడం అమెరికా చరిత్రలో ఇదే తొలిసారి.

కెవిన్‌కు వ్యతిరేకంగా రిపబ్లికన్ పార్టీ నేత మ్యాట్ గేజ్ అవిశ్వాస తీర్మానం తీసుకురాగా.. దీనిపై ఓటింగ్ చేపట్టి మెకార్థీని తొలగించారు. సుదీర్ఘ ఓటింగ్ తర్వాత ఈ ఏడాది జనవరిలోనే మెకార్థీ స్పీకర్ పదవి చేపట్టగా.. 10 నెలలు



తిరగకుండానే ఆయన ఉద్వాసనకు గురవ్వడం గమనార్హం. గతేడాది జరిగిన ఎన్నికల్లో అమెరికా స్పీకర్‌ను ఎన్నుకోవడానికి రిపబ్లికన్లు అపసోపాలు పడ్డారు. ఏకంగా నాలుగు రోజుల పాటు 15 దఫాలు ఓటింగ్ నిర్వహించి చివరకు కెవిన్‌ను ఎన్నుకున్నారు. అయితే ఓటింగ్ సమయంలో కెవిన్ మెకార్థీ.. పదవిని చేజిక్కించుకోవడం కోసం పార్టీ నేతలతో ఓ ఒప్పందం చేసుకున్నారు. తనను ఆ పదవి నుంచి తొలగించడానికి.. ఒక్క రిపబ్లికన్ సభ్యుడు డిమాండ్ చేసినా అవిశ్వాస తీర్మానంపై ఓటింగ్‌కు సమ్మతిస్తానన్న ఒప్పందంలో పేర్కొన్నారు. ఇప్పుడదే ఒప్పందంతో మెకార్థీపై రిపబ్లికన్ నేత మ్యాట్ గేజ్ అవిశ్వాసం తీసుకొచ్చారు.

## బంగ్లాదేశ్‌లోని షల్బన్ బౌద్ధ విహార్‌ను సందర్శించిన భారత హైకమిషనర్...





బంగ్లాదేశ్‌లోని భారత హైకమిషనర్ ప్రణయ్ వర్మ మంగళవారం బంగ్లాదేశ్‌లోని కుమిల్లా జిల్లాలో ఉన్న షాల్బన్ బౌద్ధ విహార్‌ను సందర్శించారు. హైకమిషనర్ షాల్భేన్ విహారానికి దక్షిణాన ఉన్న మైనమతి మ్యూజియాన్ని కూడా సందర్శించారు. షాల్బన్ విహార్ పురావస్తు ప్రదేశం, మైనమతి మ్యూజియం యొక్క తవ్వకాలు, నిర్వహణ, సంరక్షణ గురించి వర్మ క్యూరేటర్, స్థానిక పరిపాలనా అధికారులతో చర్చించారు. షాల్బన్ బౌద్ధ విహారం కుమిల్లా జిల్లాలోని లాల్మై-మైనామతి ప్రాంతంలో ఉంది, ఇది అవిభక్త భారతదేశంలోని పురాతన నాగరికత యొక్క పురావస్తు ప్రదేశాలలో ఒకటి. 'షల్బన్ విహార' అని పిలువబడే ఈ పురావస్తు ప్రదేశంలో బౌద్ధ దేవాలయాలు, విహారాల శిథిలాలు బయటపడ్డాయి. వివిధ సమయాల్లో నిర్వహించిన పురావస్తు త్రవ్వకాలలో. షల్బన్ విహార అసలు పేరు శ్రీ భాబదేవ మోహవిహార. ఈ మోహవిహారాన్ని దేవ రాజవంశం ఏడవ శతాబ్దం మధ్య నుండి ఎనిమిదవ శతాబ్దం వరకు పాలించిన సమయంలో నాల్గవ రాజు శ్రీ భాబదేవ చేత నిర్మించబడింది.

చదరపు విహారం యొక్క ప్రతి వైపు పొడవు 168 మీటర్లు. ఈ విహారంలో నాలుగు చేతులలో మొత్తం 115 సన్యాసుల గదులు, మధ్యలో ఒక దేవాలయం ఉన్నాయి. మధ్య ప్రధాన ఆలయం చుట్టూ అనేక చిన్న దేవాలయాలు, స్థూపాల శిథిలాలు బయటపడ్డాయి. ఈ విహార యొక్క ప్రత్యేక ఆకర్షణ ఉత్తరం వైపున వెలికితీసిన పెద్ద ఆర్కేడ్ శిథిలాలు. పురావస్తు త్రవ్వకాలలో షాల్బన్ విహారా వద్ద నిర్మాణం, పునర్నిర్మాణం, పునర్నిర్మాణం-మరమ్మత్తు యొక్క నాలుగు దశల శిథిలాలు బహిర్గతమయ్యాయి.

వివిధ రకాల టెర్రకోట ఫలకాలు, కుండలు, టెర్రకోట పూసలు, కాంస్య, మట్టి బొమ్మలు, అలంకరించబడిన ఇటుకలు, తామ్రపత్ర శాసనాలు, ముద్రలు, బంగారు, వెండి నాణేలు వంటి వివిధ విలువైన కళాఖండాలు పురావస్తు త్రవ్వకాలలో కనుగొనబడ్డాయి. ఈ కళాఖండాలు షాల్బేన్ విహారానికి దక్షిణాన ఉన్న మైనమతి మ్యూజియంలో భద్రపరచబడ్డాయి, ప్రదర్శించబడ్డాయి. శల్బన్ విహారలో కనుగొనబడిన పురాతన వస్తువులు CE ఏడవ నుండి పన్నెండవ శతాబ్దం వరకు పురాతన బెంగాల్ మరియు సమతాత పట్టణాల జ్ఞాపకాలను కలిగి ఉన్నాయి.

# జగన్ రెడ్డి ఖరీదైన పిరికితనం

# ప్రజల నెత్తిన నెలకు రూ.103 కోట్ల భారం

Governance | Politics

## Commandos, canines, 24/7 command hub: Soon, 'SPG-like force' to protect Andhra CM Jagan & family

SSG, to work under state intelligence department, will have 431 sanctioned posts. There are about 300 personnel involved in the C...

PRASAD NICHENAMETL...

Home » Nation » Politics » September 23, 2023

NATION

## AP Assembly passes bill to create SSG for enhanced security to CM, family members

Deccan Chronicle | md Ilyas    Published on: September 23, 2023 | Updated on: September 23, 2023

- **చంద్రబాబు గారి అక్రమ అరెస్టు** తర్వాత జగన్ రెడ్డిలో భయం పెరిగింది
- 431 మంది భద్రతా దళంతో స్పెషల్ సెక్యూరిటీ గ్రూప్ (SSG) ఏర్పాటు
- కేవలం జగన్ కుటుంబ సభ్యుల కోసం 300 మంది
- విదేశాల్లో ఉన్న కూతుళ్ళకు కూడా జనం డబ్బుతోనే సెక్యూరిటీ

